

visit us @ http://epaper.suryaa.com


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

బుధవారం | 10 జూలై 2024 | హైదరాబాద్

సంపుటి 17 | సంచిక 220

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi





ఆనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, అషాఢమాసం శుద్ధ చవితి తె.6.38, మఖ ఉ.9.56, వర్జ్యం రా.6.44 నుంచి 8.30 వరకు
రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు దుర్ముహూర్తం ఉ.11.39 నుంచి 12.31 వరకు



ఇటీవలే తాను మూడోసారి ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశానని, ఇక నుంచి మూడు రెట్ల వేగంతో పనిచేయాలని నిర్ణయించుకున్నానని తెలిపారు. భారత్‌ను ఇప్పటికే ఐదో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిపామని, దేశాన్ని ప్రపంచంలోనే మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలపడమే తమ ముందున్న లక్ష్యమని మోదీ ఉద్ఘాటించారు. భారత్ ఇప్పుడు ప్రపంచంలో ప్రముఖ స్థానం పొందిందని, మనం సాధించిన విజయాలను ప్రపంచం గుర్తిస్తోందని వ్యాఖ్యానించారు.

6లో

# నేను ఒక్కడినే రాలేదు

- మాస్కోలో ప్రవాస భారతీయులను ఉద్దేశించి ప్రధాని ప్రసంగం
- 140 కోట్ల మంది ప్రేమను మోసుకొచ్చానని, భారతదేశ మట్టివాసన మోసుకొచ్చానని వెల్లడి
- మరోవైపు రష్యా అధ్యక్షుడు పుతిన్‌తోనూ చర్చలు
- 40-50 సంవత్సరాల నుంచి ఉగ్ర క్రూరత్వాన్ని ఎదుర్కొంటున్నామని ఆవేదన
- ఉగ్ర పీచమణిచేవరకు అన్ని దేశాలతో కలసి కట్టుగా పోరాటం చేస్తాం
- రష్యాలో పర్యటిస్తున్న భారత ప్రధాని నరేంద్ర మోడీ

ఏ దేశానికి సాధ్యం కానివిధంగా చంద్రయాన్ ప్రయోగం చేశాం. చంద్రుని దక్షిణ ధ్రువంపై అడుగుపెట్టిన తొలి దేశంగా గుర్తింపు పొందాం. డిజిటల్ లావాదేవీల్లో ప్రపంచంలోనే నంబర్వన్గా ఉన్నాం. స్టార్టప్‌లో ప్రపంచంలోనే మూడో స్థానానికి చేరుకున్నాం. 2014లో వందల్లో ఉన్న స్టార్టప్‌లు నేడు లక్షల్లోకి చేరాయి. భారత్ రికార్డు స్థాయిలో పేటెంట్లను సాధిస్తోంది. ప్రపంచంలో అతిపెద్ద ఆరోగ్యబీమా వ్యవస్థ భారత్లో ఉంది. భారత్‌ను ప్రపంచంలో మూడో ఆర్థికవ్యవస్థగా నిలబెడతాను.

## జగన్ అసమర్థతతో విద్యుత్ రంగం
# విధ్వంసం

- తప్పుడు నిర్ణయాలతో విద్యుత్ రంగంలో రూ.1,29,503 కోట్లు నష్టం
- ఐదేళ్లలో ప్రజలపై ఛార్జీల రూపంలో రూ.32,166 కోట్లు భారం మోపారు
- వైసీపీ పాలనలో అదనంగా ఉత్పత్తి లేదు..ఉన్న ప్రాజెక్టులు పూర్తి కాలేదు
- తవ్వేకొద్దీ గత ప్రభుత్వ వైఫల్యాలు బయటపడుతున్నాయి
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



2లో

రాష్ట్రంలో గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ అసమర్థతతో ప్రజలకు, విద్యుత్ రంగంలో రూ.1,29,503 కోట్ల నష్టం వాటిల్లిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ట్రూ అప్, ట్రూ అప్ ఫ్యూయల్ అంటూ కొత్త కొత్త పేర్లతో వడ్డించిన ఛార్జీలతో రూ.32,166 కోట్ల భారాన్ని మోపి ప్రజల నడ్డి విరిచారని అన్నారు. వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాటు చేసిన తప్పిదాలు తవ్వేకొద్దీ భయంకరంగా బయటపడుతున్నాయన్నారు.

## విశాఖ స్టీల్ ప్లాంట్ సమస్యలపై కేంద్రం ఫోకస్



6లో

- నేడు విశాఖకు రానున్న కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్‌డీ కుమారస్వామి
- రేపు స్టీల్ ప్లాంట్ బిజిట్ ఉన్నతాధికారులతో సమావేశం
- పెట్టుబడుల ఉపసంహరణ ప్రకటన తర్వాత తొలిసారి విశాఖకు కేంద్ర మంత్రి

## ఎమ్మెల్యేల సిఫారసు లేఖలే అర్హత

- కీలక పోస్టింగ్‌ల కోసం సీఐలు శాసన సభ్యుల చుట్టూ ప్రదక్షణలు
- ఏపీలో పోలీసు అధికారుల పోస్టింగ్ కోసం విస్తృత ప్రయత్నాలు

## మరోసారి సరికొత్త గరిష్ఠాలకు సూచీలు



5లో

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. మంగళవారం నాటి ట్రేడింగ్‌లో సరికొత్త గరిష్ఠాలను నమోదు చేశాయి. ప్రపంచ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు, విదేశీ మదుపర్ల కొనుగోళ్లతో మార్కెట్‌లో ఉత్సాహం నెలకొంది.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## 18 నెలల్లోగా పాలమూరు
# ప్రాజెక్టులు పూర్తి

- మహబూబ్‌నగర్ నుండే ప్రాజెక్టులపై సమీక్ష ప్రారంభం
- భూసేకరణ, ఆర్ అండ్ ఆర్ చెల్లింపులు సత్వరం జరగాలి
- గ్రీన్ ఛానెల్ ద్వారా నిధుల విడుదల
- ఆర్‌డియస్‌పై ఏపి, కర్ణాటకతో చర్చిద్దాం
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడి



6లో

రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జిల్లాల పర్యటనలో భాగంగా మొదట సొంతజిల్లా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో మంగళవారం పర్యటించారు. సాగునీటి ప్రాజెక్టుల సమీక్షలో భాగంగా ఉమ్మడి జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులపై ప్రజాప్రతినిధులు, ఉన్నత అధికారులతో సమీక్ష నిర్వహించారు.

## వైభవంగా బల్కంపేట అమ్మవారి
# కళ్యాణ మహోత్సవం



6లో

హైదరాబాద్ జిల్లాలోని బల్కంపేట ఎల్లమ్మ అమ్మ వారి కల్యాణం మంగళ వారం ఘనంగా నిర్వహించారు. సోమ వారం నుంచి ప్రారంభమైన ఈ వేడుకలు మూడు రోజు ల పాటు జరుగుతాయి. సోమవారం ఉదయం గణపతి పూజతో కల్యాణోత్సవ కార్యక్రమాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.

## సీఎం రేవంత్ రెడ్డితో
# సిరాజ్ భేటీ



సిరాజ్‌కు ఇంటి స్థలం, ప్రభుత్వ ఉద్యోగం ప్రకటించిన సీఎం

టీ20 వరల్డ్‌కప్ విన్నర్ మహమ్మద్ సిరాజ్ మంగళవారం తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వరల్డ్‌కప్ గెలిచినందుకు సిరాజ్‌కు ముఖ్యమంత్రి అభినందనలు తెలిపారు. అంతేకాదు.. భారత జట్టు విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించినందుకుగాను సిరాజ్‌కు నగరంలో ఓ ఇంటిస్థలం ఇవ్వడంతో పాటు ప్రభుత్వం ఉద్యోగం ఇవ్వాలని నిర్ణయించుకున్నారు.

## అంతా ఇంతే!




గత సర్కార్‌లాగా చూసిచూడనట్టు వదిలేయాలంటారేమో సార్

## నూతన ఒరవడి సృష్టిస్తున్న
# లోకేష్ ప్రజాదర్బార్

- సమస్యలను విన్నవించేందుకు 14వ రోజు భారీగా తరలివచ్చిన ప్రజలు
- నమస్కారం తాతయ్య, నమస్కారం అమ్మ.. అంటూ మంత్రి ఆత్మీయ పలకరింపు



3లో

ఉండవల్లిలోని నివాసంలో విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ నూతన ఒరవడితో ముందుకు సాగుతోంది. సమస్యలు విన్నవించేందుకు వచ్చిన ప్రజలను నమస్కారం తాతయ్య, నమస్కారం అమ్మ, నమస్కారం చెల్లీ అంటూ ఆత్మీయంగా పలకరిస్తున్న యువనేత.. వారి నుంచి విజ్ఞప్తులు స్వీకరిస్తున్నారు.

## మెగా డీఎస్సీ అంటూ
# దగా చేస్తారా?



6లో

- సోకాల్డ్ మేధావులెక్కడ?
- డీఎస్సీ అభ్యర్థుల అరెస్టు ఎందుకు?
- అక్రమ కేసులపై కేటీఆర్ ఆగ్రహం

డీఎస్సీ వాయిదా వేయాలంటూ, పోస్టు పెంచాలని డిమాండ్ చేస్తూ ఉస్మానియా యూనివర్సిటీలో ఆందోళన చేస్తున్న అభ్యర్థులపై అక్రమ కేసులు, నిర్బంధం, అరెస్ట్ చేయటాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ అని చెప్పి ఇప్పుడు వారిని దగా చేస్తారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## 2026 నాటికి భోగాపురం
# ఎయిర్‌పోర్టు



3లో

- ఎయిర్‌పోర్ట్ నిర్మాణంతో 6 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు
- ఉత్తరాంధ్రకు గుండెకాయ భోగాపురం ఎయిర్‌పోర్ట్
- జి.ఎం.ఆర్.సంస్థకు సూచించిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

# రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో చర్చలు ఫలప్రదం



- పుతిన్‌తో కలిసి ఆటమ్ పెవిలియన్ సందర్శన
- రష్యాలో పర్యటనలో ప్రధాని నరేంద్ర మోడీ

మాస్కో: రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తో ప్రధాని మోడీ చర్చలు జరిపారు. రష్యా అధ్యక్షుడు పుతిన్ తో సమావేశం ఫలప్రదంగా జరిగిందని మోదీ సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. వాణిజ్యం, భద్రత, వ్యవసాయం, టెక్నాలజీ, ఆవిష్కరణలు తదితర రంగాలపై నిర్మాణాత్మక చర్చలు జరిపామని తెలిపారు. ప్రజల మధ్య నేరుగా సంబంధాల వృఎద్ధికి, అనుసంధానత పెంపుదలకు అధిక ప్రాధాన్యతనిచ్చామని మోదీ వివరించారు. రష్యా పర్యటనలో భాగంగా మాస్కోలోని ప్రఖ్యాత ఆటమ్ పెవిలియన్ ను పుతిన్ తో కలిసి సందర్శించినట్టు మోదీ వెల్లడించారు. భారత్, రష్యా మధ్య సహకారానికి ఇంధన రంగం మూలస్తంభం వంటిదని తెలిపారు. ఈ రంగంలో ఇరుదేశాల మధ్య సంబంధాల బలోపేతం చేసుకునేందుకు మరింత ఆసక్తిగా ఉన్నామని పేర్కొన్నారు. భావితరాలను దృఎష్టిలో ఉంచుకుని చూస్తే శాంతి చాలా ముఖ్యమని, అయితే, యుద్ధాల ద్వారా శాంతి లభించదని స్పష్టం చేశారు. యుద్ధాల ద్వారా సమస్యలకు పరిష్కారాలు లభించవని... బాంబులు, తుపాకీ మోతల మధ్య జరిగే చర్చలు ఫలించవని అభిప్రాయపడ్డారు. చర్చల ద్వారా శాంతిస్థాపనకు ప్రయత్నించాలని మోదీ ఓ సందేశంలో పేర్కొన్నారు.

## జగన్ అసమర్థ అహంకార పాలనతో

# విద్యుత్ రంగం విధ్వంసం



- తప్పుడు నిర్ణయాలతో విద్యుత్ రంగంలో రూ.1,29,503 కోట్ల నష్టం
- ఐదేళ్లలో ప్రజలపై ఛార్జీల రూపంలో రూ.32,166 కోట్లు భారం మోపారు
- వైసీపీ పాలనలో అదనంగా ఉత్పత్తి లేదు..ఉన్న ప్రాజెక్టులు పూర్తి కాలేదు
- తవ్వేకొద్దీ గత ప్రభుత్వ వైఫల్యాలు బయటపడుతున్నాయి
- రాష్ట్ర విభజన అనంతరం ఉన్న 22.5 మిలియన్ యూనిట్ల లోటును అధిగమించి...ఛార్జీలు పెంచకుండా నాణ్యమైన విద్యుత్ అందించాం
- ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా పవర్ సెక్టార్‌లో సంస్కరణలు తెచ్చాను..తర్వాత అవి దేశానికే ఆదర్శమయ్యాయి
- రాష్ట్రంలో విద్యుత్ కోతలు ఉండవు...ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందిస్తాం
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

అమరావతి :- రాష్ట్రంలో గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ అసమర్థతతో ప్రజలకు, విద్యుత్ రంగంలో రూ.1,29,503 కోట్ల నష్టం వాటిల్లిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ట్రూ అప్, ట్రూ అప్ ఫ్యూయల్ అంటూ కొత్త కొత్త పేర్లతో వడ్డించిన ఛార్జీలతో రూ.32,166 కోట్ల భారాన్ని మోపి ప్రజల నడ్డి విరిచారని అన్నారు. వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాటు చేసిన తప్పిదాలు తవ్వేకొద్దీ భయంకరంగా బయటపడుతున్నాయన్నారు. వెలగపూడి సచివాలయంలో మంగళవారం విద్యుత్ రంగంపై శ్వేతపత్రం విడుదల చేశారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడారు. గత 5 ఏళ్లు ఏం జరిగింది..రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం మళ్లీ సమిష్టిగా ఏం చేయాలన్నదానిపై ఆలోచిస్తున్నాం. ప్రజలు గెలవాలి..రాష్ట్రం నిలబడాలని ఎన్నికల ముందు ప్రచారం చేశాం. ప్రజలు గెలిచారు...ప్రజల మనోభావాలను గౌరవించాల్సిన బాధ్యత మాపై ఉంది. సముద్రంలోకి దిగితే కానీ లోతు ఎంతుందో తెలుస్తుందన్నట్లుగా రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలు బయటపడుతున్నాయి. మాపై నమ్మకంతో గెలిపించిన ప్రజల్లో విశ్వాసం నింపుతాం. వ్యవస్థను గాడిలో పెట్టి, ఆర్థిక వ్యవస్థను ఏ విధంగా పరిపుష్టి చేయాలో చర్యలు ప్రారంభించాం. అన్ని వాస్తవాలను ప్రజల ముందు పెడుతున్నాం. సమర్థవంతమైన పాలనతో మెరుగైన ఫలితాలు పేదలకు అందుతాయి. బాధ్యత లేకుండా ప్రవర్తిస్తే కష్టాలు అనుభవించాల్సి ఉంటుంది. ప్రజల భవిష్యత్తుతో ఏ విధంగా ఆడుకున్నారో, పిల్లల భవిష్యత్తును ఎలా దెబ్బతీశారో చెప్పాల్సిన బాధ్యత మాపై ఉంది. సామాన్యుల ఆలోచనలను కూడా పరిగణలోకి తీసుకుంటాం. అని సీఎం చంద్రబాబు వివరించారు.

**విద్యుత్ తోనే అందరి జీవితం ముడిపడి ఉంది :** విద్యుత్ తోనే అందరి జీవితం ముడిపడి ఉంది. ఎంత సమర్థవంతంగా వినియోగించుకోగలిగితే అన్ని లాభాలు ఉంటాయి. 1995-2004లో 1.0 సంస్కరణలు తీసుకొచ్చాం. దేశంలో ఎవరూ తీసుకురావడానికి సాహసం చేయలేనప్పుడు విద్యుత్ రంగంలో సంస్కరణలు తెచ్చాం. ఒడిశా తెచ్చి కూడా వెనక్కిపోయింది. 2014లో అధికారంలోకి వచ్చాక 22.5 మిలియన్ యూనిట్ల కొరత ఉంది. దీంతో 2.0 సంస్కరణలు తెచ్చాం. 2019-24లో మధ్య ఉన్న ప్రభుత్వం టారిఫ్ భారం పెంచింది. అప్పులు కూడా రూ.1,29,503 కోట్లు తెచ్చారు. గత ప్రభుత్వ చేతకానితనం, అహంకారంతో విర్రవీగిన వ్యక్తి వల్లే అంత నష్టం వాటిల్లింది. దీనిపై రాగద్వేషాలకు అతీతంగా ప్రజలు ఆలోచించాలి. అని సీఎం చంద్రబాబు తెలిపారు.

**మిగులు విద్యుత్ సాధించాం :** 1998లో రాష్ట్రంలో విద్యుత్ సంస్కరణలు తీసుకొచ్చాం. దేశంలోనే మొదటి ఈఆర్సీని తీసుకొచ్చాం. వీటి ఫలితంగా జనరేషన్, ట్రాన్స్ మిషన్, పంపిణీ సంస్థలు వచ్చాయి. జాతీయ స్థాయిలో సగటున 7.1 శాతం మిగులు విద్యుత్ సాధించాం. 2003-04 మధ్య మిగులు విద్యుత్ సాధించాం. 2004లో నా పవర్ పోయినా..నేను తెచ్చిన సంస్కరణల వల్ల దేశం బాగుపడింది. 2004లో నన్ను అప్రతిష్టపాలు చేయడం వల్లే అధికారం కోల్పోయాం. ట్రాన్స్ మిషన్ నష్టాలు ఒకప్పుడు 35 శాతం చూపించేవారు..తర్వాత నేను వచ్చాక ఆడిటింగ్ పెట్టడంతో 28 శాతానికి తగ్గించడంతో పాటు చివరకు 7 శాతానికి తీసుకొచ్చాం. 2014లో అధికారం చేపట్టాక 22.5 మిలియన్ యూనిట్ల విద్యుత్ కొరత ఉన్నా పవర్ మేనేజ్మెంట్ చేశాం. 2018 జనవరి నాటికి మిగులు విద్యుత్ సాధించాం. డిమాండ్ ను 6,784 మెగావాట్ల నుండి 9,453 మెగావాట్లకు పెంచాం. వినియోగాన్ని 40,174 మిలియన్ యూనిట్ల నుండి 54,555 మిలియన్ యూనిట్లకు పెంచాం. ఐదేళ్లలో ఒక్కసారి కూడా విద్యుత్ కోతలు విధించలేదు. టారిఫ్ పెంచకుండా నాణ్యమైన విద్యుత్ ను అందించాం. తలసరి వినియోగాన్ని 1,003 యూనిట్ల నుండి 1,234 కు పెంచాం. 17 శాతం తలసరి వినియోగాన్ని పెంచాం. కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాలైన ఐపీడీఎస్, డీడీయూజీజేవై, యుడిఏవైతో పాటు అందరికీ విద్యుత్ అనే కార్యక్రమాలు చేపట్టి కేంద్రం నుండి రూ.5 వేల కోట్లను గ్రాంట్ కింద రాష్ట్రానికి తీసుకొచ్చాం.2004కు ముందు ప్రపంచ బ్యాంక్ నుండి కూడా గ్రాంట్ తెచ్చాం. 2004 ముందు మేము తెచ్చిన సంస్కరణలే రాజశేఖర్ రెడ్డికి ఉపయోగపడ్డాయి. అని సీఎం చంద్రబాబు తెలిపారు.

**మా హయాంలో 145 అవార్డులు సాధించాం :** థర్మల్ యూనిట్స్ ను రెండింటిని కొత్తవాటిని తీసుకొచ్చాం. ఏపీ జెన్ కో సామర్థ్యాన్ని 4,114 నుండి 7,213 మెగా వాట్లకు పెంచాం. ట్రాన్స్ మిషన్ సామర్థ్యాన్ని 29,863 నుండి 46,987 మెగా ఓల్ట్ ఆంప్స్ కు పెంచాం. ఇన్ స్టాల్ రీ-ఎనర్జబుల్ కెపాసిటీ, సోలార్, విండ్ పవర్, జనరేషన్ కెపాసిటీని ఐదేళ్లలో పెంచాం. ట్రాన్స్ కో 12, జెన్ కో 27, ఈస్టర్న్ పవర్ 48, ఎన్ఆర్ఈడీసీఏపీ 43, ఏపీఎస్పీడీసీఎల్ 9, ఇలా విద్యుత్ రంగంలో మొత్తం 145 అవార్డులు సాధించాం. విద్యుత్ వినియోగాన్ని ఉత్తమంగా అమలు చేసినందుకు ఈ అవార్డులు సాధించాం. 2019-24 మధ్య గత ప్రభుత్వం వినియోగదారులపై రూ.32,166 కోట్ల భారం మోపింది. వీటీపీఎస్, కెటీపీఎస్ ఆలస్యం వల్ల రూ.12,816 కోట్లు అదనంగా భారం పడింది. పోలవరం హైడ్రాలిక్ కాంట్రాక్ట్ మార్చడం వల్ల 2023కి పూర్తికావాల్సి ఉన్నా పూర్తి కాకపోవడంతో రూ.4,737 కోట్లకు భారం పెరిగింది. సెకీ సోలార్ వల్ల, అప్పులు వడ్డీలు, పవర్ స్టేషన్ కెపాసిటీ తగ్గించడం, నిలిపివేత కారణంగా మొత్తంగా రూ.47,741 కోట్లు ప్రజలపై భారం పడింది. ఒక అసమర్థ ప్రభుత్వం ఉంటే ఏ విధంగా శాపంగా మారిందో ఇదొక కేస్ స్టడీ. ఈ అప్పులన్నీ ప్రజల నుండే చెల్లించాలి. పెట్టుబడి దారులకు నమ్మకం పోవడంతో పాటు రాష్ట్ర బ్రాండ్ దెబ్బతింది. సోలార్ వాడుకుంటే కరెంట్ మనకు వచ్చేది..కానీ వాడకుండా రిజెక్ట్ చేశారు. వినియోగించని కరెంట్ కు కూడా కోర్టు ఆదేశాలతో రూ.9 వేల కోట్లు చెల్లించాల్సి వచ్చింది. 21 విండ్, ఇతర ఒప్పందాలను రద్దు చేయడం వల్ల కూడా భారం పడింది. రాజధానిలో కాంట్రాక్ట్ వర్క్ రూ.1315 కోట్లుకు గాను రూ. 406 కోట్లు ఖర్చు అయింది. ఆ పనులు రద్దు చేయడం వల్ల రూ.281 కోట్లు అదనంగా భారం పడుతోంది. హిందూజా ప్రాజెక్ట్ షెడ్యూల్ కాకపోవడం సుప్రీంకోర్టుకు వెల్లడంతో రూ.1,235 కోట్లు, విండ్-సోలార్ విద్యుత్ ఉత్పత్తిని వెనక్కి తీసుకోవడంతో అదనంగా రూ.500 కోట్లు భారం పడడంతో పాటు రూ.16,699 కోట్లు టారిఫ్ పెరిగింది. ట్రూ అప్ ఫ్యూయల్ పేరిట రూ.5,886 కోట్లు, ట్రూ అప్ ఛార్జెస్ కింద రూ.3,977 కోట్లు, ఎలక్ట్రిసిటీ డ్యూటీ కింద రూ.5,604 కోట్లు ఇలా అన్నీ కలిపి రూ.32,166 కోట్లు ప్రజలపై భారం వేశారు. ట్రూ అప్, ఫ్యూయల్ పదాలన్నీ కొత్తగా వింటున్నా. గత ప్రభుత్వం మోపిన భారం పేదలపైనే ఎక్కువ పడింది. 1.53 కోట్ల కుటుంబాలు ఇబ్బంది పడ్డాయి. రూ.17,137 కోట్లు ట్రూ అప్, ఫ్యూయల్ లో ఇంకా పెండింగులో ఉన్నాయి. నెలకు 50 యూనిట్లు వాడేవారికి రూ.101 నుండి రూ.199లకు ఛార్జీలు పెరిగాయి. 300 యూనిట్లు వాడే వారికి రూ.1573 నుండి రూ.2,037కు భారం పెరిగింది. పెత్తందారు అని మాట్లాడుతాడు..ఆ పెత్తందారు చేసిన ఘనకార్యానికి పేదలు చితికిపోయిన పరిస్థితి ఏర్పడింది. అంతకుముందున్న రుణాలు రూ.62,826 కోట్లు.. ఐదేళ్లలో రూ.1,12,422 కోట్లకు పెంచారు. ప్రభుత్వ సబ్సిడీ బకాయిలు కూడా పెరిగాయి. రూ.7,680 కోట్ల నుండి రూ.12,681 కోట్ల సబ్సిడీ పెండింగులో ఉన్నాయి. ప్రభుత్వ శాఖల్లో రావాల్సిన బకాయిలు కూడా రూ.5,265 నుండి రూ.15,157 కోట్లకు పెరిగింది. తెలంగాణ నుండి రూ.7,300 కోట్లు బకాయిలు ఉన్నాయి. బకాయిల రూపంలో మొత్తం రూ.52 వేల కోట్లు రావాల్సి ఉంది. అని సీఎం వివరించారు.

**నా జీవితంలో చూడనంతగా విధ్వంసం :** వ్యవస్థలను ఛిన్నాభిన్నం చేసిన వ్యక్తులకు పరిపాలించే అర్హత ఉందా.? అలాంటి వారిని సపోర్టు చేస్తారా? వీటీపీఎస్ 55 నెలలు ఆలస్యం చేయడం వల్ల రూ. 2,029 కోట్లు, కృష్ణపట్నంను కూడా 44 నెలలు ఆలస్యం చేయడం వల్ల రూ.2,035 కోట్లు అదనంగా ఖర్చు అవుతోంది. రూ.3,800 కోట్లతో 17 వేల మెగా యూనిట్లు కొనుగోలు చేశారు. మొత్తంగా రూ.12,816 కోట్లు అదనపు భారం పడింది. స్వల్పకాలిక విద్యుత్ కొనుగోళ్ల కారణంగా అదనంగా రూ.12,250 కోట్లు భారం పడింది. మా హయాంలో డిస్కమ్స్ కు ఎ రేటింగ్ వస్తే గత ప్రభుత్వంలో సీ లు, డీలు వచ్చాయి. రేటింగ్ బాగుంటే రుణాలు ఇస్తారు..కానీ రేటింగ్ తగ్గడంతో వడ్డీ రేట్ 1.11 శాతం పెరగడంతో ఐదేళ్లలో రూ.2,442 కోట్ల భారం పడింది. విద్యుత్ సంస్థలోని డబ్బులు కూడా బేవరేజ్ కార్పొరేషన్ కు మళ్లించారు. ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ కూడా వారికి తెలియకుండా మళ్లించారు. లోయెస్ట్ పవర్ వల్ల గ్రోత్ రేట్ తగ్గింది. ఎనర్జీ రంగంలో మార్పులు వస్తున్నాయి. అన్నింటినీ అధ్యయనం చేయాలి. 3.0 విద్యుత్ సంస్కరణలో ఎలా రీ స్ట్రక్చర్ చేయాలో ఆలోచిస్తున్నాం. నా జీవితంలో వ్యవస్థలు ఇంతలా విధ్వంసం అవ్వడాన్ని ఎప్పుడూ చూడలేదు. 2014లో ఉన్న విద్యుత్ కొరతను అధిగమించి ఛార్జీలు పెంచకుండా నాణ్యమైన విద్యుత్ అందించాం. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు భారం లేకుండా చేయాల్సి ఉంది. వీలైనంత త్వరగా విద్యుత్ రంగాన్ని గాడిలో పెడతాం. విద్యుత్ రంగం శ్వేతపత్రం చాలా ముఖ్యమైంది. అని సీఎం అన్నారు.

**సరిగా పని చేయకపోతే చర్యలు తప్పవు :** ఒక దుర్మార్గుడు చేసిన పనికి విద్యుత్ రంగం నాశనమైంది. మద్యం పై ఆదాయాన్ని చూపి అప్పులు తెచ్చారు. ప్రభుత్వ భూములు తాకట్టు పెట్టారు. నా 45 ఏళ్ల రాజకీయ జీవితంలో చూడని దుర్మార్గ పాలనను గత ఐదేళ్లలో చూశాను.



## 16న మంత్రివర్గ సమావేశం



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం జులై 16న సమావేశం కానుంది. సచివాలయంలో ఉదయం పదకొండు గంటలకు సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఏపీ కేబినెట్ భేటీ జరగనుంది. ఈ సమావేశంలో ఓటాన్ అకౌంట్ ఆర్డినెన్స్‌కు అమోదంపై చర్చించే అవకాశాలు ఉన్నాయి. అలాగే సంక్షేమ పథకాలు, ఎన్నికల హామీలు, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై మంత్రివర్గం చర్చించనుంది. జులై 22 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. ఈ సమావేశాల్లోనే ఓటాన్ అకౌంట్ ఆర్డినెన్స్ తేవాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. ప్రస్తుత పరిస్థితుల్లో పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టడం కంటే ఓటాన్ అకౌంట్ బడ్జెట్ కొనసాగించడమే మంచిదనే అభిప్రాయంలో ప్రభుత్వ వర్గాలు ఉన్నట్లు సమాచారం. అందులో భాగంగానే ఓటాన్ అకౌంట్ ఆర్డినెన్స్ ఆమోదంపై కేబినెట్ భేటీలో చర్చించనున్నట్లు తెలుస్తోంది.

## రూ.500,200 నోట్లను రద్దు చేయాలి



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : దేశం నుంచి నల్లధనాన్ని ఏరివేసేందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ పెద్ద నోట్లను రద్దు చేసిన విషయం తెలిసిందే. మోదీ ప్రభుత్వం 2016లో రూ. 500, 1000 నోట్లను ఉపసంహరించుకుంది. దాంతో ఏర్పడ్డ కరెన్సీ కొరతను తీర్చడానికి రూ.2000 నోట్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఆ తర్వాత వాటినీ కూడా రద్దు చేసింది.కాగా.. నోట్ల రద్దు గురించి తాజాగా ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు సంచలన వ్యాఖ్యలు చేశారు మంగళవారం ఎస్ఎల్‌బీసీ సమావేశంలో చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు హాట్ టాపిక్‌గా మారాయి. కొందరు గత ఐదేళ్లలో కొట్టేసిన సొమ్ముతో వ్యవస్థను కొనుగోలు చేయాలని చూస్తున్నారని సంచలన ఆరోపణలు చేశారు. వీరి అవినీతిని అరికట్టాలంటే రూ.500, రూ.200 నోట్లు రద్దు చేసి డిజిటల్ కరెన్సీ తీసుకురావాలని చంద్రబాబు కోరారు. చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు మరోసారి చర్చనీయాంశం అయ్యాయి.

## రైతు బజార్లలో తగ్గించిన ధరలకు కందిపప్పు, బియ్యం



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : నిత్యావసరాలైన బియ్యం, కందిపప్పు, స్టీమ్డ్ బియ్యం ధరలను తగ్గించి గురువారం నుంచి రైతు బజార్లలో విక్రయిస్తారని రాష్ట్ర ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. విజయవాడలోని సివిల్ సప్లైస్ కమిషనర్ కార్యాలయంలో హోల్ సేల్ వర్తకులు, మిల్లర్లు, సరఫరాదారులతో మనోహర్ సమావేశమయ్యారు. ధరల స్థిరీకరణ, నియంత్రణ గురించి విస్తృఎతంగా చర్చించారు. రాష్ట్రంలో నిత్యావసర సరకులను ప్రజలకు అందుబాటు ధరల్లో ఉంచడం, వారికి ఉపశమనం కలిగించడం అవసరమని మనోహర్ తెలిపారు. బహిరంగ మార్కెట్లో కిలో రూ.181 ఉన్న కందిపప్పు రూ.160, బియ్యం రూ.52.40 ఉంటే రూ.48కి, స్టీమ్డ్ బియ్యం రూ.55.85 ఉంటే రూ.49 చొప్పున విక్రయిస్తారు. రైతు బజార్లలో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి బియ్యం, కందిపప్పు, స్టీమ్డ్ బియ్యం తగ్గించిన ధరలకు విక్రయించాలని నిర్ణయించారు. ఇందుకు తగిన ఏర్పాట్లు చేయాలని జాయింట్ కలెక్టర్లను ఆదేశించారు.

## అసెంబ్లీ సెక్రటరీ జనరల్ రాజీనామా

ఏపీ బ్యూరో,సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ ( ) అసెంబ్లీ సెక్రటరీ జనరల్ రామాచార్యులు మంగళవారం నాడు తన పదవికి రాజీనామా చేశారు. గత ప్రభుత్వ హయాంలో రామాచార్యుల నియామకం జరిగింది. వాస్తవానికి ఆయన రిటైర్ అయ్యారు. గత ప్రభుత్వం అతనిని కొనసాగించింది. రిటైర్ అయిన తర్వాత కొనసాగుతోన్న అధికారులు రాజీనామా చేయాలని కూటమి ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు సర్క్యులర్ జారీ చేసింది. దాంతోపాటు అసెంబ్లీ నిర్వహణలో రామాచార్యుల వ్యవహారశైలిపై విమర్శలు వచ్చాయి. అతని తీరుపై టీడీపీ నేతలు ఆగ్రహంతో ఉన్నారు. రాజీనామా చేయాలని ప్రభుత్వం స్పష్టం చేయడంతో రామాచార్యులు రాజీనామా చేశారు. తన రాజీనామాను శాసనమండలి చైర్మన్ మోసెన్ రాజు, శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడికి అందజేశారు.

## సచివాలయంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించిన మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి మంగళవారం నాడు వెలగపూడిలోని సచివాలయంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ సోషల్ వెల్ఫేర్ వసతి గృఎహాల్లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు మంత్రిని కలిశారు. చాలా ఏళ్ల నుంచి వసతి గృఎహాల్లో ఔట్సోర్సింగ్ విధానంలో పని చేస్తున్నామని తమను ఆప్కోస్ లో చేర్చాలని మంత్రికి విన్నవించారు. ఈ విషయంపై మంత్రి వెంటనే సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ తో ఫోన్ లో మాట్లాడారు. పలువురు బీసీ సంఘం ప్రతినిధులు పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఏపీ స్టడీ సర్కిల్ సెంటర్లలో ఉచితంగా డీఎస్సీ శిక్షణ ఇప్పించాలని మంత్రిని కోరారు. ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న పలువురు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు తమను రెగ్యులర్ చేయాలని మంత్రిని కోరారు.

## సోషల్ సైకోలతో తస్మాత్ జాగ్రత్త..!!



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : సోషల్ మీడియా ప్రపంచం నిర్దాక్షిణ్యంగా, ప్రమాదకరంగా మారిందని.. దాన్ని నియంత్రించడం కష్టం కాబట్టి పిల్లల ఫోటోలు, వీడియోలు సామాజిక మాధ్యమాలలో పోస్ట్ చేసే తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని ఏపీ మహిళా కమిషన్ చైర్ పర్సన్ శ్రీమతి గజ్జల వెంకట లక్ష్మి సూచించారు. ఓ చిన్నారి తన తండ్రితో ఆడుకుంటున్న వీడియోపై ప్రణీత్ హన్మంతు అనే యూట్యూబర్, అతడితోపాటు మరో ముగ్గురు కలిసి.. వికృఎతమైన లైంగిక కోణంలో వక్రదృఎష్టితో చూస్తూ సభ్యసమాజం సిగ్గుతో తలదించుకునేలా సోషల్ మీడియా వేదికగా దారుణ వ్యాఖ్యలు చేశారు. వారిపై తెలంగాణ పోలీసులు కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. రెండు తెలుగు రాష్ట్రాల్లో సంచలనమైన ఈ ఉదంతం పై ఏపీ మహిళా కమిషన్ చైర్ పర్సన్ శ్రీమతి గజ్జల వెంకట లక్ష్మి మంగళవారం తీవ్రంగా స్పందించారు. ఇలాంటి సోషల్ మీడియా సైకోలపై పోలీసులు కఠినచర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. ఇలాంటి రాక్షస వికృఎత చర్యలను ప్రతీ ఒక్కరూ ఖండించాలన్నారు. డార్క్ కామెడీ పేరిట సామాజిక మాధ్యమాలలో ద్వేషాన్ని వ్యాప్తి చేస్తున్న అతడి ప్రవర్తన అసహ్యకరం, అత్యంత ప్రమాదకరమని గజ్జల లక్ష్మి ఆందోళన వ్యక్తం చేశారు. డిజిటల్ కంటెంట్‌పై ప్రభుత్వాలు నియంత్రణ విధించే సమయం ఆసన్నమైందని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు.

## ప్రజా సంక్షేమమే లక్ష్యం

- ఎన్డీఏ ప్రభుత్వం ప్రజా పక్షపాతితో పనిచేస్తుంది
- మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి



కడప: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నారని మంత్రి మండపల్లి రాంపప్రసాద్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఎన్డీఏ ప్రభుత్వం ప్రజాపక్షపాతితో పనిచేస్తుందన్నారు. రాబోయే ఐదేళ్లలో ప్రజల్లో మంచి ప్రభుత్వం అనిపించు కునేలా వ్యవహరిస్తామని అన్నారు. జగన్ ప్రభుత్వం లాగా దాడులు చేసే సంస్కృఎతీ తమకు లేదని చెప్పారు. ఉమ్మడి కడప జిల్లాలో సమస్యలను ముఖ్యమంత్రి దృఎష్టికి తీసుకెళ్తామని తెలిపారు. మంగళవారం కడపలో మంత్రి రాంపప్రసాద్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ఉమ్మడి జిల్లాల్లో యంగ్ అండ్ డైనమిక్ కలెక్టర్లను నియమించడం జరిగిందని చెప్పారు. ఒకటో తేదీనే రూ.65 లక్షల పెన్షన్లు ఇచ్చిన ఘనత చంద్రబాబుదేనని ఉద్ఘాటించారు. వైసీపీ నిరుద్యోగుల పొట్ట కొట్టిందని ధ్వజమెత్తారు. టీడీపీ ప్రభుత్వం ఏర్పడ్డాక మొట్టమొదటిగా డీఎస్సీ విడుదల చేసి నోటిఫికేషన్ ఇచ్చామని వివరించారు. స్మగ్లర్లను యాంటీ సోషల్ ఎలిమెంట్స్‌ను ప్రోత్సాహించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ప్రాజెక్టులను త్వరగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

## గత ప్రభుత్వం చేసిన ఇసుక దోపిడీ ముసుగు తొలగించాం

### ఎంపీ దగ్గుబాటి పురందరేశ్వరి



రాజమండ్ర ... తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రలో ఉచిత ఇసుక అమ్మకాలను రాష్ట్ర టూరిజం మంత్రి కందుల దుర్గేష్, ఎంపీ దగ్గుబాటి పురందరేశ్వరి ప్రారంభించారు. రాజమండ్ర లాలాచెరువు స్టాక్ పాయింట్ వద్ద క్యూ కట్టారు ఇసుక వినియోగదారులు. టన్ను ఇసుక ధర 270 రూపాయలుగా నిర్ణయించారు. ప్రభుత్వానికి ఎటువంటి ఆదాయం లేకుండా కేవలం నిర్వహణ ఖర్చులు చట్టబద్ధమైన పనులు మాత్రమే వసూలు చేస్తోంది. ఇసుక అక్రమ రవాణా చేసిన వారికి రెండు లక్షల వరకు జరిమానా రెండు సంవత్సరాలు జైలు శిక్ష విధిస్తామని హెచ్చరికలు జారీ చేసింది ప్రభుత్వం. ఉచిత ఇసుకకు సంబంధించి స్టాక్ పాయింట్లు వద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. అయితే.. ఈ సందర్భంగా రాజమండ్ర ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి మాట్లాడుతూ.. గత ప్రభుత్వం చేసిన ఇసుక దోపిడీకి ముసుగు తొలగించామని ఆమె వ్యాఖ్యానించారు. పారదర్శకంగా ప్రజలకు ఉచిత ఇసుక పంపిణీ ఉంటుందని, నిన్నటి వరకు జరిగిన ఇసుక దోపిడీతో మాకు సంబంధం లేదన్నారు దగ్గుబాటి పురంధేశ్వరి. ప్రజలకు హితమైన స్వప్న ఉచిత ఇసుక పాలసీ ఏర్పాటు సంతోషిస్తున్నామని, గత ప్రభుత్వ హాయంలో జరిగిన ఇసుక అవినీతిపై సిబిఐ విచారణ జరిపించాలని ముఖ్యమంత్రిని కోరామన్నారు పురంధేశ్వరి. మరింత మెరుగైన పాలసీ భవిష్యత్తులో వస్తుందని ఆశిస్తున్నామన్నారు.

## రైతు సమస్యను నిమిషాల్లో పరిష్కరించిన మంత్రి

### సమస్య తెలిసిన మరుక్షణం స్పందించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్



అమరావతి : పొలంలో కరెంట్ తీగలు కిందకు వెలాడుతున్నాయి. పొలం పని చేసుకోవాలంటే అత్యంత జాగ్రత్తగా చేసుకోవాలి. కర్ర తీసుకుని ఆ తీగల్ని ఒకరు ఎత్తి పట్టుకుంటే.. మరొకరు పొలం పని చేసుకోవాలి. ఆ తీగల్ని పైకి స్తంభాలకు కట్టుకోవాలని ఆ పొలం యజమాని అయిన రైతు చాలా సార్లు అధికారుల్ని కలిసి కోరారు. కానీ ఎవరూ పట్టించుకోలేదు. కరెంట్ దికారులు తప్ప మరెవరూ ఆ సమస్యను పరిష్కరించలేరు. అందుకే చెప్పి.. చెప్పి విసిగిపోయారు. చివరికి ఆ కరెంట్ తీగకు దూరంగా ఉంటూ పొలం పని చేసుకుంటు న్నారు. కానీ ఆయన సమస్య ఒక్క సారిగా పరిష్కారమయిపోయింది. అప్పటికప్పుడు అధికారులు ఉరుకులు పరుగుల మీద వచ్చి కరెంట్ వైర్ ను సరి చేశారు. పొలం లో పడకుండా చూశారు. ఏమయిందో అని ఆ రైతు కంగారు పడ్డారు. అయితే.. ఆయన సమస్య మంత్రి గారి దృఎష్టి వెళ్లిందని అందుకే నిమిషాల్లో పరిష్కారమయిందని కాసేపటికి తెలిసింది. ఆ రైతు పేరు అబ్బయ్య. అసలు ఊరు కడప జిల్లా ఖాజీపేట మండలం నాగసాని పల్లెయ అబ్బయ్య పొలంలో విద్యుత్ తీగలు నేలను తాకుతుండేవి. గత కొంత కాలంగా రైతు తాను పడుతున్న ఇబ్బందులను పలు మార్లు అధికారుల దృఎష్టికి తీసుకుని వెళ్లిన సమస్య పరిష్కారం కాలేదు. ఇటీవల వర్షాలు పడడంతో దుక్కి దున్నుకోవాలిని రైతు అబ్బయ్య భావించారు. ఈక్రమంలో పొలంలో అడ్డుగా ఉన్న విద్యుత్ తీగలను కుటుంబ సభ్యుల సాయంతో పట్టుకునేలా చూసుకున్నారు. అయితే దీనికి సంబంధించి ఫోటో ఏపీ విద్యుత్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కంటపడింది.



# నేటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా రైతు భరోసా సదస్సులు

● ఉమ్మడి జిల్లాల వారిగా 22 వరకు వర్క్ షాప్‌లు
● అన్ని మండలాల నుంచి అభిప్రాయాలు తీసుకోనున్న వ్యవసాయ శాఖ ● ఖమ్మం జిల్లా కేంద్రంలోని రైతు భరోసా సదస్సులో పాల్గొననున్న ముగ్గురు మంత్రులు
● రైతు భరోసా విధివిధానాలు ఖరారు చేసేందుకు రైతు సదస్సులు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రైతు భరోసాపై ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా జిల్లాల వారీగా సదస్సులు నిర్వహించబోతున్నారు. ఈ క్రమంలో రేపట్నుంచి తెలంగాణలో రైతు భరోసా సదస్సులు నిర్వహించనున్నారు. ఉమ్మడి జిల్లాల వారిగా రేపటి నుంచి 22 వరకు వర్క్ షాప్ జరుగనుంది. ఈ సదస్సుల్లో అన్ని మండలాల నుంచి వ్యవసాయ శాఖ అభిప్రాయాలు తీసుకోనుంది. రైతులు, రైతు సంఘాల ప్రతినిధులు, ఇతరుల నుంచి అభిప్రాయాలు సేకరించనున్నారు. ఇప్పటికే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో రైతు సదస్సులు నిర్వహిస్తూ.. అభిప్రాయాలు సేకరించారు.

రేపు ఖమ్మం జిల్లా కేంద్రంలోని రైతు భరోసా సదస్సులో ముగ్గురు మంత్రులు పాల్గొననున్నారు. రైతు భరోసా విధివిధానాలు ఖరారు చేసేందుకు రైతు సదస్సులు, ఐదు ఎకరాలు ఉన్న వారికే రైతు భరోసా చెల్లించాలని విజ్ఞప్తులు చేయనున్నారు. రైతు సదస్సులు పూర్తి అయ్యాక అసెంబ్లీలో చర్చించనుంది ప్రభుత్వం. అసెంబ్లీ వేదికగా రైతు భరోసా విధివిధానాలను రేవంత్ రెడ్డి సర్కారు ప్రకటించనుంది.

# డీఎస్సీ పరీక్షలు వాయిదా వేస్తే ఏమవుతుంది?



● రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ఆగ్రహం ● ఓయూ విద్యార్థుల్ని అడ్డాకూలీలంటూ రేవంత్ రెడ్డి అవమానించారని వ్యాఖ్య ● విద్యార్థుల్ని రెచ్చగొట్టి అధికారంలోకి వచ్చి ఇప్పుడు వారినే మోసం చేస్తున్నారని విమర్శ
● మెగా డీఎస్సీ అని చెప్పి వారిని దగా చేస్తారా? అని నిలదీత
● ఓయూ విద్యార్థులన్నా... నిరసనకారులన్నా... సీఎంకు కోపం ఎందుకో? అని ఆగ్రహం

గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉస్మానియా విద్యార్థులు అడ్డ మీద కూలీల్లాంటి వారని... తిన్నది అరిగేదాకా అరిచే బీరు బిర్యానీ బ్యాచ్ అని అవమానించారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. సిద్ధాంతం, ఆలోచన లేని ఆవారా టీమ్ అని వారి అవహేళన చేశారన్నారు. ఆ తర్వాత అదే విద్యార్థులను రెచ్చగొట్టి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని... ఈ విషయం మరిచిపోవద్దని వ్యాఖ్యా నించారు. విద్యార్థుల డిమాండ్ మేరకు డీఎస్సీని వాయిదా వేస్తే తప్పేమిటన్నారు. డీఎస్సీ వాయిదా వేయాలంటూ, పోస్టులు పెంచాలని డిమాండే చేస్తూ ఓయూలో ఆందోళన చేస్తున్న అభ్యర్థులపై కేసులు పెట్టడంపై, నిర్బంధించడంపై, అరెస్ట్ చేయడంపై కేటీఆర్ మండిపడ్డారు. ప్రభుత్వం తీరును ఖండించారు. అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ అని చెప్పి ఇప్పుడు వారిని దగా చేస్తారా? అని నిలదీశారు. తొలి కేబినెట్లోనే 25 వేల పోస్టులతో మెగా డీఎస్సీ అని మాట ఇచ్చారని ఇప్పటికి తొమ్మిది నెలలు అవుతోందన్నారు. లక్షలాది మంది డీఎస్సీ అభ్యర్థుల ఆక్రందన కాంగ్రెస్ ప్రభుత్వానికి వినపడటం లేదా? అని ప్రశ్నించారు. నిరుద్యోగులను రెచ్చగొట్టి ప్రభుత్వం ఏర్పడటంతో సరిపోయిందా? అన్నారు. ఓయూ విద్యార్థులన్నా నిరసనకారులన్నా సీఎంకు కోపం ఎందుకో చెప్పాలన్నారు. నాడు ఓయూ విద్యార్థులను అవమానించి ఆ తర్వాత వారిని రెచ్చగొట్టి అధికారంలోకి వచ్చి ఇప్పుడు అధికారంలోకి వచ్చాక రణరంగంగా మారుస్తున్నారని ఆరోపించారు. శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును కూడా కాలరాస్తున్నారన్నారు. వందల మందిని అన్యాయంగా అరెస్ట్ చేసి అక్రమ కేసులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదేనా ప్రజాపాలన అంటే అని ప్రశ్నించారు. ఓయూ దేశ సరిహద్దుల్లో ఉందా? అక్కడికి అన్ని బలగాలను తెచ్చి ఎందుకంత నిర్బంధాన్ని విధిస్తున్నారో అర్థం కావటం లేదన్నారు. మళ్లీ ఓయూలో ఉద్యమం నాటి పరిస్థితులను ఈ సర్కార్ తీసుకు వస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ చేతకానితనాన్ని ప్రశ్నించడమే వాళ్లు చేసిన నేరమా? ప్రచారంలో ఇచ్చిన హామీలు నెరవేర్చమని అడగడమే పాపమా? అన్నారు. సీఎంగా అవకాశం వచ్చినా డీఎస్సీ విద్యార్థులను రేవంత్ రెడ్డి మోసం చేశారన్నారు. ప్రిపరేషన్కు టైమ్ ఇవ్వకుండా భవిష్యత్తుతో చెలగాటమాడుతున్నారని విమర్శించారు. పరీక్షలు వాయిదా వేయాలని డీఎస్సీ అభ్యర్థులే కోరుతుంటే వారి డిమాండ్ను పరిశీలించటంలో ప్రభుత్వం ఎందుకింత మొండివైఖరో వహిస్తుందో చెప్పాలన్నారు. న్యాయమైన డిమాండ్లను ఆడబిడ్డలు అడిగినంత మాత్రాన అర్ధరాత్రి వరకు అక్రమంగా నిర్బంధిస్తారా? మహిళలు అంటే ముఖ్యమంత్రికి ఉన్న గౌరవం ఇదేనా? అని ప్రశ్నించారు. అధికారంలోకి రాగానే నోటిఫికేషన్లు అపాయింట్మెంట్ ఆర్డర్లు ఇస్తామన్నారు. ఇప్పుడు కనీసం సీఎం అపాయింట్మెంట్ కూడా ఇవ్వడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని భుజాన మోసే సోకాల్డ్ మేధావులు ఇప్పుడు ప్రశ్నించడానికి ఎక్కడ ఉన్నారో చెప్పాలన్నారు.

# నేనేం అలగలేదు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బల్కంపేట ఎల్లమ్మ కల్యాణోత్సవంలో ఈ ఉదయం జరిగిన తోపులాట ఘటన వెనుక కుట్ర కోణం ఉందని మంత్రి కొండా సురేఖ అంటున్నారు. ఈ ఘటనపై పోలీస్ శాఖ దర్యాప్తు చేస్తోందని అన్నారామె. మంగళవారం సాయంత్రం బల్కంపేట ఘటనపై మంత్రుల సమీక్ష జరిగింది. అంతకు ముందు మీడియాతో ఆమె బల్కంపేట ఘటనపై స్పందించారు. బల్కంపేటలో ప్రొటోకాల్ ఘటనపై పొన్నం మాట్లాడారు. ఈ ఘటన విషయంలో నేను అలగలేదు. మహిళలు వెళ్లే సమయంలో తోపులాట జరిగింది. తోపులాట నివారించేందుకు ఆగి.. కాసేపు అధికారులతో మాట్లాడాం. తోపులాట జరుగుతుంటే ఏం చేస్తున్నారని అధికారుల్ని ప్రశ్నించా? అంతే అని అన్నారాయన. మూడు రోజులపాటు జరిగే ఎల్లమ్మ కల్యాణోత్సవాల్లో భాగంగా.. ఈ ఉదయం పట్టు వస్త్రాలు సమర్పించేందుకు సతీసమేతంగా మంత్రి పొన్నం ప్రభాకర్ గుడికి వెళ్లారు. ఆ సమయంలో వాళ్ల వెంట నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి కూడా ఉన్నారు. అయితే ఒక్కసారిగా గుడిలో తోపులాట జరిగింది. ఈ ఘటనతో మంత్రి పొన్నం, మేయర్ అలిగి గుడి బయటే కూర్చున్నారు. తమ విషయంలో ప్రొటోకాల్ పాటించలేదని ఆయన అధికారులపై చిందులు తొక్కారని, ఎవరు నచ్చజెప్పినా వినలేదని కథనాలు వచ్చాయి.

# ఉచిత బస్సు ప్రయాణం తప్ప ఒక్క హామీ కూడా అమలు కాలేదు

● ఈ ముఖ్యమంత్రికి ఎలా నిద్ర పడుతుందో? ● పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్టు ప్రజలు భావిస్తున్నారు ● విద్యార్థులు తలుచుకుంటే కేసీఆర్ లాగా మీ అడ్రస్సు గల్లంతవుతుంది ● ఎంపీ ఈటల రాజేందర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత ప్రయాణం తప్పితే తెలంగాణ ప్రజలకు మర్యాదని చేసింది ఏమి లేదని బిజెపి ఎంపీల రాజేందర్ అన్నారు. మంగళవారం కూకట్ పల్లి అసెంబ్లీ నియోజకవర్గం గార్డెన్స్ లో నిర్వహించిన కృతజ్ఞత సభకు హాజరైన మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రజలు తాత్కాలికంగా నోరు మూసుకొని ఉండవచ్చు, భయపడుతూ ఉండవచ్చు కానీ సమయం వచ్చినప్పుడు గుద్దుడు గుద్దితే దిమ్మ తిరుగుతుంది. ఎంపీగా నియోజకవర్గ పరిధి చాలా పెద్దది అయినా మీ అందరిని కలిసే ప్రయత్నం చేస్తాను. ఏ నమ్మకంతో ఓట్లు వేశారో ఆ నమ్మకాన్ని ఒమ్ము కానివ్వను. నాకు ఓట్లు వేయించినందుకు మీ అందరి పేరు నిలబెడతాను. చెడపకురా చెడిదేవు అంటారు.. నన్ను చెడిపే ప్రయత్నం చేసి కేసీఆర్ కూడా చెడిపోయారు. మల్కాజ్గిరి పార్లమెంటు పరిధిలో చైతన్యవంతమైన ప్రజలు ఉంటారు. ప్రజాస్వామ్యానికి దెబ్బ తగులుతుంది అంటే సరైన నిర్ణయం తీసుకుంటారు. మల్కాజ్గిరి నియోజకవర్గంలో ఉన్న సమస్యల మీద సంపూర్ణ అవగాహన ఉంది. మీరు దరఖాస్తు ఇచ్చే పని లేకుండానే పనులు చేసి పెడతాను. ఇప్పటికే పలువురు కేంద్ర మంత్రులను కలిసి వినతి పత్రాలు ఇచ్చి వచ్చాను. ఉచిత బస్సు ప్రయాణం తప్ప ఒక్క హామీ కూడా అమలు కాలేదు ఈ ముఖ్యమంత్రికి ఎలా నిద్ర పడుతుందో? పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్టు ప్రజలు భావిస్తున్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వలేదు కానీ పేదలు కట్టుకున్న ఇల్లు కూల్చి వారి కళ్ళలో మట్టి కొట్టే ప్రభుత్వంగా కాంగ్రెస్ పేరు తెచ్చుకుంది. అనుమతులతో కట్టుకున్న ఇల్లను కూలగొట్టి, అధికారులు బానిసల్లాగా వ్యవహరిస్తున్నారు. ఆ అధికారం ప్రభుత్వానికి ఎవరు ఇచ్చారు. కంచె చేను మేస్తే.. పేదలకు భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని అభయమిస్తున్నాము. నిరుద్యోగుల సమస్యలను వినే నాథుడే లేడు. ప్రభుత్వం భేషజాలకు పోకుండా నిరుద్యోగుల డిమాండ్లను తీర్చాలని ఈ వేదిక నుంచి కోరుతున్నాను. విద్యార్థులు తలుచుకుంటే కేసీఆర్ లాగా మీ అడ్రస్సు గల్లంతవుతుంది. మీకు అదే గతిపడుతుంది. ప్రజలు తాత్కాలికంగా నోరు మూసుకొని ఉండవచ్చు, భయపడుతూ ఉండవచ్చు కానీ సమయం వచ్చినప్పుడు గుద్దుడు గుద్దితే దిమ్మ తిరుగుతుందన్నారు.

# రాజకీయ జోక్యం పెరిగితే కుల సంఘాలు చీలిపోతాయి



● అన్ని ప్రముఖ ఆలయాలను అభివృద్ధి చేయడానికి కృషి చేస్తా
● కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: వేములవాడ, కొండగట్టు, ఇల్లంతకుంట ఆలయాలను అభివృద్ధి చేస్తామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ప్లాన్ ప్రకారం ఆలయాలను అభివృద్ధి చేయాలని నిర్ణయించుకున్నామని చెప్పారు. కరీంనగర్ ఎంపీగా గెలవడంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తలు తనకు సహకరించారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని వేములవాడ, కొండగట్టు, ఇల్లందకుంట ఆలయాలను అభివృద్ధి చేసి తీరుతానని బండి సంజయ్ కుమార్ ప్రకటించారు. ఆయా ఆలయాల అభివృద్ధిపై కేంద్ర మంత్రి గజేంద్ర షెకావత్ ను కలిసి మాట్లాడినట్లు చెప్పారు. అవసరమైతే కేంద్ర మంత్రిని సైతం ఎములాడకు తీసుకొచ్చేందుకు కృషి చేస్తానన్నారు. తాను అన్ని కుల సంఘాలకు నిధిలిచ్చానని, దయచేసి రాజకీయ పార్టీలకు సంబంధం లేని వ్యక్తులను కుల సంఘాల బాధ్యతలు అప్పగించాలన్నారు. పొరపాటున పార్టీలు ఇందులో జొరబడితే కుల సంఘాలు చీలే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అందరి సహకారంతో కుల సంఘాలు అభివృద్ధి కావాలన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ దక్షిణకాశీ వేములవాడకు విచ్చేసిన సందర్భంగా వేములవాడ రాజరాజేశ్వర ఆలయాన్ని అన్ని అభివృద్ధి చేసే బాధ్యత తనపై ఇంకా పెరిగిందన్నారు. ఎములాడ రాజన్న ఆలయం తోపాటు కొండగట్టు, ఇల్లందకుంట ఆలయాల అభివృద్ధి కోసం ఒక ప్రణాళిక ప్రకారం పనిచేస్తున్నానని బండి సంజయ్ తెలిపారు. వేములవాడ నియోజకవర్గ పర్యటనలో భాగంగా మంగళవారం పట్టణంలో మున్నూరు కావు సంఘం భవన నిర్మాణం భూమి పూజలో కేంద్ర మంత్రి బండి సంజయ్ పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బండి సంజయ్ మాట్లాడుతూ జై శ్రీరామ్ అనేటోల్లు నిజమైన మున్నూరు కావులు అని సంచలన వ్యాఖ్యలు చేశారు. మున్నూరు కావు సంఘ భవన నిర్మాణానికి శంఖుస్థాపన చేసిందుకు సంతోషంగా ఉంది. సంఘ భవన నిర్మాణం కోసం తన వంతు పూర్తి సహకారం అందిస్తానని బండి సంజయ్ హామీ ఇచ్చారు. అంతా కష్టపడి పనిచేసినందుకే గెలిచి మంత్రిని అయ్యానని చెప్పారు. తన గెలుపునకు కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తలు కూడా సహకరించారంటూ ట్విస్ట్ ఇచ్చారు. తనకు భారీ మెజారిటీ ఇచ్చి, గెలిపించిన వేములవాడ ప్రజల అభివృద్ధి కోసం పనిచేస్తా అన్నారు. వేములవాడ నియోజకవర్గ అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారంతో పనిచేస్తానని బండి సంజయ్ చెప్పారు.

# కేటీఆర్, హరీశ్‌రావులకు రఘునందన్ మాస్ వార్నింగ్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలపై మరోసారి మెదక్ ఎంపీ రఘునందన్ రావు తీవ్ర విమర్శలు గుప్పించారు. కేసీఅర్ చేసిన రాజకీయ దారిద్ర్యాన్ని కాంగ్రెస్ పార్టీ కొనసాగిస్తుందని ధ్వజమెత్తారు. గజ్వేల్ పట్టణంలో బీజేపీ పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన కృతజ్ఞత సభలో ముఖ్య అతిథిగా రఘునందన్ రావు పాల్గొన్నారు. తెలంగాణను భ్రష్టు పట్టించిన , రాష్ట్ర రాజకీయాలను కలుషితం చేసిన బావ బామ్మర్దులు ఇద్దరు కలిసి ఢిల్లీలో సమావేశం పెట్టారు. సిరిసిల్ల ఎమ్మెల్యే నేషనల్ మీడియా ముందు సన్నాయి నొక్కుతుండు. సైకిల్ గుర్తు మీద గెలిచిన తలసానినీ ఏ రాజ్యాంగం ప్రకారం బీఆర్ఎస్ పార్టీలో తీసుకొని కేసీఆర్ ఎలా మంత్రినీ చేశారు. రాజకీయాల్లో విలువలు ఉండాలని హరీశ్రావు అంటుండు. సిగ్గులేకుండా ఇదే గజ్వేల్లో రూ.100 ఖర్చు పెట్టి, ఓటుకు రూ.1000 పంచిన ఆయన ఢిల్లీ పోయి మాట్లాడుతున్నారు. కాంగ్రెస్ ఈ దేశానికి పట్టిన దరిద్రం. పార్టీ ఫిరాయింపులకు , భారత రాజ్యాంగాన్ని నాశనం చేయడానికి పుట్టిందే ఆ పార్టీ. ఢిల్లీకి పోయి ప్రెస్ మీట్ పెడితే ఎవరు భయపడరు. మీరు ఢిల్లీ గేట్ వద్ద నుంచి పార్లమెంట్ దాకా ముక్కు నేలకు రాసి మేము నిన్నటి దాక తప్పు చేసినం భవిష్యత్లో తప్పులు చేయమని చేస్తేనే క్షమాపణ కోరితేనే తెలంగాణ గడ్డ మీద తిరగాలి,లేదంటే ఉరికించి కోడతాం అని రఘునందన్ రావు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటమే



● ఇచ్చిన హామీలు అమలుపరిచేంతవరకు బిజెపి నిరసనలు ● 12న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సమావేశం
● ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం ● బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్ రెడ్డి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కాని వాగ్దానాలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తుందని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్ రెడ్డి అన్నారు. బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి బిజెపి రాష్ట్ర కార్యాలయంలో కేంద్రమంత్రి, బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి అధ్యతన రాష్ట్ర పదాధికారుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 12వ తేదీన జరిగే బిజెపి రాష్ట్ర విస్తృఎత స్థాయి కార్యవర్గ సమావేశంలో ఎజెండాకు సంబంధించి చర్చ విస్తృతంగా జరిగింది. అధికారంలోకి వచ్చి 7 నెలలు గడిచినా కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు అమలు చేయలేదు. ప్రజలకు ఇచ్చిన గ్యారంటీలు, హామీలు అమలు చేసేలా కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి, ప్రజలకు న్యాయం జరిగేలా పోరాటం చేయాలని బిజెపి నిర్ణయించింది. ఇచ్చిన గ్యారంటీలు అమలు చేయకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ తీరును నిరసిస్తూ మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని నిన్న, ఈరోజుపెద్ద ఎత్తున ధర్నా చేయడం చేయడం జరిగింది. రాష్ట్రంలోని అనేక మండల కేంద్రాల్లో బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని మెమోరాండం సమర్పించడం జరిగింది. బుధవారం రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లోని కలెక్టర్ కార్యాలయాల ముందు కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతు సత్యాగ్రహం నిర్వహించాలని పార్టీ నిర్ణయించింది. రైతులకు రూ.2లక్షల రుణమాఫీ, రైతు కూలీలకు రూ.12వేలు, కౌలు రైతులకు రూ.15వేలు, ఫసల్ బీమా యోజన అమలు చేయకపోవడం, వడ్లకు క్వింటాలుకు రూ.500బోనస్ ఇస్తామని చెప్పి మోసం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయలేక కమిటీల పేరుతో కాలయాపన చేస్తోంది. అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చాలని భారతీయ జనతా పార్టీ తరవున డిమాండ్ చేస్తున్నాం. కాంగ్రెస్ పార్టీ రైతు డిక్లరేషన్ ఇచ్చిన వరంగల్ లోనే రైతులతో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తాం. నిరుద్యోగులకు ఇచ్చిన మాట తప్పారు. 1:100 ఇస్తామని చెప్పి 1:50 ఇస్తూ జీవీ విడుదల చేశారు. రాష్ట్రంలోని అన్ని వర్గాలను మోసం చేసి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. మాట తప్పుతున్న ప్రభుత్వంగా నిలిచిపోతోంది. రాబోయే రోజుల్లో ప్రజలను కలువుకుని ఏవిధంగా ముందుకు పోవాలని ఈనెల 12వ తేదీన జరిగే భారతీయ జనతా పార్టీ రాష్ట్ర విస్తృఎతస్థాయి కార్యవర్గ సమావేశంలో నిర్ణయిస్తాం. శంషాబాద్ లోని మల్లికా కన్వెన్షన్ లో రాష్ట్ర విస్తృఎతస్థాయి కార్యవర్గ సమావేశం నిర్వహిస్తున్నాం. ఈ సమావేశంలో రాష్ట్ర పదాధికారులు, కార్యవర్గసభ్యులు, పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు, మాజీ సభ్యులు, కార్పొరేటర్లు, జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులందరూ పాల్గొంటారు. భవిష్యత్తులో రాష్ట్రంలో జరిగే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ముందంజలో ఉండడం కోసం పార్టీని పటిష్టం చేయడం కోసం విస్తృఎతస్థాయి సమావేశంలో దిశానిర్దేశం చేయడం జరుగుతుందన్నారు.

# కోమటిపల్లి మోడల్ స్కూల్‌లో ఫుడ్ పాయిజన్

## పాఠశాల విద్యాశాఖ సీరియస్ - నలుగురిపై చర్యలు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: మెదక్ జిల్లా రామాయంపేట తెలంగాణ మోడల్ స్కూల్ హాస్టల్లో ఉదయం ఫుడ్ పాయిజన్ అయిన సంగతి తెలిసిందే.. ఈ ఘటనలో 17 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. వారిని వెంటనే రామాయంపేట ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఆహారంలో బల్లి పడడం వల్లే ఫుడ్ పాయిజన్ అయిందని విద్యార్థులు చెబుతున్నారు. మరోవైపు.. ఈ ఘటన పై పాఠశాల విద్యాశాఖ సీరియస్ అయింది. నలుగురిపై చర్యలు తీసుకున్నారు. ఉదయం విద్యార్థులకు అల్పాహారంలో బల్లి పడటంతో ముందే విద్యార్థి గమనించాడని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ తెలిపారు.

## ప్రధాని మోడీకి రష్యా అత్యున్నత పౌర పురస్కారం

● ఆర్డర్ ఆఫ్ సెయింట్ ఆండ్రూ ది అపోస్టల్‌ను అందుకున్న మోడీ
● తొలి భారతీయ నేతగా ఘనత

మాస్కో: భారత ప్రధాని నరేంద్ర మోదీ మంగళవారం రష్యా అత్యున్నత పౌర పురస్కారం ఆర్డర్ ఆఫ్ సెయింట్ ఆంద్రూ ది అపోస్టల్ ను అందుకున్నారు. రష్యా అధ్యక్షుడు పుతిన్ దీన్ని ప్రదానం చేశారు. ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను పెంపొందించడంలో అందించిన విశేష సేవలకు గుర్తింపుగా 2019లోనే మోదీకి ఈ అవార్డును ప్రకటించారు. దీన్ని స్వీకరించడం గౌరవంగా ఉందని, భారతీయులకు అంకితం ఇస్తున్నట్లు ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా తెలిపారు. ఈ అవార్డు అందుకున్న తొలి భారతీయ నేత ఆయనే కావడం విశేషం. అంతకుముందు పుతిన్తో ప్రధాని మోదీ ద్వైపాక్షిక చర్చలు జరిపారు.

ఉక్రెయిన్ యుద్ధాన్ని ప్రస్తావిస్తూ.. బాంబులు, బుల్లెట్ల మధ్య శాంతి చర్చలు విజయవంతం కావని ఉద్ఘాటించారు. వాణిజ్యం, భద్రత, వ్యవసాయం, సాంకేతికత తదితర రంగాల్లో ఇరుదేశాల మధ్య సహకారాన్ని మరింత బలోపేతం చేయడంపై అవగాహన కుదుర్చుకున్నారు. రెండు రోజుల అధికార పర్యటన నిమిత్తం ప్రధాని మోదీ సోమవారం మాస్కోకు చేరుకున్న విషయం తెలిసిందే. ఉక్రెయిన్ యుద్ధం మొదలు ఆ దేశంలో పర్యటించడం ఇదే మొదటిసారి. అనంతరం ఆస్ట్రియాకు వెళ్లనున్నారు.

# ప్రమాదంలో గోరుకల్లు రిజర్వాయర్

● రాయలసీమ నూతన కలెక్టర్ రాజకుమారిని కలిసిన రాయలసీమ సాగునీటి సాధన సమితి
● జిల్లాలోని సాగునీటి సమస్యలను వివరించిన అధ్యక్షుడు బొజ్జా దశరథరామిరెడ్డి నేతృత్వంలోని బృందం
● నీటి అవగాహనే రాయలసీమకు రక్ష పుస్తకం అందజేత

అమరావతి... రాయలసీమ జిల్లా నూతన కలెక్టర్గా రాజకుమారి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షుడు బొజ్జా దశరథరామిరెడ్డి, సమితి కార్యవర్గ సభ్యులు మంగళవారం నూతన కలెక్టర్ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆమెకు పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగానే రాయలసీమ ప్రజలు సాగునీటి కోసం పడుతున్న కష్టాలను దశరథరామిరెడ్డి.. కలెక్టర్కు వివరించారు. ప్రజలకు న్యాయం చేయడానికి కృషి చేయాలని కోరారు. రాష్ట్రంలో అటకెక్కేసిన ప్రాజెక్ట గురించి, రావాల్సిన ప్రాజెక్ట గురించి కూడా ఆయన కలెక్టర్ రాజకుమారికి వివరించారు. ఈ సందర్భానే రాయలసీమ సాగునీటి అంశాలతో పాటు ప్రాజెక్ట స్థితిగతులపై, జిల్లాలో నీటి లభ్యత వంటి అంశాలపై కూడా ఆయన వివరించారు. గోరుకల్లు రిజర్వాయర్ ప్రమాదవుటంచున ఉందని ఆయన చెప్పారు. అదే విధంగా జిల్లాలో అత్యంత పురాతనమైన కేసీ కెనాల్ ఆయకట్టుకు ఎప్పటి వరకు నీరు అందిస్తారు అన్నది చెప్పలేని స్థితిలో ఉందని, దాని కారణంగా ఏ పంటలు వేసుకోవాలో అర్థం కాని అయోమయ స్థితిలో రైతన్న ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. ఒకవేళ ధైర్యం చేసి ఏదైనా పంటవేస్తే దానికి తగిన నీరు అందుతుందో లేదో అన్న మనోవేదనతోనే రైతులు వ్యవసాయాన్ని కొనసాగిస్తున్నారని రైతుల కష్టాలను కూడా ఆయన కలెక్టర్కు చెప్పారు. ఈ నేపథ్యంలోనే తాను రాసి నీటి అవగాహనే రాయలసీమకు రక్ష పుస్తకాన్ని దశరథరామిరెడ్డి.. కలెక్టర్ రాజకుమారికి అందజేశారు. సాగునీటి అంశాలకు సంబంధించి పూర్తి వివరాలను తెలుసుకోవాలని ఉన్నా ప్రస్తుతం సమయం లేదని, కావున ఈ అంశాలను త్వరలో నిర్వహించే మలివిడత సమావేశంలో చర్చిద్దామని ఆయన కలెక్టర్కు తెలిపారు. ఈ సందర్భంగానే తాను ఇచ్చిన వివరణకు కలెక్టర్ సానుకూలంగా స్పందించాని దశరథరామిరెడ్డి చెప్పారు. కలెక్టర్ రాజకుమారిలో రాయలసీమ సాగునీటి అంశాలను తెలుసుకోవాలన్న తపన ఉందని, అది తనకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని దశరథరామిరెడ్డి చెప్పుకొచ్చారు. తాను రాసిన పుస్తకం చదివిన తర్వాత మరోసారి కూర్చుని రాయలసీమ సాగునీటి అంశాలపై చర్చిద్దామని కలెక్టర్ చెప్పినందుకు తన హృఎదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు దశరథరామిరెడ్డి. కలెక్టర్ను కలిసిన వారిలో సమితి ఉపాధ్యక్షులు వైఎస్ రెడ్డి, ఏరువ రామచంద్రరెడ్డి, మహేశ్వరరెడ్డి, శ్రీనివాసరెడ్డి, నిట్టూరు సుధాకర్ రావు తదితరులు ఉన్నారు.

# ఉద్యమకారులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తాన హామీని నెరవేర్చాలని కోరుతూ జేఏసీ నాయకులు విజ్ఞప్తి చేస్తున్నారు. మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ తెలంగాణ ఉద్యమకారుల వేదిక అధ్యక్షుడు ఎం. అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే 250 చదరవు గజాల స్థలాన్ని ఇస్తామని, కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన మేనిఫెస్టోలో భాగంగా ఆరు గ్యారెంటీలలో పొందుపరిచారని అన్నారు.

తెలంగాణ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
నిట్ నెం. 03/PA to EE/SRPT/2024 -25, తేది: 05-07-2024
1) 1. "ఎమ్మెల్యే నివాసం మరియు క్యాంపు కార్యాలయం ఆవరణలో మరుగుదొడ్ల నిర్మాణం" పనుల కోసం ఆన్‌లైన్ టెండర్లు ఆహ్వానించబడ్డాయి. సూర్యాపేట జిల్లాలోని కోదాడ్ వద్ద "సుమారు మొత్తం ఖర్చు రూ.5.00 లక్షలు. టెండర్‌దారులు బిడ్ డాక్యుమెంట్‌లను ఇ-మార్కెట్ ప్లేస్ అంటే www.eprocurement.gov.in నుండి 10.07.2024 నుండి మ॥ 3.00 గంటల నుండి మరియు 17.07.2024 మ॥ 3.00 గంటల వరకు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. బిడ్స్ స్వీకరణకు చివరి తేదీ 17.07.2024 లేదా అంతకు ముందు మ॥ 3.30 గంటల వరకు మరిన్ని వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ అనగా www.tender.telangana.gov.inలో చూడవచ్చు.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డిస్ట్రిక్ట్ ఆర్&బి ఆఫీస్, సూర్యాపేట్ డిస్ట్రిక్ట్
DIPR.RO.No.271-DP/CL/Advt/1/2024-25 , Dt: 09-07-2024

గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్ నెం. 6
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ సంక్షిప్త టెండరు ప్రకటన
నిట్ నెం.09/EE-6/CRZ/GHMC/2024-25, తేది: 09-07-2024
పని స్వభావము: BT, CC రోడ్, చెకర్డ్ టైల్స్ మరియు ఇతర పనులు అంచనా వ్యయం (రూ. లక్షలలో) : 43.695 లక్షలు. బిడ్స్ స్వీకరణకు క్రమ సంఖ్య 1 నుండి 5కు డౌన్‌లోడ్ ప్రారంభ తేది మరియు సమయం: 10-07-2024 మ॥ 12.00 గం॥ల నుండి డౌన్‌లోడ్ ముగింపు తేది: 11-07-20247 మ॥ 12.00 గం॥ల వరకు. క్ర.సంఖ్య 6 నండి 8 వరకు డౌన్‌లోడ్ ప్రారంభ తేది మరియు సమయం: 10-07-2024 మ॥ 12.00 గం॥ల నుండి డౌన్‌లోడ్ ముగింపు తేది: 15-07-2024 మ॥ 12.00 గం॥లకు. అధికారి పేరు మరియు చిరునామా: శ్రీ యం. పీర్‌సింగ్, EE, DIV-6, CRZ, GHMC, హైదరాబాద్, ఫోన్ నెం. 9154960551. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా www.tender.eprocurement.gov.in వద్ద చూడవచ్చును.
గమనిక: టెండర్ నోటీసు తేదీ తర్వాత 1% EMD పొందాలి.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్ నెం.6, ఛార్మినార్ జోన్, GHMC
DIPR.RO.No.1665-PP/CL/Advt/1/2024-25 , Dt: 09-07-2024

రాష్ట్రంలో అసెంబ్లీ, పార్లమెంటు ఎలక్షన్స్ ముగిశాయి. అయినా రాజకీయ వాడీవేడి ఇంకా తగ్గలేదు. ప్రధాన రాజకీయ పార్టీలు ప్రజాక్షేత్రంలో నువ్వా..నేనా అన్నట్టుగానే తలపడుతున్నట్టుగా అనిపిస్తోంది. అధికార కాంగ్రెస్, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ మధ్య పోరులో బీఆర్ఎస్ పూర్తిగా కనమరుగువుతుందా? అనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది. 'స్థానిక' సంస్థల ఎన్నికలకు సమాయత్తమవుతున్న క్రమంలో కాంగ్రెస్, బీజేపీలు గ్రౌండ్ రియాలిటీని ఇప్పటి నుంచే చెక్ చేసుకుంటున్నాయి. ఈ క్రమంలోనే రెండు జాతీయ పార్టీల అధ్యక్షుల మార్పు 'లోకల్ బాడీ' ఎలక్షన్స్ లో కీలకంగా మారనుంది.

## 'స్థానిక' ఎన్నికలకూ 'కుల' సమీక 'రణమే'!

రాష్ట్రంలో కుల సమీకరణాలు వేగంగా మారుతున్న తరుణంలో అవే ఎన్నికల క్షేత్రంలో విజయ సూచికగా మారుతాయి.! ప్రస్తుతం కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న సీఎం రేవంత్రెడ్డి..బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న కిషన్రెడ్డి స్థానాల్లో నూతనంగా రాబోయే ఆయా పార్టీల చీఫ్లను బట్టి రాష్ట్రంలో రాజకీయం రసవత్తరంగా మారనుంది. తెలంగాణలో దాదాపుగా కనుమరుగైన టీడీపీకి మళ్లీ పూర్వవైభవం తీసుకొస్తానని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఏపీ సీఎం చంద్రబాబు సైతం రంగంలోకి దిగుతున్నారు. ఇక బీఆర్ఎస్ పార్టీ అధినేత ప్రజలు తమను టార్గెట్ వేసి వెతుక్కుంటారని పేర్కొంటున్నారు. ఇప్పటికైతే గులాబీ పార్టీ ఇక కొన్నాళ్ల పాటు రాష్ట్ర రాజకీయాల్లో కీలకంగా ఉండే పరిస్థితి దరిదాపుల్లో కనిపించడం లేదని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. ఆ పార్టీ అధినేత తీరు, పార్టీపై ప్రజల్లో ఉన్న అభిప్రాయాలు, లిక్కర్ స్కామ్లో మాజీ సీఎం తనయ అరెస్టు, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాలు, ప్రాజెక్టులు తదితర విషయాలు బీఆర్ఎస్ పలుకుబడిని ప్రజల్లో పూర్తిగా తగ్గించాయి. భవిష్యత్తులో తమ పార్టీ బీఫాం లభిస్తే చాలు..ఎమ్మెల్యేలుగా గెలుస్తారని, నాయకులు పోయినా..కార్యకర్తలను లీడర్లుగా తీర్చిదిద్దుతామని పార్టీ అధినేత కేసీఆర్ చెప్తున్నారు. కానీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ పార్టీ ఏ మేరకు బరిలో నిలిచి..సత్తా చాటుతుందనే విషయమై స్పష్టతనివ్వడం లేదు. రోజురోజుకూ పార్టీ కేడర్ సైతం నైరాశ్యంలోకి వెళ్తోంది. 'అసెంబ్లీ, పార్లమెంటు' ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమికి ప్రజలనే బాధ్యులను చేయడం పట్ల ఆత్మావలోకనం చేసుకోవాలనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. 'తెలంగాణ' రాష్ట్ర సాధనకు చేసిన పోరాటం కేంద్రబిందువుగా ప్రారంభమైన పార్టీ చివరకు..తెలంగాణ పదమే లేకుండా అయిపోయిన తర్వాత..'జై తెలంగాణ' అని నినదించడంలో ఏ మేరకు నమ్మశక్యంగా ఉంటుందనే చర్చ కూడా జనంలో ఉంది. ఆత్మసమీక్ష అనంతరం చేసుకుంటేనే బీఆర్ఎస్ పార్టీకి మనుగడ ఉంటుందని రాజకీయ విశ్లేషకులు సూచిస్తున్నారు.

# ఇంకా ఎన్నాళ్లీ ఎమర్జన్సీ మాటలు

● మనమేం చేస్తున్నామో? చెప్పలేరా? ● ఉభయ సభలలోనూ ఇవే ప్రస్తావనలా? ● విపక్షంపై దాడికి ఇదొక్కడే ప్రామాణికమా?
● మోడీ హయాంలో అంతకు మించిన నిర్బంధ పాలన ● మణిపూర్ రావణ కాష్ఠంలా రగులుతున్నా పట్టని పాలకులు

**బి. వెంకటరమణ**
**94407 40015**



యాభై ఏళ్ల కిందట జరిగిన విషయాన్ని బీజేపీ ఇప్పుడు బూచిగా చూపించి రాజకీయం చేయాలనుకుంటోంది. యాభై ఏళ్ల కిందట ఇందిరగాంధీ ఎమర్జన్సీ విధించారు. ఆ నిర్ణయానికి వ్యతిరేకంగా పోరాడిన చాలా మంది నేతలు పెద్దవారయ్యారు. పదవులు అనుభవించారు. రిటైరైపోయారు. వెంకయ్యనాయుడు, అద్వానీ వంటి వారు ఆ జాబితాలో ఉన్నారు. యాభై ఏళ్ల వయసు ఉన్న వారికి కూడా ఇప్పుడు ఎమర్జెన్సీ అంటే ఏమిటో తెలియదు. ఎన్ని చెప్పినా కథలే. మరి అయినా బీజేపీ ఎందుకు దాన్నే పట్టుకు వేలాడుతోంది. ఎమర్జెన్సీ కన్నా ఘోరమైన పరిస్థితులు ఇప్పుడు దేశంలో ఉన్నాయని వస్తున్న విమర్శలకు ఎందుకు కౌంటర్ లేదు ?పార్లమెంట్ సమావేశాల్లో కాంగ్రెస్ పై దాడిచేయాడజనికి ప్రధాని మోడీ 50ఏళ్ల క్రితం నాటి ఎమర్జెన్సీన అస్త్రాన్ని తెచ్చుకకున్నారు. స్పీకర్, రాష్ట్రపతి నోట 'ఎమర్జెన్సీ' ప్రస్తావనే పార్లమెంట్ ఉభయ సభల్లోనూ తీసుకొచ్చారు. విపక్షనేతగా మొదటిసారి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అనేక అంశాలు సభ ముందు లేవనెత్తారు. మణిపూర్ రావణ కాష్ఠంలా రగులుతున్నా ప్రధాని మోడీ కానీ, కేంద్ర హెూం మంత్రి అమిత్ షా కానీ ఒక్కసారీ మణిపూర్ను ఎందుకు సందర్శించ లేదు అని ప్రశ్నించారు. హిందూమతం అంటే ఆర్ఎస్ఎస్, బిజెపి కాదని గుర్తు చేశారు. అగ్నిపథ్ పథకం ప్రవేశపెట్టి యువత భవిష్యత్ అయోమయం చేశారని నిలదీశారు. నోట్ల రద్దు నుంచి పౌరసత్వ సవరణ చట్టంవరకు ఎన్నో సమస్యలను రాహుల్ నిక్కచ్చిగా సభ ముందుంచినా వీటిలో ఏఒక్కదానికి మోడీ సర్కారు నుంచి సమాధానం రాకపోవడం గమనార్హం.ఎమర్జెన్సీని పదేపదే తిట్టిపోసే ప్రధాని నరేంద్ర మోడీ తన హయాంలో అంతకు మించిన నిర్బంధ పాలన చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. భారతదేశంలో మత స్వేచ్ఛపై దాడి జరుగుతోందని, నరేంద్ర మోడీ ప్రభుత్వం మైనారిటీలపై మూకుమ్మడి హింసను "అనుమతించడం మరియు ప్రోత్సహించడం"తో, ఈ రంగంలో నిమగ్నమైన %ఖూ% ప్రభుత్వ ఏజెన్సీ తన వార్షిక నివేదికలో పేర్కొంది.యునైటెడ్ స్టేట్స్ కమీషన్ ఆన్ ఇంటర్నేషనల్ రిలిజియస్ ఫ్రీడం భారతదేశాన్ని 'టైర్-2' దేశాలలో జాబితా చేసింది - మత స్వేచ్ఛను ఉల్లంఘించే "నిమగ్నం లేదా సహించే" "ప్రత్యేక ఆందోళన లేదా %జూజ% దేశాలు"గా నిర్వచించబడింది.జాబితాలో ఆఫ్ఘనిస్తాన్, ఇరాక్, అజర్బైజాన్, బహ్రెయిన్, క్యూబా, ఈజిప్ట్, ఇండోనేషియా, కజకిస్తాన్, లావోస్, మలేషియా మరియు టర్కీ ఉన్నాయి."ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాబ్ హింసను ఖండిస్తూ చాలా అరుదుగా ప్రకటనలు చేస్తారు మరియు అతని రాజకీయ పార్టీకి చెందిన కొందరు వ్యక్తులు హిందూ అతివాద గ్రూపులతో అనుబంధాలు కలిగి ఉన్నారు మరియు మతపరమైన మైనారిటీల గురించి బహిరంగంగా రెచ్చగొట్టే పదజాలాన్ని ఉపయోగించారు" అని 2019 నివేదిక పేర్కొంది. బాధితులకు వారు పొందిన చికిత్సకు ఎప్పుడూ న్యాయం జరగలేదు, మైనారిటీలకు వ్యతిరేకంగా చేసిన కొత్త నేరాలు విచారణ చేయబడలేదు.నివేదిక ప్రకారం, భారతదేశంలో మత స్వేచ్ఛ యొక్క చరిత్ర ఇటీవలి సంవత్సరాలలో తీవ్రమైన దాడికి గురైంది, "మినహాయింపు తీవ్రవాద కథనాల పెరుగుదల - కొన్ని సమయాల్లో, మతపరమైన మైనారిటీలపై మూక హింసకు ప్రభుత్వం యొక్క భత్యం మరియు ప్రోత్సాహంతో సహా - ఇవి సులభతరం చేయబడ్డాయి. హిందూయేతర మరియు దిగువ కుల హిందూ మైనారిటీలపై హింస, బెదిరింపు మరియు వేధింపుల యొక్క తీవ్రమైన మరియు కొనసాగుతున్న ప్రచారం".అయితే భారతదేశంలో మతస్వేచ్ఛ రాష్ట్రాన్ని బట్టి మారుతుందని ఈ నివేదిక నొక్కిచెప్పేందుకు ప్రయత్నిస్తోంది. కొన్ని రాష్ట్రాలు మతపరమైన మైనారిటీల కోసం బహిరంగంగా మరియు స్వేచ్ఛగా కొనసాగుతుండగా, మరికొందరు మత స్వేచ్ఛ యొక్క "క్రమబద్ధమైన, కొనసాగుతున్న, తీవ్రమైన" ఉల్లంఘనలను ప్రోత్సహిస్తున్నారు.రెండురాష్ట్రాల సీఎంలు జైలుకెళ్లారు. ఓ రాష్ట్ర సీఎం బెయిల్ పై బయటకు వచ్చి మళ్లీ సీఎం అయ్యారు. మరో రాష్ట్ర సీఎం జైలు నుంచే పరిపాలన చేస్తున్నారు. మోడీ పాలనలో ప్రజాస్వామ్యాన్ని బలిపీఠంపై పెట్టిన ఉదాహరణలు ఎన్నో ఉన్నాయని ఆరోపణలు ఉన్నాయి. చివరికి మీడియా స్వతంత్రంగా లేదన్న ఆరోపణలు ఉన్నాయి. తమకు వ్యతిరేకంగా వచ్చిన వార్తలపై కత్తెర వేయడానికి ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరోను వినియోగించుకోడానికి ప్రయత్నిస్తున్నారు. దానికి తగ్గ నిర్ణయాలు తీసుకున్నారు. జాతీయ దర్యాప్తు సంస్థ %చీఎూ%, ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ , సిబిఐ వంటి దర్యాప్తు సంస్థలు పెట్టిన కేసులు కేవలం విపక్షాల మీదనే పెడుతున్నారు. సుప్రీం ధర్మాసనం ఎన్నో సార్లు ఈ దర్యాప్తు సంస్థల కేసుల డొల్లతనం ఎండగట్టింది. కేవలం ప్రతిపక్షాలను బోనుకెక్కించడానికే ఈ దర్యాప్తు సంస్థలు ప్రయత్నిస్తున్నాయి తప్ప అధికార బిజెపి నేతలు ఎవరిపైనా కేసులు దాఖలు కావడం లేదు.17 వ లోక్సభలో ప్రతిపక్షాలను నోరెత్తనీయకుండా మోడీ సర్కారు చేసింది. పౌరసత్వం సవరణ చట్టం, క్రిమినల్ కొత్త చట్టాలు, వ్యవసాయ చట్టాలు గురించి సభలో చర్చ జరగలేదు. చర్చకు నోచుకోని చట్టాలను బలవంతంగా ఇప్పుడు అమలులోకి తీసుకురావడం ప్రజాస్వామ్య సంప్రదాయం కాదు. ఎమర్జెన్సీ బూచిని చూపించి కాంగ్రెస్పై పదేపదే ఎదురు దాడి చేస్తున్న ప్రధాని మోడీ ఇప్పుడు కూడా తానెంతవరకు ప్రజాస్వామ్య సంప్రదాయాన్ని గౌరవిస్తున్నారో ఆత్మపరిశీలన చేసుకోవడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. . 400 స్థానాలు సాధిస్తామని, కాంగ్రెస్ నుంచి భారత్కు ముక్తి కల్పిస్తామని ఎన్నికల ప్రచారంలో ఊదరగొట్టిన మోడీ ఎన్నికల ఫలితాల నుంచి గుణపాఠం నేర్చుకున్నట్టు కనిపించడం లేదని అంటున్నారు.బీజేపీ ఇప్పుడు పదేళ్లకుపైగా అధికారంలో ఉంది. ఐదు దశాబ్దాల కిందట జరిగిన ఎమర్జెన్సీ గురించి ప్రజలు ఇప్పుడు అంత ఆసక్తిగా చర్చించుకోవడంలేదు. దానికి కారణం అప్పట్లో ఇందిరాగాంధీ ఎమర్జెన్సీలో చేసినట్లుగా చెప్పుకున్న ఎన్నో అంశాలు ఇప్పుడు అధికారిక ప్రకటన లేకుండానే జరిగిపోతున్నాయి. ప్రజలకు స్వేచ్ఛ లేదు. ప్రభుత్వాలను వ్యతిరేకించే వారికి గ్యారంటీ లేదు. ఇలాంటి పాలన లో .. ఎమర్జెన్సీ గురించి చెప్పి కాంగ్రెస్ పై వ్యతిరేకత పెంచాలనుకుంటే.. వ్యూహాత్మక తప్పిదమే అవుతుంది.నెహ్రూను నిందించి.. ఇందిరను ఎగతాళి చేసి ఎమర్జెన్సీని ఓ అస్త్రంగా చేసుకునిప్రతీ సారి ఎన్నికల్లో ఈదలేరు. పదహేనేళ్లు అధికారంలో ఉన్న తర్వాత అలాంటి మాటలు చెప్పినా ప్రజలు నమ్మరు. కేంద్ర పాలకులు ఎప్పుడు ఈ

# రేవంత్ శైలి..కేసీఆర్‌కు భిన్నం

● కేంద్రంతో సఖ్యతగా లేకపోవడం వల్ల రాష్ట్రానికి నష్టం ● ప్రభుత్వ అధినేత ఎలా ఉండకూడదనటానికి సాక్ష్యం కేసీఆర్
● రాష్ట్ర ప్రథమ పౌరురాలు గవర్నర్ ను సైతం పట్టించుకోని బీఆర్ఎస్ అధినేత ● హక్కుల సాధనకు ఆరాటపడ్డారే తప్ప నిజమైన వాటికోసం పోరాటం ఏదీ? ● రేవంత్ రెడ్డి మాత్రం కేంద్ర సహకారం కోసం మోడీని కలుస్తారు
● రాష్ట్ర పరిష్కారాలకోసం చంద్రబాబుతో భేటీలు

**- కె.బాపురావు**
**99084 58335.**



ప్రభుత్వాధినేతల మధ్య రిలేషన్స్ రాజ్యాంగబద్ధంగా ఉంటాయని స్పష్టంగా రాజ్యాంగంలో పేర్కొన్నారు. కానీ, పొలిటికల్ లీడర్స్ తమ రాజకీయ ప్రయోజనాల కోసం రాజకీయాలను మరింత జఠిలం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో పదేండ్లు అధికారంలో ఉన్న కేసీఆర్ సీఎంగా ఉన్నపుడు కేంద్ర ప్రభుత్వంతో సఖ్యంగా లేకపోవడం వల్ల రాష్ట్రానికి జరిగిన నష్టం అంతా ఇంతా కాదు. రాజకీయంగా విమర్శించే హక్కు ప్రజాస్వామ్యంలో ప్రతి రాజకీయ పార్టీకి ఉంటుంది. కానీ, హక్కుల విషయం వచ్చేసరికి రాజ్యాంగబద్ధంగా వ్యవహరించి ప్రజా క్షేమం, రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉండాలి. తన పాలన కాలంలో కేసీఆర్ వ్యవహరించిన తీరు ప్రభుత్వ అధినేత ఎలా ఉండకూడదో అనే తెలపడానికి ఉదాహరణగా మారిందని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. కేంద్ర ప్రభుత్వం లేదా ఇతర రాష్ట్రాలు, దేశాల నుంచి ప్రముఖ అతిథి తమ ప్రాంతానికి వచ్చినపుడు ఒక మండలంలో ఉన్న తహశీల్దారు తప్పనిసరిగా వారికి ఆహ్వానం పలుకుతుంటారు. ఆయన అందుబాటులో లేని పక్షంలో ఎవరినైనా పంపించి సాదర స్వాగతం పలికి..గౌరవ మర్యాదలు ఇవ్వడం ఆనవాయితీ. మండల తహశీల్దార్లు ఈ నిబంధనను వందకు వంద శాతం పాటిస్తుంటారు. కానీ, రాష్ట్ర సీఎంగా ఉన్నపుడు కేసీఆర్ చాలా సార్లు రాజ్యాంగ బద్ధ పదవిలో ఉన్న వారికి కనీస గౌరవం ఇవ్వలేదు. రాష్ట్ర ప్రథమ పౌరురాలు గవర్నర్ ను సైతం బీఆర్ఎస్ అధినేత పట్టించుకోలేదు. గవర్నర్కు ప్రొటోకాల్ ఇచ్చే విషయంలోనూ ఉదాసీనంగా వ్యవహరించారు. ఇక దేశ ప్రధాని రాష్ట్రానికి వస్తే కనీసంగా ఆహ్వానం పలుకలేదు. బదులుగా ఓ మంత్రిని పంపారు. రాష్ట్ర అవసరాలు, విభజన చట్టం హామీలు, నిధులపై నికరంగా, నిర్దిష్టంగా ప్రధానిని కలిసి విన్నవించిన సందర్భాలు ఒకటి రెండు మాత్రమే ఉండటం గమనార్హం. అది కూడా తొలి టర్ములో మాత్రమే. కేంద్రం ఈత గింజనిచ్చి తాటికాయను ఎత్తుకుపోతున్నదని రాజకీయంగా విమర్శలు చేయడంలో ముందున్న కేసీఆర్.. హక్కుల సాధనకు ఆరాటపడ్డారే తప్ప కేంద్రంతో సరైన రీతిలో పోరాటం చేయలేదన్న అభిప్రాయం సర్వత్రా వ్యక్తమైంది. ప్రజాకోర్టులో ఆయనకు ఆశించిన ఫలితం రాకపోవడంలో ఇది కూడా ఒక కారణంగా ఉందని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. ఇక ప్రస్తుత సీఎం రేవంత్ శైలి మాత్రం కేసీఆర్కు భిన్నంగా ఉన్నది. రాజకీయంగా చురుకైన, పదునైన విమర్శలు చేస్తున్నప్పటికీ..ప్రభుత్వ పరంగా మాత్రం ఫ్రెండ్లీ రిలేషన్స్ మెయింటెన్ చేస్తున్నారు. కేంద్రప్రభుత్వంతో సఖ్యంగా ఉంటూనే..నిధులు, అభివృద్ధిపైన ఫోకస్ పెడుతున్నారు. తన మంత్రి వర్గ సహచరులను సైతం ఢిల్లీకి తీసుకెళ్లి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, నిధులు, ప్రాజెక్టులు, భూములు, నేషనల్ హై వేస్ ఇలా..ప్రతి విషయమై కేంద్ర మంత్రుల దృష్టికి తీసుకెళ్తున్నారు. నిధులివ్వాలని రిక్వెస్టు చేస్తున్నారు. స్వయంగా ఆయన డిప్యూటీ సీఎంతో.. ప్రధాని నరేంద్రమోడీని కలిసి రాష్ట్ర ప్రగతిలో కేంద్రసహకారాన్ని కోరుతున్నారు. ఈ చర్యల ద్వారా రేవంత్రెడ్డి ముఖ్యమంత్రి తన బాధ్యతలను అంత:కరణ శుద్ధితో నిర్వర్తిస్తున్న సంకేతాలను ప్రజలకు పంపుతున్నారు. స్వయంగా కేంద్రమంత్రులు సైతం రాష్ట్రానికి వచ్చినపుడు హైదరాబాద్లోని సీఎం రేవంత్రెడ్డికి వస్తుండటం ఆహ్వానించదగిన పరిణామమే. రాజకీయంగా ప్రజాక్షేత్రంలో ఎన్ని విమర్శలు చేసుకున్నప్పటికీ అల్టిమేట్గా ప్రజలకు మేలు చేయడమే రాజకీయ నాయకుల కర్తవ్యం కాబట్టి..తాను ప్రభుత్వ ప్రతినిధిగా ప్రజల కోసం నిరంతరం పని చేస్తానని రేవంత్ మాటల్లోనే కాకుండా చేతల్లోనూ చేసి చూపిస్తున్నారు. అవసరమైతే తాను ఒక మెట్టు దిగి..తగ్గి నెగ్గుతానని..అభివృద్ధికి బాటలు వేస్తానని ఆచరణలో తన పనులతో నిరూపించే ప్రయత్నం చేస్తున్నారు. 6 గ్యారంటీల అమలు అటుంచితే..రేవంత్ పేర్కొన్నట్టుగా పంద్రాగస్టుకు రుణమాఫీ చేసినట్టయితే మాత్రం ప్రజల్లో ఆయనకు పలుకుబడి మరింత పెరుగుతుందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

# ఈ ఏడుపులు ఇంకా ఎంతకాలం?

● నేతల మరణాలను ఎన్ని రోజులు దుఃఖించాలి? ● ఇలా దుఃఖియించడం వలన ప్రయోజనం ఎవరికీ? ● అవినీతి యజ్ఞంలో కొల్లగొట్టబడిన ప్రజాధనం ఎంత? ● నీకిది, నాకిది ఫార్ములా ప్రయోగించడం ఎవరు చేసారు? ● 14వేల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నది ఎవరి హయాంలో? ● ఎన్నో ప్రశ్నలకు జవాబులు కళ్ల ముందే ఉన్న ఎందుకీ ఆహా... ఓహెూలు

**నీరుకొండ ప్రసాద్**
**9849625610**



దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్రెడ్డి 75వ జయంతి సందర్భంగా ప్రజా సంక్షేమం, అభివృద్ధిలో రాజశేఖర్రెడ్డి అరుదైన ముద్ర వేశారని వక్తలు కొనియాడారు.కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల నాయకత్వంలో ఈ వేడులను ఏర్పాటు చేయగా, ముఖ్య అతిథులుగా తెలంగాణ సీఎం రేవంత్రెడ్డితో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హాజరయ్యారు. సీఎం రేవంత్రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ దూరమై 15 ఏళ్లు అయినా ఆయన జ్ఞాపకాలు ఇంకా మన ముందు కదులు తున్నాయని, రెండు రాష్ట్రాల్లో సంక్షేమం, అభివృద్ధి పైన చర్చ జరిగినప్పుడు వైఎస్ఆర్ లేనిలోటు కన్పిస్తుందని, ఏపీలో కాంగ్రెస్ కార్యకర్తల త్యాగం, షర్మిల పోరాటం ఊరికే పోదని, ఏపీలో2029 లో షర్మిల ముఖ్యమంత్రి కావడం తథ్యమంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. అధికారం లేనప్పుడు ప్రజల్లోకి వెళ్లి.. వచ్చాక పట్టించుకోని నేతల్లా కాకుండా ఎప్పుడూ ప్రజల కోసమే నాన్న తపన పడే వారని షర్మిల అన్నారు. రెండోసారి సీట్లు తగ్గినప్పుడు నువ్వు ప్రజల్ని అంతగా ఇష్ట పడినా వాళ్లు నీపై అంతగా చూపలేదని తానంటే పర్లేదంటూ అదే ప్రజల్లోకి వెళ్లిన వైఎస్ ప్రజాసేవలోనే దేవుడి దగ్గరకు వెళ్లిపోయారంటూ షర్మిల భావోద్వేగానికి గురికావడంలో తప్పు లేదు. నిజంగా రాజశేఖర రెడ్డి దేవుడా? రాజశేఖర రెడ్డి మరణాన్ని గుర్తు చేసుకొంటూ రాష్ట్ర ప్రజలు ఇంకా ఎంత కాలం దుఃఖించాలి? ఇలా దుఃఖియించడం వలన ప్రయోజనం ఎవరికీ. ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి హెలికాప్టర్ ప్రమాదంలో దుర్మరణం పాలై 15 ఏళ్ళు అవుతుంది. రాజఖరరెడ్డిని దేవుడి గా చూపి ఆంధ్రప్రదేశ్ లో తమ అస్తిత్వాన్ని కాపాడుకోవడానికి ఆయన వారసులు,మరియు కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తుంది. ఆయన వారసులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు భ్రమింపచేస్తున్నట్లు రాజశేఖర రెడ్డి పాలన స్వర్ణయుగం కాదని, అంతులేని అవినీతి ఘని అని జగమంతా తెలుసు. వైఎస్ హయాంలో అంతా ప్రజల కోసమేనంటూ నిష్టగా సాగిన అవినీతి యజ్ఞంలో కొల్లగొట్టబడిన ప్రజాధనాన్ని నిగ్గు తేల్చడానికి దర్యాప్తు సంస్థలు ఎంత శ్రమ పడ్డాయో రాష్ట్ర ప్రజలే కాదు దేశ ప్రజలందరూ చూశారు. రూ. 43 వేల కోట్లు ప్రభుత్వ ఖజానాకు బొర్రె పెట్టినట్లు సిబిఐ తేల్చి 11చార్జి షీట్లు ఈడీ 6 ఛార్జిషీట్లు వేసింది.అయినా వైఎస్ మాత్రమే ఉద్ధరించినట్లు ప్రజల్ని నమ్మించడానికి ప్రయత్నం చేస్తున్నారు. అయిదేళ్ల రాజశేఖర రెడ్డి పాలనలో జరిగిన అభివృద్ధి,సంక్షేమ పథకాలు ఇతర ఏ ముఖ్యమంత్రి హయాంలో జరగలేదా? రాష్ట్రంలో ఇప్పటివరకు ముఖ్యమంత్రిగా పనిచేసిన వారు ఏదో ఒక మంచి పనిచేసే వెళ్లి పొయ్యారు. ఒక్క వైఎస్ తనయుడు జగన్మోహన్ రెడ్డి తప్ప. రాజశేఖర రెడ్డి హయాంలో ప్రముఖంగా ప్రచారం పొందిన ఇళ్లు, రెండు రూపాయలకే కిలో బియ్యం, ఉచిత విద్యుత్ వంటి పథకాలను ఎన్టీఆర్ 1983 లోనే అమలు చేశారు. .వైఎస్ హయాంలో ప్రారంభమైన సంక్షేమ పథకాలలో చాలా వాటిని, రాష్ట్ర ఆదాయం అంతంత మాత్రంగా ఉన్న 1983 లోనే ఎన్టీఆర్ అమలు చేసి చూపించారు. ఆ పథకాలను ఆనాడు ప్రతిపక్షంలో వున్న రాజశేఖర రెడ్డితో పాటు,పలువురు కాంగ్రెస్ నాయకులు కూడా విమర్శించారు. ఆనాడు ఎన్టీఆర్ అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు చేశారు. కానీ ఎన్టీఆర్ అవినీతికి పాల్పడినట్లు ఒక్క ఆధారాన్ని చూపించలేక పోయింది కాంగ్రెస్ పార్టీ. ఎన్టీఆర్ ను అవినీతిపరుడుగా చిత్రించ దానికి ఎన్నో కుటిల యత్నాలు చేసారు. హైకోర్టులో కేసులు వేశారు. హైకోర్టు కూడా ఆయన అవినీతికి పాల్పడినట్లు చెప్పలేకపోయింది. రాజశేఖర రెడ్డి కి పేరు ప్రతిష్టలు తెచ్చి పెట్టిన సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాల రూపకల్పన వెనుక జరిగింది ఏమిటి? ఆయా పథకాలను ఆయన ఏ ఉద్దేశ్యంతో ప్రారంభించారో తెలుసుకోవాలి. జలయజ్ఞం పేరిట భారీ ఎత్తున ప్రాజెక్టులను ప్రారంభించి ధన యజ్ఞం చేశారు. 26 ప్రాజెక్టులతో మొదలైన జలయజ్ఞం 86 ప్రాజెక్టులకు చేరింది. కేవలం అస్మదీయ కాంట్రాక్టర్లకు పనులు కట్టబెట్టేందుకే ప్రాజెక్టులు చేపట్టి ప్రజాధనం దుర్వినియోగం చేశారు. నీళ్లు లేని నిరర్థక ప్రాజెక్టులను కమీషన్ల కోసం ప్రారంభించారు.మొబిలైజేషన్ అడ్వాన్సు ల పేరిట వేలకోట్లు చెల్లించి అందులో 10శాతాన్ని కమీషన్ల కింద దారి మళ్లించారు.మహాద్భుతాలు సాకారం చేస్తామంటూ జలయజ్ఞం చేపట్టి కోటి ఎకరాలు సాగులోకి తెస్తాము అంటూ ఆయకట్టు కట్టు కథలతో సాగు దారుల్ని, ప్రజల్ని మభ్యపెట్టి కాంట్రాక్టర్ల జేబులు నింపారు తప్పా కాలువలో నీరు పారలేదు.జలయజ్ఞాన్ని కాగ్ అక్రమాల పుట్టగా తేల్చింది. కాంట్రాక్టర్లు,ఇంజనీర్లు,అధికారపార్టీ నాయకులు కుమ్మక్కై అంచనాలను సగటున 40 శాతం నుంచి 50 శాతం పెంచి పంచుకున్నారని కాగ్ తూర్పార పట్టింది. వ్యవసాయాన్ని పండగ చేశామని గొప్పలు చెప్పుకొన్న వైఎస్ ఐదేళ్ల పరిపాలనలో దాదాపు 14వేల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నది వాస్తవం కాదా? వైఎస్ కు భారీ కీర్తిని తెచ్చి పెట్టిన మరో పథకం రాజీవ్ ఆరోగ్య శ్రీ ఈ పథకం వల్ల పేదలకు కొంత మేలు జరిగింది నిజమే, కానీ జరిగిన నష్టాన్ని అమాయక ప్రజలు గ్రహించలేక పొయ్యారు.రాష్ట్రం మొత్తం మీద లక్ష మంది లబ్ధి పొంది ఉండవచ్చు. కానీ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ ప్రజలను ఆదుకోవలసిన ప్రాథమిక వైద్యరంగం కుదేలైంది.గుడిసే లేని ఆంధ్రప్రదేశ్ గా మారుస్తామని, మాకు అధికారం ఇస్తే 80 లక్షల కట్టిస్తామని హామీ ఇచ్చి ప్రజల్ని మభ్యపెట్టి అధికారంలోకి వచ్చి ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్లలోనూ ఎటుచూసినా అవినీతిమయం అని మంజూరు అయిన ఇళ్ళలో 42శాతం అసంపూర్ణంగానే మిగిలాయని,కాగ్ నివేదిక వెల్లడించింది. అనేక బోగస్ బాగోతాలను కాగ్ నివేదికలో వెల్లడైంది. వైఎస్ హయాంలో గొప్పగా ప్రకటించిన భారీ ప్రాజెక్టుల్లో ఒక్కటి కూడా పట్టాలెక్కలేదు. జాతీయ ఆటోమొబైల్ ప్రాజెక్టు నోకియా,ఇంటెల్ కంపెనీ,వోక్స్ వ్యాగన్, అశోక్ లే ల్యాండ్ ఇలా ఎన్నో ఉత్పాదక పరిశ్రమలు పొరుగు రాష్ట్రాలకు తరలిపోయింది వైఎస్ హయాంలో కాదా? నీకిది,నాకిది ఫార్ములా ప్రయోగించడం,పారిశ్రామికవేత్తలు జైలు పాలు కావడం,అవినీతి ప్రతిబంధకంగా మారడం వంటి ప్రతిబంధకాలతో పారిశ్రామిక రంగం గతి తప్పింది వైఎస్ పాలనలో కాదా? అంత రాష్ట్ర నదులలో రాష్ట్రానికి రావాల్సిన జలాల వాటాలను పరిరక్షించడానికి బ్రిజేష్ కుమార్ ట్రిబ్యూనల్ ముందు వాదించడానికి సమర్థులైన న్యాయవాదులను నియమించకుండా అసమర్థులను నియమించి మిగులు జలాల కోసం హక్కును కోరబోమంటూ 2-03-2006లో వైఎస్ ట్రిబ్యూనల్ కి రాసిన లేఖ వల్లనే మిగులు జలాల హక్కు కోల్పోవలసి వచ్చింది వాస్తవం కాదా? అభివృద్ధి పూడి పడుతోంది అంటూ వందకు పైగా సెజ్ లకు భూ సంతర్పణ చేసేందుకు పారిశ్రామిక,మౌళిక సదుపాయాల సంస్థను దోపిడి సాధనంగా మార్చి 2 లక్షల ఎకరాలకు పైగా భూములు బలవంతంగా గుంజుకొని రైతులను రోడ్ల పాలు చేసింది వైఎస్ పాలనలో కాదా?వ్యక్తిగత ప్రయోజనం పథకం పేరిట మాయచేసి దేవుడయ్యాడు వైఎస్. వివిధ సంక్షేమ పథకాల పేరిట పేద ప్రజలకు ఖర్చు చేసిన నిదులు కంటే మేళ్ల రూపంలో వైఎస్ బంధు వర్గం,అస్మదీయులు పొందిన సొమ్ము ఎన్నో రేట్లు ఎక్కువ.రాజశేఖరరెడ్డి అందరితోపాటు కొన్ని మంచి పనులు చేసివుండొచ్చు. నిజాలను విడమరిచి చెప్పడం బాధ్యత. రాజశేఖర రెడ్డిని దేవుడిగా కీర్తించేవాళ్ళు కీర్తించుకో వచ్చు ఎవరికీ అభ్యంతరం ఉండక్కరలేదు. అభ్యంతరం ఏమిటంటే రాజశేఖర రెడ్డి పాలన బంగారం అని,ఆయన మాత్రమే పేదలను ఉద్ధరించినట్లు,ఆయన మాత్రమే పథకాలు అమలు చేసినట్లు,ఆయన ఒక్కరే రాష్ట్రాన్ని బాగుచేసినట్లు.ఇంకెవ్వరు ఏమి చెయ్యనట్లు,తామే పరిపూర్ణులమని, అసలైన హరిశ్చంద్రులం తామేనని, పేదల పట్ల, రైతుల పట్ల,మహిళల పట్ల,నిరుద్యోగుల పట్ల వైఎస్ కే ప్రేమ వున్నట్లు ఆయనను దేవుడుగా చూపించి ఆయన ఆశయాలు నెరవేరుస్తామని రాజకీయ ప్రయోజనం పొందే ప్రయత్నం చేస్తున్నారు . కానీ ప్రజలు చైతన్యవంతులు. తమ బాధను అర్థం చేసుకోలేనంత అమాయకులు కాదు. రాష్ట్ర ప్రజలకు తాము ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా,చేసిన ప్రమాణాలు పాటించకుండా,ప్రజల భవిష్యత్తును పట్టించుకోకుండా,తమ భవిష్యత్తు చక్కదిద్దుకున్నవారు నేడు ఆదర్శాలు వల్లిస్తూ,సూక్తిముక్తావళులు వినిపిస్తూ,ఆయన ఒక్కరే రాష్ట్రాన్ని బాగుచేసినట్లు.ఏ ముఖ్యమంత్రి ఏమి చెయ్యనట్లు ప్రచారం చేసుకోవడం రోతగా వుంది.

# సంకీర్ణాలే నేటి ట్రెండ్

ఫ్రాన్స్ పార్లమెంటు ఎన్నికల్లో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు జరిగేలా ఫలితాలు వచ్చాయి. ఏ ఒక్క పార్టీ కీ పూర్తి మెజారిటీ రాలేదు. యూరోపియన్ యూనియన్ కి ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఫ్రాన్స్ లో జనాదరణ కలిగిన లీ పెన్ సారథ్యంలో నడుస్తున్న మితవాద పార్టీ మంచి ఫలితాలు రాబట్టింది. పార్లమెంటు ఎన్నికల్లో కూడా అవే ఫలితాలు పునరావృతమైతే ఇబ్బంది అని భావించి ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రన్ ముందస్తు ఎన్నికలకు పచ్చ జండా ఊపారు.తన పార్టీ బలం పెరిగి తన అధికారానికి స్థిరత్వం వస్తుందన్న ఆశతో.అయితే అలా జరగలేదు.అలా అని మితవాద పార్టీల గ్రూపు కూడా సానుకూల ఫలితాలు పొందలేదు.మొదటి విడత లో మితవాద పార్టీల గ్రూప్ ముందంజ వెయ్యడం గమనించి వామ పక్షాలు జాగ్రత్త పడ్డాయి.మితవాద పార్టీల వ్యతిరేక ఓటు చీలకుండా ఎక్కడికక్కడ సర్దుబాట్లు చేసుకుని,తమ అంతర్గత వ్యవహారాల్ని చక్కబెట్టుకుని ఏక తాటిపై వచ్చాయి.ఫలితంగా వామపక్షాల గ్రూపు ఎన్నికల్లో పై చేయి సాధించింది.ఇప్పుడు అక్కడ రెండో స్థానం లో ఉన్న అధ్యక్షుడి పార్టీ సెంట్రిస్ట్ గ్రూప్ తో కలిస్తే అధికారం కైవసం అవుతుంది.మూడో స్థానంతో సరిపెట్టుకున్న మితవాద పార్టీలతో అధ్యక్షుడికి రానున్న కాలంలో బలమైన సవాళ్ళు తప్పనందున ఇప్పుడు ఆయన వామపక్షాలకు పూర్తిగా సహకరించక తప్పదు.ఆర్థికం,వలస విధానం తదితర విషయాల్లో ఉన్న భిన్నాభిప్రాయాల్ని చర్చల ద్వారా తగ్గించుకోక తప్పదు.త్వరలో ఆ దేశం ఒలింపిక్స్ పోటీలకు ఆతిథ్యం ఇవ్వబోతున్నందున ఈ లోగా స్థిరమైన ప్రభుత్వం ఏర్పడేలా అధ్యక్షుడే చొరవ తీసుకోవాల్సి ఉంది.ఒలింపిక్స్ లో పరుగుల పోటీ కన్నా ముందే ఆయన రాజకీయ పరుగు పోటీ మొదలైంది. ముందస్తు ఎన్నికల ద్వారా ఆయన తన పరుగును ముందే స్టార్ట్ చేశారు.

**డా.డి.వి.జి. శంకరరావు**
**9440836931**

**పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :**
**suryaeditpage@gmail.com**

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# బ్లాక్ మెయిల్ రాజకీయాలకు పాల్పడుతున్న బీఆర్ఎస్-బీజేపీ

బీఆర్ఎస్-బీజేపీ బ్లాక్ మెయిల్ రాజకీయాలకు పాల్పడుతున్నాయా? కవితకు బెయిల్ ఇప్పించే పేరుతో బీజేపీ కీలక నేతలతో కేటీఆర్, హరీష్ రావు సుదీర్ఘ మంతనాలు సాగిస్తున్నారా?..బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ లో చేరుతున్న తమ పార్టీ ఎమ్మెల్యేను కట్టడి చేసేందుకు బీజేపీ నేతలతో బ్లాక్ మెయిల్ చేయిస్తున్నారా?. బీఆర్ఎస్ తరపున వఖాల్తా పుచ్చుకున్న బీజేపీ కీలక నాయకుడు ఉంటే బీఆర్ఎస్ లో ఉండండి.. లేదా బీజేపీలో చేరండి.. కాంగ్రెస్ లో చేరుతామనేవారిపై ఈడీ కేసులు బనాయిస్తామంటూ బెదిరింపులకు పాల్పడుతున్నట్లు జరుగుతున్న ప్రచారం నిజమేనా?. బీఆర్ఎస్-బీజేపీ రెండూ పార్లమెంటు ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ను ఎదుర్కునేందుకు కలిసిపోయాయని అధికార కాంగ్రెస్ పార్టీ నేతలు..సీఎం రేవంత్ రెడ్డి మొదటి నుండి చెప్తున్నారు. ఎంపి ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒక్కసీటు కూడా గెలవకపోవడం అనేక స్థానాల్లో కనీసం డిపాజిట్ కూడా దక్కించుకోకపోవడాన్ని బట్టి ఆ పార్టీ తమ ఓట్లను బీజేపీకి మళ్లించిందని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేయడం విశేషం. తాజాగా ఎమ్మెల్సీ కవిత బెయిల్ కోసం హరీష్ రావు, కేటీఆర్ మూడురోజులుగా ఢిల్లీలో మకాం పెట్టారు. చెల్లె బెయిల్ కోసం అన్న ఢిల్లీకి పోతే తప్పేమీ లేదు. కానీ.. బెయిల్ ఇప్పిస్తే మీరెట్ల చెప్తే అట్ల నడుచుకుంటామని బీజేపీ నాయకులకు హామీ ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. ఇదే నిజమైతే రేపోమాపో కవితకు బెయిల్ రావడం ఖాయంగా కనిపిస్తోంది. ఇంతేకాదు... గతంలో కాంగ్రెస్ నుండి 12 మంది ఎమ్మెల్యేలను తమ పార్టీలో చేర్చుకుని ఆ పార్టీని నాశనం చేసినందుకు ప్రతిగా సీఎం రేవంత్ రెడ్డి 26 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కాంగ్రెస్ లో చేర్చుకునే ప్రయత్నాలు మొదలు పెట్టారని, ఇందులో ఇప్పటికే ఆరుగురిని చేర్చుకోవడం జరిగిందని..ఈ పిరాయింపులను ఎట్లయినా అడ్డుకోవాలని కేటీఆర్, హరీష్ లు బీజేపీ ముఖ్య నాయకుడితో మొరపెట్టుకున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. ఇందులో భాగంగానే కాంగ్రెస్ లో చేరుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు బీజేపీ కీలక నేత నుండి బెదిరింపులు వచ్చినట్లు కూడా ఇటీవల సోషల్ మీడియాలో వార్తలు వచ్చాయి. అయితే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరితే బీజేపీకి ఏం నష్టం?..చేరకుండా అడ్డుకుంటే ఎట్లాంటి లాభం? అనేది కీలక ప్రశ్న. రేవంత్ ప్రభుత్వం ఎక్కువ రోజులు ఉండదని బీఆర్ఎస్ తో పాటు బీజేపీ నేతలు కూడా స్టేట్మెంట్లు ఇవ్వడం జరిగింది. దీని అర్థం?.. మహారాష్ట్రతో పాటు వివిధ రాష్ట్రాల్లో అధికార పార్టీ ఎమ్మెల్యేలను చీల్చి తమ అనుకూలమైన వ్యక్తులతో కొత్త ప్రభుత్వాలను ఏర్పాటు చేసిన చరిత్ర బీజేపీది. రాష్ట్రంలో కూడా అటువంటి ప్రయత్నాలు చేయాలని బీజేపీ ప్రయత్నిస్తుందని కాంగ్రెస్ నేతల ఆరోపణ. ఈ కారణంగానే బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ లో చేరితే సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం బలపడే అవకాశం ఉంది కాబట్టి... వారిని అడ్డుకోవడానికి బీజేపీ ప్రయత్నిస్తున్నట్లు కాంగ్రెస్ నేతల వాదన. దీనివల్ల బీఆర్ఎస్ తమకు అనుకూలంగా మారడమే కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వానికి మెజారిటీ బలం ఎక్కువగా పెరగకుండా అడ్డుకునే అవకాశం ఉంది కాబట్టే బీజేపీ కీలక నేత రంగంలోకి దిగి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కాంగ్రెస్ లో చేరకుండా అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నారని టాక్. అయినప్పటికీ బీజేపీ కీలక నేత బెదిరింపులను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పట్టించుకోవడం లేదని సమాచారం. కాంగ్రెస్ అనుకున్నట్లుగా బీఆర్ఎస్ నుండి చేరే ఎమ్మెల్యేల సంఖ్య 30ని దాటే అవకాశాలు కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ లోకి వస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేల వరద ప్రవాహం కొనసాగుతూనే ఉంటుందా?

**జంగిటి వెంకటేష్ 9052889696**

# బిజినెస్



# మరోసారి సరికొత్త గరిష్ఠాలకు సూచీలు

## సెన్సెక్స్ 391, నిఫ్టీ 112 పాయింట్లు లాభం

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. మంగళవారం నాటి ట్రేడింగ్లో సరికొత్త గరిష్ఠాలను నమోదు చేశాయి. ప్రపంచ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు, విదేశీ మదుపర్ల కొనుగోళ్లతో మార్కెట్లో ఉత్సాహం నెలకొంది. ముఖ్యంగా బ్లూచిప్ స్టాక్స్ కొనుగోళ్ల మద్దతు సూచీలను నడిపించింది. దీంతో ఇంట్రాడేలో సెన్సెక్స్ 80,397.17, నిఫ్టీ 24,433.20 వద్ద జీవనకాల గరిష్ఠాలను తాకాయి. సెన్సెక్స్ ఉదయం 80,107.21 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 79,960.38) లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కొనసాగింది. చివరికి 391.26 పాయింట్ల లాభంతో 80,351.64 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 112.65 పాయింట్ల లాభంతో 24,433.20 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.49గా ఉంది. సెన్సెక్స్లో మారుతీ సుజుకీ, మహీంద్రా అండ్ మహీంద్రా, ఐటీసీ, సన్ఫార్మా, టైటాన్ షేర్లు రాణించాయి. రిలయన్స్, కోటక్ మహీంద్రా బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, జేఎస్డబ్ల్యూ స్టీల్, టాటా స్టీల్ షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ రకం బ్యారెల్ చమురు ధర 85.47, బంగారం ఔన్సు ధర 2370 డాలర్ల వద్ద ట్రేడవుతున్నాయి.



## బిఎస్6 ఓబిడి 2 శ్రేణిపై మైలేజ్ గ్యారంటీని ఆవిష్కరించిన మహీంద్రా



పుణె: మహీంద్రా గ్రూప్లో భాగమైన మహీంద్రా ట్రక్ అండ్ బస్ డివిజన్ (ఎంటీబీడీ) కమర్షియల్ వాహన విభాగంలో అగ్రగామిగా కొనసాగుతూ, తమ మొత్తం బిఎస్6 ఓబిడి 2 శ్రేణి వాహనాలపై కస్టమర్లకు ప్రయోజనం చేకూర్చే విప్లవాత్మకమైన ప్రతిపాదనను ప్రకటించింది. పెరుగుతున్న ఇంధన ధరలు, నియంత్రణపరమైన ప్రమాణాలతో ఎదురవుతున్న సవాళ్లను అధిగమించడంలో తోడ్పడేందుకు పరిశ్రమలోనే తొలిసారిగా 'మరింత మైలేజీ పొందండి లేదా ట్రక్కును వాపసు చేయండి' అనే ప్రతిపాదనను ప్రవేశపెట్టింది. బిఎస్6 ఓబిడి 2 శ్రేణిలో హెచ్సీవీ, ఐసీవీ మరియు ఎల్సీవీ ట్రక్కులకు సంబంధించి బ్లేజో ఎక్స్, ఫ్యూరియో, ఆప్టిమో, జయో ఉన్నాయి. "ట్రక్కుల శ్రేణివ్యాప్తంగా 'గెట్ మోర్ మైలేజ్ ఆర్ గివ్ ది ట్రక్ బ్యాక్' గ్యారంటీ అనేది ఒక కీలకమైన ప్రతిపాదన. మా అత్యుత్తమ హై-టెక్ అనుభవాన్ని, సెగ్మెంట్పైన మరియు ఎప్పటికప్పుడు మారుతున్న కస్టమర్ల అవసరాలపైనా మాకున్న అపార అవగాహనను ఇది ప్రతిబింబిస్తుంది. విస్తృతంగా నిర్వహించిన ఫ్లూయిడ్ ఎఫీషియెన్సీ టెస్టింగ్ దన్నుతో ప్రకటించిన ఈ మైలేజీ గ్యారంటీ ప్రోగ్రాం అనేది కస్టమర్లను సంతృప్తిపర్చడంలోనూ, నిర్వహణ సామర్థ్యాలను మెరుగుపర్చడంలోనూ మాకున్న ఎనలేని నిబద్ధతకు నిదర్శనంగా నిలవగలదు. ఇలాంటి కార్యక్రమాలతో కస్టమర్ల మనసులను గెల్చుకుని, భారతదేశపు అగ్రగామి కమర్షియల్ సంస్థల్లో ఒకటిగా మహీంద్రా మరింతగా ఎదగగలదు" అని మహీంద్రా అండ్ మహీంద్రా లిమిటెడ్ ప్రెసిడెంట్ (ట్రక్స్, బసెస్, సీఈ, ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ బిజినెసెస్), మహీంద్రా గ్రూప్ ఎగ్జిక్యూటివ్ బోర్డు సభ్యుడు వినోద్ సహాయ్ తెలిపారు.

## జట్టు కట్టిన వీ బిజినెస్, పేయూ

అనువైన డిజిటల్ పేమెంట్ సొల్యూషన్స్ అందించడం ద్వారా భారత ఎంఎస్ఎంఈల డిజిటల్ ప్రస్థానాన్ని వేగవంతం చేసేందుకు టెలికం దిగ్గజం వీ లో ఎంటర్ప్రైజ్ విభాగమైన వీ బిజినెస్ మరియు దేశీయంగా దిగ్గజ డిజిటల్ ఆర్థిక సేవల సంస్థల్లో ఒకటైన పేయూ వ్యూహాత్మక భాగస్వామ్యం కుదుర్చుకున్నాయి. ఎంఎస్ఎంఈల పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా సమగ్రమైన సర్వీసులు అందించేందుకు ఇది ఉపయోగపడుతుంది. వినూత్నమైన పేమెంట్ సొల్యూషన్స్, అనువైన ఆఫర్స్ ఇంజిన్, బై-నౌ-పే-లేటర్ ఆప్షన్లు, వాట్సాప్తో నిరాటంకంగా అనుసంధానం మొదలైనవన్నీ కూడా భారత ఎంఎస్ఎంఈల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించబడ్డాయి. ఎంఎస్ఎంఈల కోసం ఉద్దేశించిన ప్రత్యేక ప్రోగ్రాం రెడీఫర్నెక్స్ట్ ద్వారా ఎంఎస్ఎంఈల కోసం ప్రత్యేకంగా రూపొందించిన విస్తృత డిజిటల్ సాధనాలను విశిష్ట ధరలకి వీ బిజినెస్ అందిస్తోంది. ఎంఎస్ఎంఈలు తమ డిజిటల్ వర్క్ఫ్లోస్ను, వ్యాపారాన్ని, కస్టమర్లతో లావాదేవీలను సమర్ధమంతంగా నిర్వహించుకునేందుకు వీలు కల్పించే లొకేషన్ ట్రాకింగ్, గూగుల్ వర్క్స్పేస్, పర్సనల్ క్లౌడ్ స్టోరేజ్, మొబైల్ సెక్యూరిటీ సొల్యూషన్స్ మొదలైనవి వీటిలో ఉన్నాయి. "భారత్లోని చిన్న, మధ్య తరహా వ్యాపారాలు డిజిటల్ వైపు మళ్లేందుకు తోడ్పడటంపై మాకు గల నిబద్ధతకు పేయూతో భాగస్వామ్యం నిదర్శనంగా నిలవగలదు" అని వొడాఫోన్ ఐడియా చీఫ్ ఎంటర్ప్రైజ్ బిజినెస్ ఆఫీసర్ అరవింద్ నెవాతియా తెలిపారు. "వ్యాపారాల్లో క్షేత్రస్థాయిలో పరివర్తన తెచ్చే శక్తి, డిజిటల్ ఆవిష్కరణలకు ఉందని పేయూ విశ్వసిస్తుంది. భారతీయ ఎంఎస్ఎంఈల డిజిటల్ పరివర్తనకు తోడ్పడాలన్న మా నిబద్ధతను, వీ బిజినెస్తో భాగస్వామ్యం సూచిస్తుంది" అని పేయూ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అనిర్బన్ ముఖర్జీ తెలిపారు.

## దేశంలో అతిపెద్ద వాలెట్ ప్లేయర్గా మొబిక్విక



గురుగ్రామ్ : భారతదేశపు అతిపెద్ద డిజిటల్ ఆర్థిక ఉత్పత్తులు సేవల ప్లాట్ఫామ్లలో ఒకటైన మొబిక్విక్ (వన్ మొబిక్విక్ సిస్టమ్స్ లిమిటెడ్) 2024 ఏప్రిల్, మే నెలల్లో అత్యధిక సంఖ్యలో పీపీఐ వాలెట్ లావాదేవీలను నమోదు చేయడం ద్వారా గణనీయ మైలురాయిని సాధించింది.భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్బీఐ) ప్రచురించిన డేటా ప్రకారం, వస్తువులుసేవల కొనుగోలుకు సంబంధించి అదే విధంగా నిధుల బదిలీల కోసం పీపీఐ వాలెట్ ద్వారా చేసే ఆర్థిక లావాదేవీలలో మొబిక్విక్ తన మా ర్కెట్ వాటాను పొందింది. విలువ ప్రకారం కంపెనీ మార్కెట్ వాటా మార్చి 2024లో 11% నుండి ఏప్రిల్లో 20%కి మరియు మేలో 23%కి పెరిగింది. మొబిక్విక్ కొత్త ఉత్పత్తి, పాకెట్ యూపీఐ మొబిక్విక్ తన పరిధిని విస్తరించడంలో వినియోగదారులకు చెల్లింపులను సులభతరం చేయడంలో ముఖ్యమైన పాత్ర పోషించింది. పాకెట్ యూపీఐ వినియోగదా రులకు వారి బ్యాంక్ ఖాతాను లింక్ చేయకుండానే యూపీఐ నెట్వర్క్ లో వారి వాలెట్ల ద్వారా తక్షణ చెల్లిం పులు చేయడానికి తిరుగులేని మార్గాన్ని అందిస్తుంది. వినియోగదారులు తమ ఆర్థిక వ్యవహారాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు తోడ్పడుతుంది.అంతేగాకుండా, టైర్ %××% మరియు టైర్ %×××% నగరాల్లో ప్లాట్ఫామ్ను విస్తృతంగా స్వీకరించడం ఈ వృద్ధికి కారణమని కంపెనీ పేర్కొంది. వినియోగదారు-స్నేహపూర్వక యాప్ మరియు లావాదేవీ భద్రతా చర్యలు అటు వినియోగదారులకు, ఇటు వ్యాపారులకు సహాయం చేయడానికి వీలుగా రూపొందించబడ్డాయి.ఈ మైలురాయిని సాధించడంపై మొబిక్విక్ సహ వ్యవస్థాపకురాలు, సీఎఫ్ఓ ఉపాసన టకు మాట్లాడుతూ, "పీపీఐ వాలెట్ మార్కెట్ వాటాలో కంపెనీ వృద్ధి అనేది వినూత్న, సురక్షిత వినియోగదారు-కేంద్రీకృత ఆర్థిక ఉత్పత్తులను మార్కెట్లోకి తీసుకురావడంపై మా దృష్టికి నిదర్శనం. సాంకేతికతతో నడిచే ఈ పరిష్కారాల ద్వారా ఆర్థిక చేకూర్పు అనే మా లక్ష్యానికి మేం కట్టుబడి ఉన్నాం" అని అన్నారు. మార్కెట్ వాటా గురించి వివరిస్తూ, "మొబిక్విక్ ఫాస్ట్ ట్యాగ్ జారీ చేసే వ్యాపారంలో లేదు. ఫాస్ట్ ట్యాగ్ సంబంధిత లావాదేవీ విలువను మినహాయించిన తర్వాత, మే 2024లో పీపీఐ వాలెట్ లావాదేవీల విలువ ప్రకా రం మొబిక్విక్ 48% మార్కెట్ వాటాను కలిగి ఉంది " అని ఆమె అన్నారు.

# న్యూజిలాండ్ యుక్త వయస్కులు సృజనాత్మక ఆలోచనలు




జూన్లో విడుదల చేసిన ఓఈసిడి ప్రోగ్రామ్ ఫర్ ఇంటర్నేషనల్ స్టూడెంట్ అసెస్మెంట్ వాల్యూమ్ 3 ఫలితాల తాజా ఎడిషన్ ప్రకారం న్యూజిలాండ్లోని టీనేజర్లు ప్రపంచంలోనే అత్యంత సృజనాత్మక ఆలోచనాపరులుగా ఉన్నారు. న్యూజిలాండ్ సృజనాత్మక ఆలోచన కోసం అత్యధిక పనితీరు కనబరుస్తున్న విద్యా వ్యవస్థలలో ఒకటి, 81 దేశాలలో ప్రపంచంలో ఐదవ స్థానంలో ఉంది, ప్రతి విద్యార్థికి సగటున 36 పాయింట్ల స్కోరు ఓఈసిడి సగటు 33 పాయింట్ల కంటే ఎక్కువ. ఎడ్యుకేషన్ న్యూజిలాండ్ మనాపౌ కి టీ ఏవో యాక్టింగ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్, డాక్టర్ లిండా సిసన్స్ మాట్లాడుతూ న్యూజిలాండ్ విద్యార్థులు సృజనాత్మక ఆలోచనకు ప్రపంచవ్యాప్తంగా నిలబడటం చూసి తాను సంతోషిస్తున్నాను. "న్యూజిలాండ్ తరగతి గదులు అభ్యాసానికి ఆచరణాత్మకమైన విధానాన్ని అవలంబిస్తాయి, ఇది విద్యార్థులు వారి ఆలోచనలను వ్యక్తీకరించడానికి మరియు విమర్శనాత్మకంగా మరియు సహకారంతో ఆలోచించడానికి ప్రోత్సహిస్తుంది. "సృజనాత్మక ఆలోచన అనేది కళలు, ఇంజనీరింగ్, సాంకేతికత మరియు బయోమెడిసిన్ నుండి మౌలిక సదుపాయాలు మరియు గణిత శాస్త్రాల వరకు విస్తృత శ్రేణి తృతీయ మరియు కెరీర్ రంగాల యొక్క అవుట్పుట్లను సుసంపన్నం చేస్తుంది. "తాజా పిసా పరీక్షలలో ఈ విధానాన్ని ఆమోదించినందుకు మేము సంతోషిస్తున్నాము" అని డాక్టర్ సిసన్స్ చెప్పారు. పిసా 2022 క్రియేటివ్ థింకింగ్ డేటా విద్యార్థులను వివిధ సందర్భాలలో పెట్టె వెలుపల ఆలోచించేలా విద్యా వ్యవస్థలు ఎంత బాగా సిద్ధం చేస్తున్నాయో అంతర్దృష్టులను అందిస్తుంది. పిసా పరీక్ష విద్యార్థుల సృజనాత్మకతను ప్రదర్శించే సామర్థ్యాన్ని, ప్రత్యేకంగా అసలు మరియు విభిన్నమైన ఆలోచనలతో ముందుకు రావడానికి వారి సామర్థ్యాన్ని అంచనా వేయడం ఇదే మొదటిసారి. పాల్గొనే ఓఈసిడి దేశాల్లోని 60-70 శాతం మంది విద్యార్థులు తమ ఉపాధ్యాయులు తమ సృజనాత్మకతకు విలువనిస్తారని, అసలైన సమాధానాలతో ముందుకు రావడానికి వారిని ప్రోత్సహిస్తున్నారని మరియు పాఠశాలలో తమ ఆలోచనలను వ్యక్తం చేయడానికి వారికి అవకాశం కల్పించారని నివేదించారు.

# హైదరాబాద్లో విస్తరిస్తున్న క్లౌడ్ నైన్

హైదరాబాద్ : మాతాశిశు సంరక్షణ కోసం దేశంలో ఉన్న ప్రీమియం జనన కేంద్రాల్లో ఒకటైన క్లౌడ్ నైన్ తన మూడో ఆసుపత్రిని హైదరాబాద్ కొంపల్లిలో ప్రారంభించినట్లు ప్రకటించింది. గత ఏడాది బంజారాహిల్స్, హైటెక్ సిటీ యూనిట్లను సొంతం చేసుకున్న ఈ బృందం.. హైదరాబాద్ ప్రాంతంలో మూడో డెడికేటెడ్ బొటిక్ ఉమెన్ అండ్ చైల్డ్ కేర్ సెంటర్ గా అవతరించింది. గైనకాలజీ, పీడియాట్రిక్స్, ఫెర్టిలిటీ రంగాల్లో ప్రత్యేకత కలిగిన క్లౌడ్ నైన్కు చెందిన సీనియర్ ప్రముఖులు, యాజమాన్య బృందాలు, వైద్యులతో కలిసి ఆస్పత్రి వ్యవస్థాపకుడు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.కిశోర్ కుమార్ ఈ యూనిట్ను ప్రారంభించారు. క్లౌడ్ నౌన్ ఆస్పత్రికి గుర్ గావ్, నోయిడా, న్యూఢిల్లీ, చండీగఢ్, పంచకుల, ముంబై, పుణె, చెన్నై, ఫరీదాబాద్, లూథియానా, హైదరాబాద్ లాంటి 12 నగరాల్లో మొత్తం 34 ఆస్పత్రుల నెట్వర్క్ ఉంది. దీని ప్రధాన కేంద్రం బెంగళూరు. కొంపల్లిలో క్లౌడ్ నైన్ ఆస్పత్రి ప్రారంభోత్సవం సందర్భంగా చీఫ్



ఆపరేటింగ్ ఆఫీసర్ నితిన్ నాగ్ మాట్లాడుతూ, "క్లౌడ్ నైన్లో ప్రసవం అనేది ఒక వేడుకలా, ఉత్తేజకరమైన అనుభవంలా ఉండాలని మేం నమ్ముతున్నాము. కొంపల్లిలో కొత్త ఆస్పత్రితో హైదరాబాద్ నగరంలోకి మా విస్తరణ.. మా నెట్వర్కును మరింత పెంచుకోవడానికి, నాణ్యమైన మాతాశిశు సంరక్షణను దేశవ్యాప్తంగా అన్ని ప్రాంతాలకూ అందుబాటులోకి తీసుకురావడానికి మాకున్న నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. కొంపల్లి, బంజారాహిల్స్, హైటెక్ సిటీలో మూడు ఆస్పత్రులు పూర్తిస్థాయిలో పనిచేస్తున్నాయి. రాబోయే నెలల్లో మరిన్ని ఆస్పత్రులను ప్రారంభించడం ద్వారా ఈ మార్కెట్లో మా ఉనికిని మరింత పెంచుకోవాలని యోచిస్తున్నాం" అని తెలిపారు.దీని గురించి నితిన్ నాగ్ మరింత వివరిస్తూ.. "ప్రతి తల్లీ చాలా ఆహ్లాదకరమైన ప్రసవ అనుభవాన్ని పొందాలన్నదే మా లక్ష్యం. అందువల్ల మేం మా వద్దకు వచ్చే కస్టమర్లు ఏం చెబుతున్నారో వింటాం. అలాగే, ప్రసవ ప్రయాణంలోని అన్ని దశల్లో వారి అవసరాలను తీర్చేందుకు ప్రయత్నం చేస్తుంటాం. వాళ్ల అంచనాలను మించి ఒకేచోట అన్నిరకాల సేవలు అందించేందుకు అవసరమైన ఆదర్శవంతమైన సదుపాయాలు కల్పించాం. మా కస్టమర్లు మాతృత్వదశలోకి ప్రవేశించినప్పుడు.. ఈ అద్భుతమైన క్షణం ద్వారా వారిని సంపూర్ణంగా పోషించడానికి మేం ఇష్టపడతాము" అని చెప్పారు.

# వెరండా రేస్తో జతకట్టిన పియర్సన్




హైదరాబాద్ : ప్రపంచంలోని ప్రముఖ లెర్నింగ్ కంపెనీ అయిన పియర్సన్ సమగ్రమైన మరియు హైబ్రిడ్ను పరిచయం చేయడానికి వెరాండా లెర్నింగ్ ఎంటర్ప్రైజ్ మరియు టెస్ట్ ప్రిపరేషన్లో ప్రసిద్ధి చెందిన వెరాండా రేస్తో తన వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మెరుగుపరుస్తుంది. భారతదేశంలో బ్యాంక్ ప్రొబేషనరీ ఆఫీసర్స్ పరీక్ష కోసం పరీక్ష తయారీ కంటెంట్. భారతదేశంలో ఏటా 3 మిలియన్ల మంది విద్యార్థులు బ్యాంక్ పిఓ పరీక్షలకు సిద్ధమవుతారని అంచనా. ఈ సమగ్ర పరీక్ష తయారీ సిరీస్, 8 పుస్తకాలు మరియు డిజిటల్ అసెస్మెంట్లతో సహా, ఐబిపిఎస్ మరియు ఎస్బిఐ నిర్వహించే ప్రొబేషనరీ ఆఫీసర్స్ మరియు క్లర్క్ ప్రవేశ పరీక్షలను దగ్గరగా అనుకరించే మాక్ పేపర్లతో రూపొందించబడింది. పియర్సన్ ఇండియా కంట్రీ హెడ్ వినయ్ కుమార్ స్వామి మాట్లాడుతూ, "బ్యాంక్ పిఓ పరీక్షల విభాగంలోకి ప్రవేశించడం ద్వారా ఇప్పటికే నీట్, ఐఐటి, జెఈఈ, యుజిసి , యుపిఎస్సి కలిగి ఉన్న మా ప్రఖ్యాత టెస్ట్ ప్రిపరేషన్ పోర్ట్ఫోలియోను విస్తరించడం పట్ల మేము సంతోషిస్తున్నాము. పరీక్ష సన్నాహక ప్రదేశంలో విశ్వసనీయ బ్రాండ్గా, ఈ అధిక-స్థాయి పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే విద్యార్థులకు మద్దతుగా ఉత్తమ రచయితలతో సహకరించడం మరియు నాణ్యమైన కంటెంట్ మరియు మూల్యాంకనాలను అందించడం పట్ల మేము గర్విస్తున్నాము. వెరండా రేస్ తో భాగస్వామ్యం చేయడం వలన మా విద్యార్థులకు మరింత బలమైన మద్దతును అందించడం ద్వారా మా ఆఫర్లను మరింత బలోపేతం చేయడానికి మరియు వైవిధ్యపరచడానికి మాకు వీలు కల్పిస్తుంది అన్నారు. రోజువారీ కరెంట్ అఫైర్స్, సెక్షనల్ టెస్టు, పూర్తి-నిడివి మాక్ టెస్టు, పరిష్కరించబడిన మునుపటి సంవత్సరం ప్రశ్న పత్రాలు మరియు స్వీయ-తయారీ కోసం ఆన్లైన్ మాక్ టెస్టు %ఞ% క్విజ్లతో ఇ-లైబ్రరీకి యాక్సెస్ వంటి ఫీచర్లతో టెస్ట్ ప్రిపరేషన్ సిరీస్ వస్తుందని తెలిపారు.

# పీఎన్బీ మెట్ లైఫ్‌చీఫ్ ఆపరేషన్స్ ఆఫీసర్గా మహేంద్ర మునోత్

భారత్లోని ప్రముఖ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీల్లో ఒకటైన పీఎన్బీ మెట్లైఫ్, మహేంద్ర మునోత్ను చీఫ్ ఆపరేషన్స్ ఆఫీసర్ (సీఓఓ)గా నియమించినట్లు ప్రకటించింది. కస్టమర్లతో మా టచ్పాయింట్లు అన్నింటిలోనూ నిరంతర మెరుగుదల కోసం స్థిరమైన నిర్వహణకు ఆయన నాయకత్వం వహించనున్నారు. లైఫ్ ఇన్సూరెన్స్ పరిశ్రమలో రెండు దశాబ్దాలకు పైగా ఉన్న విస్తృతమైన అనుభవాన్ని మహేంద్ర తన బాధ్యతలకు జోడించనున్నారు. 2015లో పీఎన్బీ మెట్లైఫ్లో చేరినప్పటి నుంచి, ఆయన టెక్నికల్ ఆపరేషన్స్ డైరెక్టర్తో సహా వివిధ నాయకత్వ బాధ్యతల్లో సేవలందించారు. "మహేంద్రను పీఎన్బీ మెట్లైఫ్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్గా స్వాగతిస్తున్నందుకు మేము చాలా సంతోషిస్తున్నాము" అని పీఎన్బీ మెట్లైఫ్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ సమీర్ బన్సాల్ పేర్కొన్నారు. "అతని నిరూపితమైన నాయకత్వం, పరిశ్రమకు సంబంధించిన పరిజ్ఞానం, ఇంకా సమర్థత పట్ల నిబద్ధత అనేవి కస్టమర్లకు అసమానమైన విలువను అందించాలన్న మా విజన్తో సజావుగా సరితూగుతాయి. అతని నియామకం మా నిర్వహణ సామర్థ్యాలను మరింత బలోపేతం చేస్తుంది, అలాగే నిలకడైన వృద్ధికి దారితీస్తుంది" అని వ్యాఖ్యానించారు. మహేంద్ర మాట్లాడుతూ, "పీఎన్బీ మెట్లైఫ్ ఆపరేషన్స్ టీమ్కు నాయకత్వం వహించడాన్ని నేను గౌరవంగా భావిస్తున్నాను. సామర్థ్యాన్ని, కస్టమర్ కేంద్రీకృత విధానాన్ని మెరుగుపరచడానికి, అలాగే మా విలువైన కస్టమర్లకు సజావుగా సేవలందించేందుకు మా టీమ్తో కలిసి పనిచేయడానికి నేను కట్టుబడి ఉన్నాను" అని చెప్పారు.



# 5 ఫర్ 1 స్టాక్ విభజన కు ఫిలాటెక్స్ ఫ్యాషన్స్ ఓకే

హైదరాబాద్ : హైదరాబాద్కు చెందిన ప్రముఖ సాక్స్, కాటన్ ఉత్పత్తుల తయారీ కంపెనీ ఫిలాటెక్స్ ఫ్యాషన్స్ లిమిటెడ్ డైరెక్టర్ల బోర్డు తన స్టాక్లను 5:1 నిష్పత్తిలో (ఐదింటికి ఒకటి) చొప్పున విభజించేందుకు అంగీకరించింది. క్యాపిటల్ మార్కెట్లో లిక్విడిటీని పెంచుకుని, షేర్ హోల్డర్ల పరిధిని విస్తరించేందుకు ఇలా చేస్తోంది. కంపెనీ డైరెక్టర్ల బోర్డు 2024 జూన్ 7న సమావేశమైంది. ఆ రోజు ప్రస్తుతం రూ.5 ముఖవిలువగా ఉన్న ఒక్కో ఈక్విటీ షేరును రూ.1 ముఖ విలువ కలిగిన ఫుల్లీ పెయిడప్ 5 ఈక్విటీ షేర్లుగా విభజించేందుకు అనుమతించింది. అసాధారణ సర్వసభ్య సమావేశం (ఈజీఎం)లో షేర్ హోల్డర్లు ఈ సబ్-డివిజన్ తీర్మానాన్ని అంగీకరించిన తర్వాత, ఈక్విటీ షేర్ల సబ్ డివిజన్ కోసం రికార్డు తేదీని ప్రకటిస్తారు. సబ్ డివిజన్ తర్వాత, కంపెనీ షేర్ క్యాపిటల్ రూ.833.40 కోట్లుగా నిలుస్తుంది. దాన్ని మొత్తం ఒక్కోటి రూ.1 ముఖ విలువ కలిగిన 8,33,40,72,725 ఈక్విటీ షేర్లుగా విభజిస్తారు. కంపెనీ ఆథరైజ్డ్ షేర్ క్యాపిటల్ రూ. 850 కోట్లు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కంపెనీ ఈజీఎంను 2024 జూలై 15 సోమవారం ఉదయం 11 గంటలకు నిర్వహిస్తారు. దీన్ని వీడియో కాన్ఫరెన్సింగ్ లేదా ఇతర ఆడియో విజువల్ మార్గాలు (ఓఏవీఎం) ద్వారా నిర్వహిస్తారు.

## హైదరాబాద్లో రివర్సల్ ప్రోగ్రామ్




హైదరాబాద్ - భారతదేశంలోని హైదరాబాద్లో ఉన్న ప్రముఖ ఆరోగ్య సంరక్షణ ప్రదాత గ్లోబల్ టెలి క్లినిక్స్ , భారతదేశపు మొట్టమొదటి డయాబెటిస్ రివర్సల్ ప్రోగ్రామ్ను ప్రారంభించినట్లు ప్రకటించింది. నానోహెల్త్ యొక్క అస్యూరెన్స్ - డీసీజ్ మేనేజ్మెంట్ ప్లాట్ఫారమ్ భాగస్వామ్యంతో అమెరికన్ కాలేజ్ ఆఫ్ లైఫ్స్టైల్ మెడిసిన్ నుండి బోర్డ్ సర్టిఫైడ్ నిపుణులు ఈ వినూత్న చొరవను అందించారు. లాంచ్ ఈవెంట్లో, గ్లోబల్ టెలి క్లినిక్ల సిఈఓ డాక్టర్ మూర్తి గోకుల, సాక్ష్యం-ఆధారిత జీవనశైలి వైద్య విధానాల ఆధారంగా వారి రాబోయే యాంటీ ఏజింగ్ సొల్యూషన్స్ను ఆవిష్కరించారు. నానోహెల్త్ సహకారంతో సాక్ష్యం-ఆధారిత ఔషధం మరియు అత్యాధునిక సాంకేతికత కలయిక ద్వారా శారీరక, మానసిక మరియు సామాజిక శ్రేయస్సును పెంపొందించడంలో జిటిసి యొక్క లక్ష్యం లోతుగా పాతుకుపోయిందని ఆయన చెప్పారు.

## ఏసీ వినియోగంతో విద్యుత్ బిల్లులలో భారీ పెరుగుదల



గోద్రెజ్ బోయ్స్ వ్యాపార విభాగం, గోద్రెజ్ అప్లయెన్సెస్, భారతీయ గృహాలలో ఏసీ వినియోగ విధానాలు, విద్యుత్ బిల్లులు మరియు నిర్వహణ పద్ధతులు అనుసరించబడటాన్ని అధ్యయనం చేసే ట్వంటీపై ఇండియా భాగస్వామ్యంతో నిర్వహించిన వినియోగదారుల సర్వే ఆధారంగా 'భారత గృహాలలో ఏసీ వినియోగం'పై ఆసక్తికరమైన అంశాలను వెల్లడించింది. 50% కంటే ఎక్కువ మంది స్పందనదారులు ఈ వేసవిలో తమ ఏసీ వినియోగం కొన్ని సంవత్సరాల క్రితంతో పోలిస్తే రెండింతలు (లేదా అంతకంటే ఎక్కువ) పెరిగిందని వెల్లడించారు, అయితే దాదాపు 90% మంది ఏసీ వినియోగం కనీసం 1.5 రెట్లు ఎక్కువగా ఉందని అంగీకరించారు. దాదాపు మూడింట రెండొంతుల మంది తమ ఇంటిలో ఏర్పాటు చేసుకున్న ఏసీల సంఖ్య గత రెండేళ్లలో పెరిగినట్లు పేర్కొన్నారు. 90% మంది తమ విద్యుత్ బిల్లులు గత కొన్ని సంవత్సరాలుగా వేసవి అత్యధిక వేడి తో ఉన్నందున వేగంగా పెరుగుతున్నాయని పేర్కొన్నారు. 52% మంది వేసవిలో విద్యుత్ బిల్లు తమ సగటు విద్యుత్ బిల్లుకు దాదాపు రెట్టింపు అని చెప్పారు. దేశంలోని వివిధ ప్రాంతాలలో వేసవి ఉష్ణోగ్రతలు మరియు వేడిగాలులు గణనీయంగా పెరగడం యొక్క ప్రత్యక్ష పరిణామంగా ఈ గణాంకాలు ఉన్నాయి. గోద్రెజ్ బోయ్స్ భాగమైన గోద్రెజ్ అప్లయెన్సెస్ బిజినెస్ హెడ్ మరియు ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ కమల్ నంది మాట్లాడుతూ , "గత వేసవితో పోలిస్తే ఈ సంవత్సరం భారతదేశంలో ఏసీ పరిశ్రమ మొత్తం 1.5 రెట్లు పెరిగింది. మేము దాదాపు 2%శ% వృద్ధిని స్వయంగా చూశాము. ఉపకరణాల పరిశ్రమకు ఇది శుభవార్త అయినప్పటికీ, పర్యావరణం, రాబోయే కాలంలో విద్యుత్ డిమాండ్లు మరియు గృహ ఖర్చులపై ప్రభావం వంటి వాటి గురించి మనం ఆలోచించాలి. 3-స్టార్ ఏసీతో పోలిస్తే ఫైవ్ స్టార్ 1.5 టిఆర్ ఏసీ 25% వరకు శక్తిని ఆదా చేస్తుంది కాబట్టి, తక్కువ విద్యుత్ వినియోగానికి అధిక స్టార్-రేటెడ్ ఏసీలను స్వీకరించాల్సిన తక్షణ అవసరాన్ని ఈ సర్వే నొక్కి చెబుతుంది. గోద్రెజ్ అప్లయెన్సెస్ భారతదేశంలో అధిక నాణ్యత గల శీతలీకరణ పరిష్కారాల కోసం పెరుగుతున్న డిమాండ్ను తీర్చడానికి కట్టుబడి ఉంది, అయితే అదే సమయంలో పర్యావరణ అనుకూలమైన స్థిరమైన పద్ధతిలో దీనిని అందించాల్సిన అవసరాన్ని కూడా గుర్తిస్తుంది" అని అన్నారు.

## ఎకోఫీ, మహీంద్రా లాస్ట్ మైల్ మొబిలిటీ లిమిటెడ్ భాగస్వామ్యం




ముంబై : ఎవర్సోర్స్ క్యాపిటల్ మద్దతుతో భారతదేశ హరిత పరివర్తనకు ఆర్థిక సహాయం చేయడానికి కట్టుబడి ఉన్న భారతదేశ గ్రీన్-ఓన్లీ ఎన్బీఎఫ్ సి అయిన ఎకోఫి ఈ రోజు మహీంద్రా %ఞ% మహీంద్రా లిమిటెడ్ అనుబంధ సంస్థ అయిన మహీంద్రా లాస్ట్ మైల్ మొబిలిటీ లిమిటెడ్ తో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ప్రకటించింది. ఈ భాగస్వామ్యం భారతదేశంలో ఎలక్ట్రిక్ త్రిచక్ర వాహనాల స్వీకరణను పెంచుతుందని భావిస్తున్నారు. మహీంద్రా లాస్ట్ మైల్ మొబిలిటీ లిమిటెడ్ భారతదేశ నం.1లి ఎలక్ట్రిక్ త్రీ-వీలర్ తయారీ సంస్థ. ఇది విస్తృత శ్రేణి ఎలక్ట్రిక్ త్రి చక్ర వాహనాలను అందిస్తుంది. ఎకోఫి వినూత్న ఫైనాన్సింగ్ సొ ల్యూషన్స్ తో ఎలక్ట్రిక్ వాహనాల తయారీలో మహీంద్రా నైపుణ్యా న్ని కలపడం ద్వారా పెరుగుతున్న ఈవీ త్రి చక్ర వాహనాల డిమాండ్కు ప్రోత్సాహాన్ని అందించడం ఈ భాగస్వామ్యం లక్ష్యం. ఈ సందర్భంగా ఎకోఫీ సహ వ్యవస్థాపకులు, ఎండీ, సీఈఓ రాజశ్రీ నంబియార్ మాట్లాడుతూ, "మహీంద్రా లాస్ట్ మైల్ మొబిలిటీ లిమిటెడ్ తో ఈ భాగస్వామ్యం సుస్థిర రవాణా పరిష్కారాలను ప్రోత్సహించే మా లక్ష్యంతో సంపూర్ణంగా మిళితమైంది. కలిసికట్టుగా మేం ఎలక్ట్రిక్ త్రి చక్ర వాహనాల స్వీకరణను వేగవంతం చేస్తాం. 2030 నాటికి 30% ఈవీ వ్యాప్తిని సాధించాలనే భారతదేశ లక్ష్యానికి ఇది నేరుగా సహకరిస్తుంది. ఈ భాగస్వామ్యం రెండు కంపెనీలకు గణనీయమైన ప్రయోజనాలను అందిస్తుంది. ఎకోఫీ ఇప్పుడు పరిశ్రమ డిమాండ్లో 85% అందిస్తుంది మరియు ఇప్పటికే ఫైనాన్సింగ్, లీజింగ్, సబ్స్క్రిప్షన్ మోడల్లను అందిస్తోంది" అని అన్నారు. ఎంఎల్ఎంఎంఎల్ ఎండీ, సీఈఓ శ్రీమతి సుమన్ మిశ్రా మాట్లాడుతూ, "భారతదేశంలో ఎలక్ట్రిక్ త్రి చక్ర వాహనాల స్వీకరణను వేగవంతం చేయడంలో మా భాగస్వామ్యం గణనీయమైన పురోగతిని సూచిస్తుంది. ఈ ఒప్పందం మా కొనుగోలుదారులకు తగిన ఆర్థిక పరిష్కారాలను అందించడంలో సహాయపడుతుంది. వారి సూక్ష్మ-వ్యవ స్థాపక ప్రయాణానికి వారిని చేరువ చేస్తుంది. ఎకోఫీతో కలిసి మేం గ్రీన్ మొబిలిటీని తీసుకురావడానికి, అంద రికీ అందుబాటులో ఉండేలా చేయడానికి కట్టుబడి ఉన్నాం" అని అన్నారు.

# మూడో వార్షికోత్సవంలోకి షాప్సీ

బెంగళూరు - అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న హైపర్-వేల్యూ ప్లాట్ఫాం షాప్సీ తన మూడేళ్ల ప్రస్థానంలో భారత్వ్యాప్తంగా 330 మిలియన్ యాప్ డౌన్లోడ్స్ ఘనతను సాధించిందని తెలియజేయడానికి సంతోషిస్తోంది. గత మూడేళ్లలో 1,300 కేటగిరీల వ్యాప్తంగా అందుబాటు ధరలో ఉత్పత్తులను అందిస్తూ, 19,000 పైచిలుకు పిన్ కోడ్లకు కార్యకలాపాలను విస్తరించి, భారత్లో నగరాలు, పట్టణాలవ్యాప్తంగా 1.4 మిలియన్ల (ఫ్లిప్కార్ట్ సహా) విక్రేతలకు తోడ్పాటు అందిస్తూ, హైపర్వేల్యూ ఆన్లైన్ షాపింగ్ అనుభూతి మరింత మెరుగ్గా ఉండేందుకు షాప్సీ కృషి చేస్తోంది. "ఉత్తరప్రదేశ్లోని మీరట్ కేంద్రంగా పనిచేసే రైస్లాబ్స్ బ్రాండ్ పురుషులు మరియు మహిళలకు క్యాజువల్, ఫార్మల్ దుస్తుల తయారీ, విక్రయాల కార్యకలాపాలను నిర్వహిస్తోంది. 2022లో మేము మా ఇంటి వద్ద నుంచే షాప్సీలో చిన్న స్థాయిలో వ్యాపారాన్ని ప్రారంభించాం. స్వల్పకాలంలోనే మేము మా వ్యాపారాన్ని గణనీయంగా పెంచుకునేందుకు షాప్సీతో మాకు అవకాశం లభించింది. నేను 13 ఏళ్లకు పైగా చేస్తున్న ఉద్యోగాన్ని విడిచిపెట్టాను. ఇప్పుడు మా సొంత తయారీ అలాగే ప్యాకింగ్, డిస్పాచింగ్ యూనిట్ను భారీ స్థాయిలో విజయవంతంగా నిర్వహిస్తున్నాం. రైస్లాబ్స్ ఇప్పుడొక విశ్వసనీయమైన, పేరొందిన బ్రాండ్. పురుషులు మరియు మహిళలకు సౌకర్యవంతమైన, నాణ్యమైన దుస్తులను మేము స్వయంగా డిజైన్ చేసి, విక్రయించడంపై మరింతగా దృష్టి పెడుతున్నాం" అని రైస్లాబ్స్ బ్రాండ్ యజమాని సర్ఫరాజ్ తెలిపారు. "ఒక వ్యాపార సంస్థగా మేము ఆన్లైన్పై పెద్దగా దృష్టి పెట్టలేదు. మహిళల దుస్తులకు సంబంధించిన మా వ్యాపారమంతా ఆఫ్లైన్లోనే ఉండేది. అయితే, షాప్సీ మార్కెట్ప్లేస్తో కలిసి పని చేయడం ప్రారంభించాక, కేవలం ఆరు నెలల వ్యవధిలోనే ఆన్లైన్లో భారీ స్పందన వచ్చింది. ఈ ప్రయాణంలో షాప్సీ టీమ్ మాకెంతగానో తోడ్పాటు అందించింది. ఆన్లైన్ అమ్మకాల కారణంగా నిత్యం మా టర్నోవర్ పెరుగుతుండటంతో మా వ్యాపారాన్ని మరింతగా విస్తరించగలిగాం" అని షాప్సీలో విక్రయించే మరో విక్రేత శ్రాష్టి టెక్స్టైల్స్ డైరెక్టర్ సచిన్ చక్రవర్తి తెలిపారు.

# బెంచ్మార్క్ కు రెండు రెట్లు దాటిన పిఎల్ అసెట్ మేనేజ్మెంట్

ముంబై: పిఎల్ అసెట్ మేనేజ్మెంట్ (ప్రభుదాస్ లిల్లాధర్ (గ్రూప్ అసెట్ మేనేజ్మెంట్ విభాగం) గొప్ప వ్యూహం, ఏక్యూయుఏ పిఎంఎస్ , అత్యుత్తమ పనితీరుతో దాని మొదటి వార్షికోత్సవాన్ని పూర్తి చేసుకుంది, భారతదేశం యొక్క అత్యుత్తమ పనితీరు గల ఫ్లెక్సీక్యాప్ %లామీ% వ్యూహాలలో స్థిరంగా ర్యాంక్ పొందింది. ప్రభుదాస్ లిల్లాధర్ గ్రూప్, భారతదేశం యొక్క అత్యంత ప్రసిద్ధ ఆర్థిక సేవల కంపెనీలలో ఒకటి, 80 సంవత్సరాల పెట్టుబడి అనుభవం ఉంది. ఇది ఈ వ్యూహంలో స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ క్వాంటిటేటివ్ మెథడాలజీలతో కలిపి ఉంది. ఈ సహకారం క్వాంట్-బేస్డ్ అసెట్ మేనేజ్మెంట్ పరిశ్రమలో అగ్రగామిగా పిఎల్ స్థానాన్ని పటిష్టం చేసింది మరియు వినియోగదారుల కోసం సంపద ఉత్పత్తిని సమూలంగా మార్చింది. దాని మొదటి సంవత్సరం ఆపరేషన్లో, ఏక్యూయుఏ పిఎంఎస్ అద్భుతమైన 76% రాబడితో దాని బెంచ్మార్క్ బిఎస్ఈ 500 పనితీరును రెట్టింపు చేసింది. ఇదిబిఎస్ఈ 500తో పోలిస్తే 37% ఆల్ఫాకు అనువదిస్తుంది. నిర్వహణలో ఉన్న ఆస్తులు ఒక సంవత్సరంలోపు INR 340లి కోట్లను అధిగమించడం ద్వారా ఈ వ్యూహం పెట్టుబడిదారుల నుండి గణనీయమైన విశ్వాసాన్ని పొందింది. ఈ వ్యూహం విజయంపై క్వాంట్ ఇన్వెస్ట్మెంట్ స్ట్రాటజీస్ సి ఫండ్ మేనేజర్ హెడ్, పిఎల్ అసెట్ మేనేజ్మెంట్ సిద్ధార్థ్ వోరా, "ఐదేళ్లకు పైగా అభివృద్ధి మరియు 7,500 కంటే ఎక్కువ వ్యూహాలను పరీక్షించిన తర్వాత, బిజినెస్ సైకిల్స్‌హోహోలో స్థిరమైన ఆల్ఫాను అందించడం కొరకు మేము ఒక సాధారణ లక్ష్యంతోఏక్యూయుఏ పిఎంఎస్ ని ప్రారంభించాము. మేము మా లక్ష్యాన్ని పూర్తి చేసినందుకు నేను నిజంగా సంతోషంగా ఉన్నాను. మేము ఈ యంత్ర మేధస్సు మరియు మానవ అంతర్ దృష్టి కలయికను "యంత్రంతో మనిషి శక్తి" అని పిలుస్తాము మరియు మా మోడల్ దానిని సంపూర్ణంగా సంగ్రహిస్తుందన్నారు.

## ప్రపంచ అత్యంత కిరాతకుడి కౌగిలిలో మోడీ

ఉక్రెయిన్: రష్యా పర్యటనలో ఉన్న భారత ప్రధాని నరేంద్రమోదీ . ఆ దేశ అధ్యక్షుడు వ్లాదిమిర్‌ను కౌగిలించుకోవడంపై ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్‌స్కీ స్పందించారు. భారత్, రష్యా దేశాధినేతల కౌగిలి తనను తీవ్రంగా నిరాశపర్చిందనే విషయాన్ని ఆయన వారి ప్రస్తావన తేకుండా తన అధికారిక ఎక్స్ ఖాతాలో పరోక్షంగా తెలియజేశారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం సోమవారం మాస్కో చేరుకున్న ప్రధాని మోదీకి రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రత్యేకంగా ఆతిథ్యమిచ్చారు. వీరిద్దరూ ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్న దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. ఈ పరిణామాలపై ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తీవ్రంగా స్పందించారు. పుతిన్‌తో మోదీ భేటీ తమను నిరాశపర్చిందని వెల్లడించారు. ఉక్రెయిన్‌పై సోమవారం రష్యా జరిపిన క్షిపణి దాడిలో 37 మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ముగ్గురు చిన్నారులున్నారు. 13 మంది పిల్లలు సహా 170 మంది గాయపడ్డారు. ఆ వెంటనే మరో చిన్నారుల ఆసుపత్రిపై రష్యా క్షిపణి దాడులతో విరుచుకుపడింది. ఎంతోమంది శిథిలాల కింద సమాధి అయ్యారు. అలాంటి రోజున ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి చెందిన నాయకుడు (మోదీ).. ప్రపంచంలోనే అత్యంత కిరాతక నేరస్థుడిని (పుతిన్) మాస్కోలో ఆలింగనం చేసుకున్నారు. ఇది తీవ్ర నిరాశ కలిగించింది. శాంతి ప్రయత్నాలకు ఇది గట్టి ఎదురుదెబ్బ లాంటిదే అని జెలె న్‌స్కీ పేర్కొన్నారు.
రష్యా దాడికి సంబంధించిన ఫొటోలను షేర్ చేస్తూ జెలెన్‌స్కీఅసంతృప్తి వ్యక్తంచేశారు. కాగా రష్యాలో మోదీ పర్యటన సమయంలోనే ఉక్రెయిన్‌పై మాస్కో క్షిపణుల వర్షం కురిపించింది. ఐదు నగరాలను లక్ష్యంగా చేసుకుని భీకర దాడులు చేసింది. మొత్తం 40 క్షిపణులను ప్రయోగించింది. ఇందులో అనేక అపార్ట్‌మెంట్లు, ప్రభుత్వ భవనాలు, ఆసుపత్రులు కూలిపోయాయి అని జెలె న్‌స్కీ తెలిపారు.
కాగా, రష్యా అధ్యక్షుడితో భేటీ సందర్భంగా ఉక్రెయిన్‌తో యుద్ధం అంశాన్ని ప్రధాని మోదీ ప్రస్తావించినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. దేశాల ప్రాదేశిక సమగ్రత, సార్వభౌమత్వాన్ని భారత్ ఎల్లప్పుడూ గౌరవిస్తుందని, యుద్ధభూమిలో దేనికీ పరిష్కారాలు లభించవని, చర్చలు, దౌత్యమే ముందుకెళ్లే మార్గాలని భేటీలో ప్రధాని మోదీ పుతిన్‌కు సూచనలు చేసినట్లు సమాచారం.



# నేను ఒక్కడినే రాలేదు



● మాస్కోలో ప్రవాస భారతీయులను ప్రధాని ఉద్దేశించి ప్రసంగం ● 140 కోట్ల మంది ప్రేమను మోసుకొచ్చానని, భారతదేశ మట్టివాసన మోసుకొచ్చానని వెల్లడి ● మరోవైపు రష్యా అధ్యక్షుడు పుతిన్‌తోనూ చర్చలు ● 40-50 సంవత్సరాల నుంచి ఉగ్ర క్రూరత్వాన్ని ఎదుర్కొంటున్నామని ఆవేదన ● ఉగ్ర పీచమణిచేవరకు అన్ని దేశాలతో కలసి కట్టుగా పోరాటం చేస్తాం ● రష్యాలో పర్యటిస్తున్న భారత ప్రధాని నరేంద్ర మోడీ

మాస్కో.... భారత ప్రధాని నరేంద్ర మోదీ రష్యా పర్యటనలో భాగంగా మాస్కోలో ప్రవాస భారతీయులను ఉద్దేశించి ప్రసంగించారు. రష్యాకు తాను ఒక్కడినే రాలేదని... 140 కోట్ల మంది భారతీయుల ప్రేమను మోసుకొచ్చానని, భారతదేశ మట్టి వాసనను మోసుకొచ్చానని భావోద్వేగభరితంగా చెప్పారు. ఇటీవలే తాను మూడోసారి ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశానని, ఇక నుంచి మూడు రెట్ల వేగంతో పనిచేయాలని నిర్ణయించుకున్నానని తెలిపారు. భారత్‌ను ఇప్పటికే ఐదో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిపామని, దేశాన్ని ప్రపంచంలోనే మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలపడమే తమ ముందున్న లక్ష్యమని మోదీ ఉద్ఘాటించారు. భారత్ ఇప్పుడు ప్రపంచంలో ప్రముఖ స్థానం పొందిందని, మనం సాధించిన విజయాలను ప్రపంచం గుర్తిస్తోందని వ్యాఖ్యానించారు. మరే దేశానికి సాధ్యం కాని రీతిలో చంద్రయాన్ ప్రయోగాన్ని విజయవంతం చేశామని, డిజిటల్ లావాదేవీల్లో భారత్ ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా ఉందని వివరించారు. భారత్ సాధించిన విజయాలను ప్రపంచం గుర్తిస్తోంది..

ఏ దేశానికి సాధ్యం కానివిధంగా చంద్రయాన్ ప్రయోగం చేశాం. చంద్రుని దక్షిణ ధ్రువంపై అడుగుపెట్టిన తొలి దేశంగా గుర్తింపు పొందాం. డిజిటల్ లావాదేవీల్లో ప్రపంచంలోనే నంబర్వన్గా ఉన్నాం. స్టార్టప్‌లో ప్రపంచంలోనే మూడో స్థానానికి చేరుకున్నాం. 2014లో వందల్లో ఉన్న స్టార్టప్‌లు నేడు లక్షల్లోకి చేరాయి. భారత్ రికార్డు స్థాయిలో పేటెంట్లను సాధిస్తోంది. ప్రపంచంలో అతిపెద్ద ఆరోగ్యబీమా వ్యవస్థ భారత్లో ఉంది. భారత్‌ను ప్రపంచంలో మూడో ఆర్థికవ్యవస్థగా నిలబెడతాను. మన ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలోనే పటిష్ఠమైంది అని వివిధ రంగాల్లో భారత్ సాధిస్తోన్న విజయాలను ప్రస్తావించారు. భారత్ ఘనతను ప్రపంచం గుర్తించకతప్పని పరిస్థితి తెచ్చామని వ్యాఖ్యానించారు. భారత యువతే దేశ నిజమైన ఆస్తి అని, ఆత్మవిశ్వాసం దేశానికి అతిపెద్ద ఆయుధమని అన్నారు. సవాళ్లను సవాల్ చేయడం తన డీఎన్ఏలోనే ఉందన్నారు.

**టీ20 ప్రపంచకప్ విజయ రహస్యం అదే..**

ఇటీవల టీమ్ఇండియా టీ20 వరల్డ్ కప్ గెలిచిన సందర్భాన్ని మీరు ఇక్కడ సెలబ్రేట్ చేసుకొని ఉంటారు.

గెలుపు కోసం వారు పడిన ఆరాటం.. అందుకు సాగించిన ప్రయాణమే వారి విజయం వెనుక ఉన్న అసలు కథ. ఈ రోజుల్లో యువత చివరి క్షణం (చివరి బంతి) వరకు ఓటమిని అంగీకరించడం లేదు. అలా ముందుకుసాగే వారినే విజయం వరిస్తుంది అని రోహిత్ సేనను ప్రధాని కొనియాడారు. అలాగే మన ఇరు దేశాల సంబంధాలు బలోపేతం కావడంతో సినిమాలది కీలక పాత్ర అని చెప్పారు. ఈ సందర్భంగా అలనాటి ప్రముఖ నటులు రాజ్‌కపూర్, మిథున్ చక్రవర్తి ప్రస్తావన తీసుకొచ్చారు. వారి సినిమాలు రష్యాలో ప్రజాదరణ పొందాయని చెప్పారు.

తన రష్యా పర్యటనలో భాగంగా.. ప్రధాని నరేంద్ర మోదీ మంగళవారం రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో సంయుక్త సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన తీవ్రవాదంపై నిప్పులు చెరిగారు. గత 40-50 సంవత్సరాల నుంచి భారతదేశం ఈ క్రూరత్వాన్ని ఎదుర్కొంటోందని అన్నారు. ఉగ్రవాదం అనేది ఎంతో భయంకరమైందని చెప్పారు. అందుకే.. మాస్కోలో గానీ, డాగేస్తాన్‌లో గానీ ఉగ్ర సంఘటనలు జరిగినప్పుడు.. ఆ బాధ ఎంత తీవ్రమైందో తాను అర్థం చేసుకోగలనని పేర్కొన్నారు.

యుద్ధమైనా, ఘర్షణలైనా, ఉగ్రదాడులైనా.. మానవత్వంపై విశ్వాసం ఉన్న ప్రతి ఒక్కరికి ప్రాణనష్టం జరిగినప్పుడు ఎంతో బాధ కలుగుతుందని ప్రధాని మోదీ ఆవేదన వ్యక్తం చేశారు.

ముఖ్యంగా.. అమాయక పిల్లలు చనిపోవడం చూస్తే గుండె తరుక్కుపోతుందని, ఆ బాధ మాటల్లో వర్ణించలేనిదని తెలిపారు. దీనిపై ఇదివరకే మీతో (పుతిన్‌ని ఉద్దేశిస్తూ) చర్చించానని ఆయన గుర్తు చేశారు.

తాను అన్ని రకాల ఉగ్రవాదాన్ని ముక్తకంఠంతో ఖండిస్తున్నానని ప్రధాని మోదీ నొక్కి చెప్పారు. ఇదే సమయంలో ఉక్రెయిన్‌తో యుద్ధం అంశాన్ని తెరమీదకి తీసుకొచ్చారు. ఎలాంటి సమస్యలైనా పరస్పర దాడులతో, యుద్ధంతో పరిష్కరించలేమని.. చర్యలు, దౌత్యమే మార్గాలని సూచించారు.

### ఉక్రెయిన్‌తో యుద్ధంపై మోడీ

ఉక్రెయిన్ యుద్ధంపై ఓపెన్ మైండ్‌తో చర్చించడం సంతోషంగా ఉంది. యుద్ధంపై ఒకరి ఆలోచనలు మరొకరు గౌరవంగా విన్నాం. శాంతి పునరుద్ధరణ కోసం అన్ని విధాల సహకరించేందుకు భారత్ సిద్ధంగా ఉంది. ఇందుకు భారత్ కట్టుబడి ఉందని ప్రపంచానికి హామీ ఇస్తున్నాను అని ప్రధాని మోదీ చెప్పుకొచ్చారు. ఇదే సమయంలో.. గత ఐదేళ్లలో ప్రపంచం ఆహారం, ఇంధనం, ఎరువల సంక్షోభాన్ని ఎదుర్కొంటే.. భారత్-రష్యా స్నేహం, ఇరుదేశాల మధ్య సహకారం వల్ల భారత్‌లోని రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోలేదని అన్నారు. భారత్-రష్యా మధ్య ఇంధన ఒప్పందం.. ప్రపంచ మార్కెట్ స్థిరత్వాన్ని అందించిందని తెలిపారు.

**పుతిన్‌కు కృతజ్ఞతలు.. :** ఉక్రెయిన్-రష్యా యుద్ధం వేళ.. భారత విద్యార్థులు చిక్కుకుపోతే, వారిని కాపాడటంలో పుతిన్ సహకరించారని మోదీ గుర్తుచేశారు. ఈసందర్భంగా ఆయనతో పాటు రష్యా ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. భారత్-రష్యా నమ్మకమైన మిత్రులు. పరస్పర విశ్వాసం, గౌరవం ఆధారంగా ఈ స్నేహం కొనసాగుతోంది. రష్యాలో చలికాలంలో ఉష్ణోగ్రతలు ఎంత మైనస్‌లోకి పడిపోయినా సరే.. మన రెండు దేశాల మధ్య బంధం ఎప్పుడూ ప్లస్‌లోనే ఉంటుంది. అది మన స్నేహాన్ని ఆహ్లాదంగా ఉంచుతుంది. ఇప్పటివరకు నేను ఆరుసార్లు రష్యాలో పర్యటించాను. పుతిన్‌తో 17 సార్లు భేటీ అయ్యాను అని తెలిపారు.

**రష్యాలో కొత్తగా రెండు భారత కాన్సులేట్లు..**

రష్యాతో వాణిజ్య, పర్యటక సంబంధాలను మరింత బలోపేతం చేసుకునే దిశగా ప్రధాని మోదీ కీలక ప్రకటన చేశారు. రష్యాలోని కజాన్, యెకాటెరీన్‌బర్గ్ నగరాల్లో కొత్తగా రెండు భారత కాన్సులేట్లను ప్రారంభించాలని నిర్ణయించినట్లు చెప్పారు. యెకాటెరీన్‌బర్గ్ రష్యాలో నాలుగో అతిపెద్ద నగరం. ముఖ్యమైన ఆర్థిక కేంద్రంగా ఉద్భవించింది. 2018లో రష్యాలో జరిగిన ఫిఫా వరల్డ్ కప్‌లో పలు మ్యాచ్‌లు ఇక్కడ నిర్వహించారు. మరోవైపు.. వోల్గా, కజాంకా నదుల సంగమం వద్ద ఉన్న కజాన్.. సాంస్కృతిక, విద్యాకేంద్రంగా విలసిల్లుతోంది. ఈ ఏడాది అక్టోబర్‌లో కజాన్‌లోనే బ్రిక్స్ సదస్సును నిర్వహించనున్నారు. ప్రస్తుతం ఆ దేశంలో భారత్‌కు రెండుచోట్ల కాన్సులేట్ (సెయింట్ పీటర్సన్‌బర్గ్, వ్లాడివోస్టాక్)లు ఉన్నాయి.

## లిక్కర్ కేసులో కేజ్రీవాల్‌పై ఈడీ సప్లిమెంటరీ చార్జిషీటు దాఖలు

### జూలై 12న హాజరుకావాలని సీఎంకు ట్రయల్ కోర్టు సమన్లు



ఢిల్లీ ... మద్యం కుంభకోణం కేసులో మంగళవారం ముఖ్యమంత్రి కేజ్రీవాల్, ఆప్పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఏడవ అనుబంధ చార్జిషీట్‌ను దాఖలు చేసింది. సప్లిమెంటరీ చార్జిషీట్‌ను ట్రయల్ కోర్టు పరిగణనలోకి తీసుకుంది. తాజా చార్జిషీట్‌లో కేజ్రీవాల్, ఆమ్ ఆద్మీ పార్టీలపై ఈడీ అభియోగాలు మోపింది. ఢిల్లీలోని రూస్ అవెన్యూ కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి కావేరీ బవేజా చార్జిషీట్‌ను పరిగణనలోకి తీసుకుని.. జూలై 12వ తేదీన హాజరుకావాలని కేజ్రీవాల్‌కు సమన్లు జారీ చేసింది. మరోవైపు తనను సీబీఐ అరెస్ట్ చేయటం, మూడు రోజుల కస్టడీకి తీసుకోవటంపై కేజ్రీవాల్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. దీంతో పాటు ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో బెయిల్ పిటిషన్ కూడా దాఖలు చేశారు. ఇక ఈ రెండు పిటిషన్‌లపై జూలై 17న విచారణ జరగనుంది. లిక్కర్ పాలసీ కేసులో మార్చి 21న కేజ్రీవాల్‌ను ఈడీ అధికారులు అరెస్ట్ చేశారు. అనంతరం ఈడీ కస్టడీ తర్వాత తీహార్ జైలుకు తరలించారు. ఇక లోక్‌సభ ఎన్నికల సమయంలో ప్రచారం కోసం సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. అనంతరం జూన్ 2న తిరిగి తీహార్ జైల్లో లొంగిపోయారు. ఇక ఇటీవల ట్రయిల్ కోర్టు కేజ్రీవాల్‌ను రెగ్యులర్ బెయిల్ ఇచ్చింది. కానీ అంతలోనే ఆవిరైపోయింది. ఈడీ హైకోర్టుకు వెళ్లి అడ్డుకోవడంతో ఆప్ తీవ్ర నిరాశకు గురైంది.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన సిరాజ్

### సిరాజ్ కు ఇంటి స్థలం, ప్రభుత్వ ఉద్యోగం ప్రకటించిన సీఎం




తెలంగాణ బ్యూరో ప్రతినిధి: టీ20 వరల్డ్కప్ విన్నర్ మహమ్మద్ సిరాజ్ మంగళవారం తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వరల్డ్కప్ గెలిచినందుకు సిరాజ్కు ముఖ్యమంత్రి అభినందనలు తెలిపారు. అంతేకాదు.. భారత జట్టు విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించినందుకు గాను సిరాజ్కు నగరంలో ఓ ఇంటిస్థలం ఇవ్వడంతో పాటు ప్రభుత్వం ఉద్యోగం ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. అటు.. సిరాజ్ టీమిండియా జెర్సీని సీఎంకి బహూకరించాడు. ఇదిలావుండగా.. టీ20 వరల్డ్కప్ సాధించిన భారత జట్టులో మహమ్మద్ సిరాజ్ ఉన్న విషయం తెలిసిందే. అమెరికా వేదికగా జరిగిన తొలి మూడు మ్యాచ్లో అతడు తుది జట్టులో ఉన్నాడు. అయితే.. వెస్టిండీస్కు వేదిక షిఫ్ట్ అయ్యాక అతడిని బెంచ్కే పరిమితం చేశారు. అక్కడి పిచ్లు స్పిన్కు అనుకూలంగా ఉండటంతో.. సిరాజ్ స్థానంలో కుల్దీప్ యాదవ్ని తీసుకోవడం జరిగింది. ఆ మూడు మ్యాచ్లో సిరాజ్ ఒక్క వికెట్ మాత్రమే తీశాడు. అయితే.. స్పెల్ మాత్రం బాగా వేశాడు. భారీ పరుగులు ఇవ్వకుండా, కట్టుదిట్టమైన బౌలింగ్ వేసి తన సత్తా చాటాడు. మరోవైపు.. వరల్డ్కప్ గెలిచిన తర్వాత హైదరాబాద్లో అడుగుపెట్టినప్పుడు సిరాజ్కు ఘనస్వాగతం లభించింది. అభిమానులు అతనికి గ్రాండ్ వెల్కమ్ చెప్పారు. అది చూసి ఉప్పొంగిపోయిన సిరాజ్.. తానూ వాహనంపై ఓపెన్ టాప్ తీసి పాట పాడారు. డ్యాన్స్ చేస్తూ.. ఫ్యాన్స్లో మరింత ఉత్సాహం నింపారు. కాగా.. సీఎం రేవంత్ని సిరాజ్ కలిసిన కార్యక్రమంలో మంత్రులు కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేత అజహరుద్దీన్ కూడా పాల్గొన్నారు.

# 18 నెలల్లోగా పాలమూరు సాగునీటి ప్రాజెక్టులన్ని పూర్తి



● మహబూబ్‌నగర్ నుండే ప్రాజెక్టులపై సమీక్ష ప్రారంభం ● భూసేకరణ, ఆర్ అండ్ ఆర్ చెల్లింపులు సత్వరం జరగాలి ● గ్రీన్ ఛానెల్ ద్వారా నిధుల విడుదల ● ఆర్‌డియస్‌పై ఎపి, కర్ణాటకతో చర్చిద్దాం ● ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడి

మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ : రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జిల్లాల పర్యటనలో భాగంగా మొదట సొంతజిల్లా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో మంగళవారం పర్యటించారు. సాగునీటి ప్రాజెక్టుల సమీక్షలో భాగంగా ఉమ్మడి జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులపై ప్రజాప్రతినిధులు, ఉన్నత అధికారులతో సమీక్ష నిర్వహించారు. మహబూబ్‌నగర్ కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో 4 గంటల పాటు జిల్లా ప్రాజెక్టుల అన్నింటిపై సమీక్షించి తగు చర్యలు తీసుకొనేందుకు సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. రాబోయే 18 నెలల్లోగా ఈ జిల్లాలోని మధ్యతరహా చిన్న తరహా ప్రాజెక్టులన్నింటిని పూర్తి చేయాలని ఆదేశించారు. 2025 నాటికి కోయిల్‌సాగర్, కల్వకుర్తి ఎత్తిపోతుల పథకాలు ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేయాలని సూచించారు. సాగునీటి ప్రాజెక్టులలో న్యాయపరమైన సమస్యలను అధిగమించి భూసేకరణ పనులు పెండింగ్ బిల్లుల చెల్లింపుల తక్షణమే జరిగేలా చూడాలని కోరారు. సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇచ్చి గ్రీన్ ఛానెల్ ద్వారా నిధులు విడుదల చేయనున్నట్లు సిఎం వెల్లడించారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతుల పథకం పనుల్లోకూడా వేగం పెంచాలని కోరారు. ఆర్‌డియస్ ప్రాజెక్టుపై నీటి లభ్యత ఆధారంగా చేపట్టాల్సిన రిజర్వాయర్‌లు ఇతర పనులు చేసేందుకు ప్రణాళిక బద్దంగా ముందుకు వెళ్ళాలన్నారు. ఏమైన సమస్యలు ఉంటే ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలతో చర్చించేందుకు సిద్దం అని ఆయన పేర్కొన్నారు. ఆయా ప్రాజెక్టుల కింద కొత్త ప్రతిపాదనలను న్యాపరమైన వివాదాలకు అవకాశం లేకుండా రూపొందించాలి. ప్రతి ప్రాజెక్టుకు స్టేటస్ రిపోర్ట్ ఉండాలి. తుమ్మిళ్ల లిఫ్ట్ ఇరిగేషన్, జవహర్ నెట్టెంపాడు, రాజీవ్ బీమా, కోయిల్‌సాగర్, కల్వకుర్తి, అర్‌డియస్ ప్రాజెక్టులపై ఉన్నత అధికారులు, ప్రజా ప్రతినిధులతో సుదీర్ఘంగా చర్చించిన ముఖ్యమంత్రి ఈ పనులన్నింటిని పూర్తి అయ్యేలా చూడాలని కోరారు. జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి దామోదర రాజ నర్సింహ్మా, జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు, నీటిపారుదల శాఖామంత్రి ఉత్తం కుమార్‌రెడ్డి, సిఎం సలహా దారు వేమ్ నరేందర్‌రెడ్డి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా॥ చిన్నారెడ్డి, ఎంపిలు డా॥ మల్లురవి, డికె అరుణ, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు, ప్రాజెక్టుల అధికారులు సమీక్షలు పాల్గొన్నారు. అంతకుముందు కొత్త కలెక్టర్ కార్యాలయం ఆవరణలో శక్తి క్యాంటిన్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. అదే విధంగా మహిళ సంఘాలకు చెక్కుల పంపిణి, పలు అభివృద్ధి పనులు శంకుస్థాపనలు చేశారు.

## మేయర్‌పై అసభ్యంగా పోస్టులు

● బల్కంపేట ఎల్లమ్మ కల్యాణోత్సవంలో ప్రోటోకాల్ రగడ ● నానా రచ్చ జరిగినట్లుగుప్పుమన్న వార్తలు ● సామాజిక మాధ్యమాలలో వక్రీకరణలతో హల్‌చల్ ● ఈ సంఘటనపై ఫిర్యాదు చేసిన మేయర్ గద్వాల విజయలక్ష్మి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: భాగ్యనగరంలోని బల్కంపేట ఎల్లమ్మ కల్యాణోత్సవంలో ప్రోటోకాల్ రగడ నెలకొనడంతో నానా రచ్చ జరిగినట్లు వార్తలు గుప్పుమన్న సంగతి తెలిసిందే. అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించడానికి వెళ్లినప్పుడు ఆలయ అధికారులు ప్రోటోకాల్ పాటించలేదని మంత్రి పొన్నం ప్రభాకర్ దంపతులు, జీహెచ్‌ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మిలు అలకబూనారు.! అంతేకాదు.. ఆలయం బయట అరుగు మీదే కూర్చుండి పోయారు.! ఈ క్రమంలో అధికారులపై అసహనం, కోపంతో మంత్రి ఊగిపోయారనే వార్తలు గుప్పుమన్నాయి. అయితే దీనికి సంబంధించిన వీడియోలను సోషల్ మీడియాలో కొంతమంది వైరల్ చేశారు. ఈ సంఘటనపై మేయర్ గద్వాల విజయలక్ష్మి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.
కాగా ఈ విషయంపై హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు మేయర్ గద్వాల విజయలక్ష్మి ఫిర్యాదు చేశారు. సోషల్ మీడియాలో నాపై అసభ్యకర వీడియోలు పోస్ట్ చేశారు. నా వ్యక్తిగత ప్రతిష్టను దిగజార్చే విధంగా వీడియోలు ఉన్నాయి. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్తో పాటు నన్ను ట్రోల్స్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో అసభ్యకర వీడియోలు పోస్ట్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి అని సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లో మేయర్ ఫిర్యాదు చేశారు. ఆమె ఫిర్యాదు మేరకు సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కాగా ఈ సంఘటనను పలువురు మంత్రులు, కాంగ్రెస్ నేతలు ఖండించారు.

# విశాఖ స్టీల్ ప్లాంట్ సమస్యలపై కేంద్రం ఫోకస్

● నేడు విశాఖకు రానున్న కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్‌డీ కుమార స్వామి.. ● రేపు స్టీల్ ప్లాంట్ బిజిట్.. ఉన్నతాధికారులతో సమావేశం.. ● పెట్టుబడులు ఉపసంహరణ ప్రకటన తర్వాత తొలిసారి విశాఖకు కేంద్ర మంత్రి..



విశాఖపట్నం : విశాఖ స్టీల్ ప్లాంట్ సమస్యల పరిష్కారంపై కేంద్ర ప్రభుత్వం ఫోకస్ పెట్టినట్టుగా తెలుస్తోంది.. అందులో భాగంగా రేపు రాత్రికి విశాఖకు రానున్నారు కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్డీ కుమార స్వామి ఎల్లుండి స్టీల్ ప్లాంట్ బిజిట్, ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు.. పెట్టుబడులు ఉపసంహరణ ప్రకటన తర్వాత తొలిసారి కేంద్ర ఉక్కు మంత్రి విశాఖకు రాబోతున్నారు.. దీంతో.. స్టీల్ ప్లాంట్ సమస్యలకు క్రమంగా పరిష్కారం లభిస్తుందని భావిస్తున్నారు.. ఇక, విశాఖ పర్యటన తర్వాత హైదరాబాద్ వెళ్లనున్నారు కుమార స్వామి.. అక్కడ ఎన్ఎండిసి అధికారులతో సమీక్ష నిర్వహించనున్నారు.. విశాఖ ఉక్కు ఆర్థిక నష్టాలు, గనులు, ముడి ఖనిజాల కొరత పరిష్కారం దిశగా చర్యలు తీసుకునే అవకాశం ఉందంటున్నారు..అయితే, సెయిల్‌లో విలీనం చెయ్యాలని డిమాండ్ చేస్తోంది విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ.. మరోవైపు, విశాఖ ఉక్కు పరిరక్షణ బాధ్యత తీసుకుంటామని ఎన్నికల్లో హామీ ఇచ్చింది కూటమి ప్రభుత్వం.. ఈ నేపథ్యంలో.. కేంద్ర ఉక్కు మంత్రి.. విశాఖపట్నం పర్యటనకు ప్రాధాన్యత ఏర్పడింది.. కాగా, వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ దిశగా అడుగులు వేసింది ప్రభుత్వం.. అయితే, ఉద్యోగులు, కార్మికులతో పాటు ప్రజల నుంచి కూడా పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం అయింది.. ఆ ఆందోళన, నిరసన కార్యక్రమాలకు కార్మిక సంఘాలు, ప్రజా నాయకులు.. వివిధ రాజకీయ పార్టీలు కూడా మద్దతు ప్రకటించాయి.. దీంతో.. కేంద్రం వెనక్కి తగ్గింది.. ఇక, ఇప్పుడు రాష్ట్రంలో కూడా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడడంతో.. సమస్య పరిష్కారం దిశగా అడుగులు పడుతున్నట్టుగా తెలుస్తోంది.ఇక, ఉక్కు మంత్రి హెచ్‌డీ కుమారస్వామి బుధవారం విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ (రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ ఆర్ఎన్ఐఎల్) ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచాలని అధికారులను ఆదేశించిన విషయం విదితమే. అంతేకాకుండా.. కంపెనీకి ఆర్థిక సహాయం అందజేస్తామని హామీ ఇచ్చారు. ప్లాంట్ను లాభసాటిగా మార్చడంతోపాటు సంస్థకు ఆర్థికంగా పునరుత్తేజం కల్పించేందుకు కంపెనీ ఉన్నతాధికారులతో మంత్రి సమావేశం నిర్వహించారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న సంస్థను ఉక్కు ఉత్పత్తిని పెంచాలని అధికారులను ఆదేశించిన మంత్రి, కంపెనీ కార్యకలాపాలు, ఆర్థిక స్థితి, ఉత్పత్తి మరియు కొత్త కార్యక్రమాల గురించి అధికారుల నుండి సమగ్ర సమాచారాన్ని తీసుకున్నారు. ఉత్పత్తి, సామర్థ్యం పెంపుపై దృష్టి సారించాలని ప్రభుత్వరంగ సంస్థ అధికారులను ఆదేశించిన మంత్రి, కంపెనీకి ఆర్థిక సహకారం అందించేందుకు ప్రణాళికలు రూపొందిస్తామని హామీ ఇచ్చారని మంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఏటా 300 మిలియన్ టన్నుల ఉక్కును ఉత్పత్తి చేయాలని ప్రధాని నరేంద్ర మోడీ లక్ష్యంగా పెట్టుకున్నారని, ఈ లక్ష్యాన్ని చేరుకోవాలంటే విశాఖ ఉక్కు కర్మాగారం ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా మంత్రి హెచ్డీ కుమారస్వామి వెల్లడించిన విషయం విదితమే.

## హడావుడిగా బదిలీలతో అన్యాయం

● గురుకుల విద్యాసంస్థల్లో సీనియర్ టీచర్లకు న్యాయం చేయాలి ● సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాసంస్థల్లో అవసరానికి మించి ఉపాధ్యాయులున్నారా? ● సొసైటీ కార్యదర్శికి టీఎస్ యుటీఎఫ్ నిలదీత

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాసంస్థల్లో అవసరానికి మించి ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని పేర్కొంటూ సొసైటీ కార్యదర్శి సీనియర్ ఉపాధ్యాయులను అదనపు ఉపాధ్యాయులుగా గుర్తించి హడావుడిగా బదిలీకి ఆదేశాలివ్వడాన్ని టీఎస్ యుటీఎఫ్ తీవ్రంగా ఖండించింది. రేషనలైజేషన్ నిబంధనల ప్రకారం అదనపు ఉపాధ్యాయులను బదిలీ చేయాల్సిన సందర్భంలో సీనియర్ల అంగీకారం తీసుకోవాలి. బలవంతంగా బదిలీ చేయాల్సి వస్తే జూనియర్లను మాత్రమే బదిలీ చేయాలి. కానీ ఏకపక్షంగా రాత్రికి రాత సీనియర్ టీచర్లతో లిస్ట్ విడుదల చేసి తెల్లవారేసరికి కౌన్సిలింగ్కు రమ్మని పిలవటం సమంజసంగా లేదు. అదనపు ఉపాధ్యాయులను సర్దుబాటు చేసే సందర్భంలో రీ డిప్లాయ్మెంట్ నిబంధనలు పాటించి సీనియర్ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని టీఎస్ యుటీఎఫ్ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. వివిధ జిల్లాల నుండి వచ్చిన బాధిత ఉపాధ్యాయులు మంగళవారం మధ్యాహ్నం సేవాలాల్ బంజారాభవన్ వద్ద మెరుపు ధర్నా నిర్వహించి నిరసన తెలియజేశారు. వారి ఆందోళనకు టిఎస్ యుటిఎఫ్ సంపూర్ణ మద్దతు ప్రకటించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు కె జంగయ్య, ప్రధాన కార్యదర్శి చావ రవి తెలిపారు.

# మెగా డీఎస్సీ అంటూ దగా చేస్తారా?



● సోకాల్డ్ మేధావులెక్కడ? ● డీఎస్సీ అభ్యర్థుల అరెస్టు ఎందుకు? ● అక్రమ కేసులపై కేటీఆర్ ఆగ్రహం

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: డీఎస్సీ వాయిదా వేయాలంటూ, పోస్టు పెంచాలని డిమాండ్ చేస్తూ ఉస్మానియా యూనివర్సిటీలో ఆందోళన చేస్తున్న అభ్యర్థులపై అక్రమ కేసులు, నిర్భంధం, అరెస్ట్ చేయటాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ అని చెప్పి ఇప్పుడు వారిని దగా చేస్తారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తొలి కేబినెట్లోనే 25 వేల పోస్టులతో మెగా డీఎస్సీ అని ఇచ్చిన మాట తొమ్మిది నెలలు కావస్తోన్న ఏమైదంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కేటీఆర్ నిలదీశారు. లక్షలాది మంది డీఎస్సీ అభ్యర్థుల ఆక్రందన కాంగ్రెస్ సర్కారుకు వినపడటం లేదా అని నిలదీశారు. నిరుద్యోగులను రెచ్చగొట్టి మీరు కొలువుదీరితే సరిపోతుందా? యువతకు కొలువులు అక్కర్లేదా ? అని కాంగ్రెస్ సర్కార్ను కడిగి పారేశారు. ఉస్మానియా విద్యార్థులన్నా అక్కడ నిరసనలు తెలుపుతున్న అభ్యర్థులన్నా సీఎంకు ఎందుకంతా కోపమో చెప్పాలన్నారు. గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉస్మానియా విద్యార్థులు అడ్డమీద కూలీల్లాంటి వారని తిన్నది అరిగేదాకా అరిచే బీరు బిర్యానీ బ్యాచ్ అని బద్నాం చేసిన విషయాన్ని ఈ సందర్భంగా కేటీఆర్ గుర్తు చేశారు. సిద్ధాంతం, ఆలోచన లేని ఆవారా టీమ్ అని వారి అవహేళన చేసిన మీరేఅదే విద్యార్థులను రెచ్చగొట్టి అధికారంలోకి వచ్చారన్న సంగతి మర్చిపోవద్దన్నారు.

అధికారంలోకి రాగానే నేడు అదే ఉస్మానియా యూనివర్సిటీని రణరంగంగా మార్చి డీఎస్సీ అభ్యర్థులపై పోలీసులను ప్రయోగించి అణచివేస్తున్నారని మండిపడ్డారు. శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును కూడా కాలరాస్తున్నారని వందల మందిని అన్యాయంగా అరెస్టు చేసి అక్రమ కేసులు పెడుతున్నారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇదేనా ప్రజా పాలన అంటే అని ప్రశ్నించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం దేశ సరిహద్దుల్లో ఉందా? అక్కడికి అన్ని బలగాలను తెచ్చి ఎందుకంతా నిర్భందాన్ని విధిస్తున్నారో అర్థం కావటం లేదన్నారు. మళ్లీ ఉస్మానియాలో ఉద్యమం నాటి పరిస్థితులను రేవంత్ రెడ్డి సర్కార్ తీసుకొస్తుందంటూ కేటీఆర్ ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ చేతకానితనాన్ని ప్రశ్నించడమే వాళ్లు చేసిన నేరమా? ప్రచారంలో ఇచ్చిన హామీలు నెరవేర్చమని అడగడమే పాపమా? అని రేవంత్ సర్కార్ ను కేటీఆర్ నిలదీశారు.

ముఖ్యమంత్రిగా మీకు మోకా వస్తే డీఎస్సీ అభ్యర్థులకు ఇంత ధోకా చేస్తారని ఊహించలేదన్నారు. ఇప్పటికే మెగా డీఎస్సీ అని.. నిరుద్యోగ యువతను నిలువునా మోసం చేశారు. ఇప్పుడు ప్రిపరేషన్కు కూడా టైమ్ ఇవ్వకుండా.. వారి భవిష్యత్తుతో చెలగాటం ఆడటం ఎంత వరకు కరెక్ట్ అన్నారు. పరీక్షలు వాయిదా వేయాలంటూ డీఎస్సీ అభ్యర్థులు కోరుతుంటే వారి డిమాండ్ను పరిశీలించటంలో ఎందుకింత మొండి వైఖరో చెప్పాలన్నారు. న్యాయమైన డిమాండ్లను ఆడబిడ్డలు అడిగినంత మాత్రాన అర్ధరాత్రి వరకు అక్రమంగా నిర్బంధిస్తారా? ఇదేనా మహిళలంటే.. ముఖ్యమంత్రికి ఉన్న గౌరవం అని కేటీఆర్ ప్రశ్నించారు. అధికారంలోకి రాగానే నోటిఫికేషన్లు.. అపాయింట్మెంట్ ఆర్డర్లు ఇస్తామన్నారు. ఇప్పుడు కనీసం సీఎం అపాయింట్మెంట్ కూడా నిరుద్యోగులకు ఎందుకు ఇవ్వడం లేదు. నిరుద్యోగులంతా ఈ ప్రభుత్వం వైఖరిని గమనించాలని కోరారు. పార్టీ ఫిరాయింపుల మీద ఉన్న దృష్టి.. పోరుబాట పట్టిన నిరుద్యోగులపై లేకపోవడంపై కాంగ్రెస్ సిగ్గుపడాలన్నారు కేటీఆర్.

సోకాల్డ్ మేధావులెక్కడ?

ఇన్నాళ్లు కాంగ్రెస్ సర్కార్ను భుజాన మోసిన సోకాల్డ్ మేధావులు ఇప్పుడు ఎక్కడున్నారని ప్రశ్నించే గొంతులు ఎందుకు మూగబోయాయో చెప్పాలని కేటీఆర్ ప్రశ్నించారు. ఇప్పటికైనా డీఎస్సీ పరీక్షల వాయిదా, పోస్టుల పెంపు డిమాండ్లు నెరవేర్చాలి అని కేటీఆర్ డిమాండ్ చేశారు. డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ జెండా వారికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం ఇలాగే మొండి వైఖరి ప్రదర్శిస్తే నిరుద్యోగులతో కలిసి మరో ఉద్యమాన్ని నిర్మిస్తామని హెచ్చరించారు.



# సీతారామ ప్రాజెక్టు కాలువ పనులను వేగవంతం చేయాలి

### వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: సీతారామ ప్రాజెక్టు కాలువల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు.
నాణ్యతా ప్రమాణాల్లో ఎక్కడా రాజీ పడవద్దని సూచిం చారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండలంలో మంగళవారం పర్యటించిన ఆయన గుంపెన గ్రామ శివారులో జాతీయ రహదారిపై నిర్మిస్తున్న సీతారామ ప్రాజెక్టు కాలువ వంతెన, కాలువ నిర్మాణ పనుల ను భద్రాద్రి కలెక్టర్ జితేశ్ వి పాటిల్, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణతో కలిసి పరిశీలించారు. ప్రాజెక్టు కాలువ నిర్మాణ పనుల పురోగతి గురించి అధికారులను అడిగి తెలుసుకొన్నారు. అధికారులకు పలు సూచనలు చేశారు.
ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. సీతారామ ప్రాజెక్టు కాలువ నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించాలని సూచించారు. పనులను వేగవంతంగా చేప ట్టేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కాలువ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయా లని సూచించారు. ఈ కార్యక్రమంలో సీతారామ ప్రాజెక్టు సీఈ ఏ.శ్రీనివాస్రెడ్డి, ఎస్ఈ ఎస్.శ్రీనివాస్రెడ్డి, ఈఈ అర్జున్, డీఈఈ భాస్కర్రావు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులను నిర్లక్ష్యం చేస్తే మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది

- ప్రభుత్వం నిరుద్యోగులతో చర్చలు జరపాలి
- విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి
- విద్యార్థులు నిరుద్యోగుల కోసం మరో ఉద్యమం
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య



తెలంగాణ బ్యూరో ప్రతినిధి; విద్యార్థి, నిరుద్యోగులతో చర్చలు జరిపి, ప్రభుత్వం వాటిని తక్షణమే అమలు చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య అన్నారు. నిరుద్యోగులను నిర్లక్ష్యం చేస్తే తగిన మూల్యం చెల్లించ వలసి వస్తుందని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మంగళవారం హైదరాబాద్ సోమజిగూడ ప్రెస్ క్లబ్ లో నిరుద్యోగులకు మద్దతుగా విద్యార్థి, నిరుద్యోగ సమాఖ్య అధ్యక్షుడు కొంపెల్లి రాజు అధ్యక్షతన వివిధ ప్రజా, విద్యార్థి సంఘాలతో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. అశోక్ నగర్ క్రాస్ రోడ్స్ లో విద్యార్థులతో మాట్లాడిన రాహుల్ గాంధీ ఇప్పుడెందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. నిరుద్యోగుల సమస్యను పరిష్కరించకుండా ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తే జాతీయ స్థాయిలో పోరాటం చేస్తామని అన్నారు. జులై 15న తలపెట్టిన ఛలో సెక్రటేరియట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వివిధ కుల, ప్రజా, విద్యార్థి సంఘాలకు ఆర్.కృష్ణయ్య పిలుపునిచ్చారు. మరో ముఖ్య అతిథి ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ..విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరారు. అయితే..నిరుద్యోగుల ఓట్లతో గద్దెనెక్కిన ఈ ప్రభుత్వానికి వారి సమస్యల పరిష్కారంపట్ల ఏ మాత్రం చిత్తశుద్ధి లేదని ఆరోపించారు. ప్రభుత్వం తలుచుకుంటే నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించడం అసాధ్యం కాదన్న ఆయన..కేసీఆర్ ప్రభుత్వం ఒక్క జీవోతో 45 వేల పోలీసు ఉద్యోగాలు ఇచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. టెట్ ఫలితాల తర్వాత వెంటనే డీఎస్సీకి నోటిఫికేషన్ ఎలా ఇస్తారని ప్రశ్నించిన ఆయన..విద్యార్థులకు ప్రిపేర్ అయ్యే సమయం కూడా ఇవ్వకపోవడం సరైంది దురదృష్టకరం అన్నారు. జీవో 46 రద్దుపై వేసిన కమిటీ రిపోర్టు ఏమైందని ప్రభుత్వాన్ని నిలదీశారు. మేధావుల కమిటీ, చర్చల పేరుతో నిరుద్యోగుల పోరాటంలోకి మధ్యవర్తులను పంపించి, ఉద్యమాన్ని నీరుగార్చే కుట్ర జరుగుతోందని బీసీ జనసభ అధ్యక్షుడు, విద్యార్థి, నిరుద్యోగ సమాఖ్య గౌరవ అధ్యక్షులు రాజారాం యాదవ్ ఆరోపించారు. కేవలం ప్రత్యక్ష పోరాటాల ద్వారా ప్రభుత్వం మెడలు వంచినప్పుడే విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యకు పరిస్కారం దొరుకుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వంచనతో రోడ్లపైకి వచ్చిన విద్యార్థి, నిరుద్యోగులు ఎవరూ అధైర్యపడొద్దని కోరారు. ప్రభుత్వం దిగొచ్చి డిమాండ్లను నెరవేర్చేంత వరకు బీసీ జనసభ, విద్యార్థి, నిరుద్యోగ సమాఖ్య నిరుద్యోగుల పక్షాన పోరాటం చేస్తామని రాజారాం యాదవ్ ప్రకటించారు. ఆ రోజు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి నిరుద్యోగులను రెచ్చగొట్టిన కోదండరాంరెడ్డిలాంటి కుహన మేధావులు ఇప్పుడెందుకు మాట్లాడటం లేదని రాజారాం యాదవ్ ప్రశ్నించారు. మన బిడ్డల ఉద్యోగాల కోసం ఈ నెల 15న తలపెట్టిన ఛలో సెక్రటేరియట్ ముట్టడిని జయప్రదం చేయాలని వివిధ కుల, బీసీ, ప్రజా, విద్యార్థి సంఘాలు పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రొ.గాలి వినోద్ కుమార్, హిందూ బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర్లు, టీయూడబ్ల్యూజే ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు రమణ కుమార్, టి.జర్నలిస్టుల ఫోరమ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల క్రిష్ణ, ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు, లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రాంబల్ నాయక్, ప్రముఖ అడ్వాకేట్, బీసీ సంఘం మహిళా నాయకురాలు శారదా గౌడ్, తెలంగాణ బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రాంకోటి ముదిరాజ్, తెలంగాణ బీసీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామ్మూర్తి గౌడ్, బీసీ రిజర్వేషన్ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కోట్ల వాసుదేవ్, ఓయూ విద్యార్థి సంఘాల జేఏసీ చైర్మన్ ఎల్చాల దత్తాత్రేయ, ఓయూ జేఏసీ నాయకులు లింగం శాలివాహన, రంగారెడ్డి జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు భేరీ రాంచందర్ యాదవ్, పలువురు విద్యార్థి నాయకులు, నిరుద్యోగులు పాల్గొన్నారు.

## బల్కంపేట అమ్మవారి కళ్యాణ మహోత్సవం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: హైదరాబాద్ జిల్లాలోని బల్కంపేట ఎల్లమ్మ అమ్మ వారి కల్యాణం మంగళ వారం ఘనంగా నిర్వహించారు. సోమ వారం నుంచి ప్రారంభమైన ఈ వేడుకలు మూడు రోజు ల పాటు జరుగుతాయి. సోమవారం ఉదయం గణపతి పూజతో కల్యాణోత్సవ కార్యక్రమాలు ఘనంగా ప్రారంభమ య్యాయి. సాయంత్రం అమ్మవారికి ఎదుర్కోళ్లు శాస్త్రోక్తంగా నిర్వహించారు. వేడుకల్లో ప్రధాన ఘట్టమైన ఎల్లమ్మ అమ్మవారి కల్యాణ మహోత్సవం బుధవారం ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతుందని, 11.34 నిమిషాలకు ముఖ నక్షత్రయుక్త అభిజిత్ లగ్న సుముహూర్తమున వైభవం గా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు దేవాలయ ఈవో కె.అంజనీ దేవి తెలిపారు. లక్షలాదిగా తరలివచ్చే భక్తులకు క్యూ లైన్లలో ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. బుధవారం ఉదయం ఎనిమిది గంటలకు మహాశాంతి చండీ హోమం, సాయంత్రం ఆరు గంటలకు ఎల్లమ్మ అమ్మవారిని రథంపై పురవీధుల్లో ఊరేగిస్తారు.

## జగన్‌ను ఓడించడానికి షర్మిలను వాడుకున్నారు

- కెటిఆర్ ఢిల్లీలో మీడియాతో చిట్ చాట్
- ఏపీ రాజకీయాలపై స్పందిస్తూ..

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: జగన్ ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసినా ఓడిపోవడం ఆశ్చర్యం కలిగించిందన్నారు. ప్రజలకు మంచి చేసిన వ్యక్తులు ఎంతోమంది ఓడిపోవడం విచిత్రమనిపించిందని కేటీఆర్ వ్యాఖ్యానించారు. వైసీపీ ఓటమి చెందినా.. 40 శాతం ఓట్లు రావడం సాధారణ విషయం కాదన్నారు.
షర్మిలకు నాయకత్వ లక్షణాలు లేవన్నారు. కేవలం జగన్ను ఓడించడానికి షర్మిలను పావులా వాడుకున్నారని తెలిపారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కూటమితో జతకట్టడం వలన ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిందన్నారు. ఎప్పుడూ ప్రజల్లో ఉండే కేతిరెడ్డి ధర్మవరంలో ఓడిపోవడం ఏమిటో అర్థంకావడంలేదన్నారు.
ఏపీ ఫలితాలు మాత్రం తనను షాక్కు గురిచేశాయని చెప్పారు. గతంలోనూ కేటీఆర్ ఏపీ ఎన్నికల ఫలితాలపై ఇదే తరహా వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ఫలితాలపై తెలంగాణలో ఒక లోక్సభ సీటును గెలుచుకోకపోవడంపై కూడా కేటీఆర్ స్పందించారు.
తమ ఓటమికి ఎన్నో కారణాలు ఉన్నాయన్నారు.
ప్రజలతో కలవకపోవడం వలన తాము తెలంగాణలో ఓడిపోయామని కేటీఆర్ చెప్పారు. మా వైఖరి కొంతమేర మార్చుకోవల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

## ఎమ్మెల్యేల ఇళ్లకు వెళ్లి కాంగ్రెస్ కండువా కప్పుతున్న రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టిఆర్ఎస్ ఎమ్మెల్యేల ఇళ్లకు వెళ్లి కాంగ్రెస్ కండువాలు కప్పుతున్నారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు.పార్టీ ఫిరాయింపులకు శ్రీకారం చుట్టిందే కాంగ్రెస్ అని ఆరోపించారు.ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని కఠినతరం చేస్తామని గాలికి వదిలేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దానం బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి కాంగ్రెస్ నుంచి ఎంపీగా పోటీ చేశారని వెల్లడించారు.అనర్హత వేటు పడేలా చట్టం తెస్తామని వారే ఫిరాయింపులకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫిరాయింపులపై రాష్ట్రపతి, స్పీకర్ను కలుస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఇళ్లకు వెళ్లి మరీ కాంగ్రెస్ కండువాలు కప్పుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. పార్టీ ఫిరాయింపులపై మాజీ మంత్రి హరీశ్ రావు, ఎంపీలు సురేశ్ రెడ్డి, దీవకొండ దామోదర్ రావు, వద్దిరాజు రవిచంద్రతో కలిసి కేటీఆర్ ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. పార్టీ ఫిరాయింపులకు శ్రీకారం చుట్టిందే కాంగ్రెస్ అన్నారు. ఫిరాయింపుల నిరోధక చట్టం మరింత కఠినతరం చేస్తామన్న కాంగ్రెస్ దానిని గాలికి వదిలేసి ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తోందని విమర్శించారు.ఆయారాం... గయారాం సంస్కృతికి శ్రీకారం చుట్టింది కాంగ్రెస్ పార్టీయే అన్నారు. 2014 కంటే ముందు ఉమ్మడి ఏపీలో పలుమార్లు ఫిరాయింపులను ప్రోత్సహించిందన్నారు. బీజేపీ, కాంగ్రెస్ రెండూ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అంశాన్ని తాము పార్లమెంటులో ప్రస్తావిస్తామన్నారు. బీజేపీ ఎమ్మెల్యేలను కొనుగోలు చేస్తోందని ఆరోపిస్తోన్న రాహుల్ గాంధీ తెలంగాణలో మాత్రం తమ ఎమ్మెల్యేలను కొనుగోలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి గెలిచిన ఎమ్మెల్యే దానం నాగేందర్ ఏకంగా లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ టికెట్పై పోటీ చేయడమంటే ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేయడమే అన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై ఆటోమేటిక్గా అనర్హత వేటు వేసేలా పదో షెడ్యూల్కు సవరణలు చేస్తామని కాంగ్రెస్ న్యాయ పత్రంలో హామీ ఇచ్చి తెలంగాణలో ఫిరాయింపుల ప్రోత్సహిస్తోందన్నారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వాటిని నెరవేర్చలేదన్నారు. 2 లక్షల ఉద్యోగాలు, రుణమాఫీ హామీలు కూడా నెరవేర్చలేదన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను మర్చిపోయి ఆరుగురు ఎమ్మెల్యేలు, ఆరుగురు ఎమ్మెల్సీలను చేర్చుకుందని ఎద్దేవా చేశారు. పార్టీ ఫిరాయింపులపై అవసరమైతే రాష్ట్రపతిని, లోక్ సభ స్పీకర్ను కలుస్తామన్నారు. సుప్రీంకోర్టులో కేసు వేస్తామన్నారు. రాజ్యాంగ రక్షకుడిగా రాహుల్ గాంధీ ఆస్కార్ అవార్డు స్థాయిలో నటిస్తున్నారని... ఆచరణలో రాజ్యాంగానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఒక్కో బీఆర్ఎస్ ఎమ్మెల్యేను కొనడానికి ఎంత ఖర్చు పెడుతున్నారని అంటూ మండిపడ్డారు.

## చట్నీలో ఎలుక : మంత్రి దామోదర నరసింహ ఆగ్రహం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: సంగారెడ్డి జిల్లా సుల్తాన్ పూర్ జేఎన్టీయూ కాలేజ్ క్యాంటీన్లో చట్నీలో ఎలుక వచ్చిన ఘటనపై రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖల మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జేఎన్టీయూలో జరిగిన ఘటనపై తక్షణం విచారణ చేపట్టాలని సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్, స్థానిక ఆర్డీఓ, జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారులను ఆదేశించారు. విచారణ చేపట్టి వెంటనే నివేదిక ను సమర్పించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఇలాంటి ఘటనలు పున రావృఎత్తం కాకుండా చర్యలు చేపట్టాలని మంత్రి అధికా రులకు సూచించారు. అలాగే, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో, కళాశాల్లో ఉన్న బోర్డింగ్, హాస్టళ్లను, క్యాంటీన్లను తనిఖీలు నిర్వహించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఫుడ్ సేఫ్టీ నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఆహార పదార్థాలను తయా రు చేసే నిర్వాహకులు ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్ ను తీసుకోవాలని మంత్రి కోరారు. ఫుడ్ సేఫ్టీ నిబంధనలు పాటించని సంస్థల లైసెన్సులను వెంటనే రద్దు చేయాలని మంత్రి ఆదేశించారు. రాష్ట్రంలో నాణ్యమైన ఆహారాన్ని అందించేందుకు ఫుడ్ సేఫ్టీ అధికారులు నిరంతరం హోటల్స్, రెస్టారెంట్స్ తో పాటు బేకరీలు, బోర్డింగ్, హాస్టల్స్, క్యాంటీన్లు, ఆహార పదార్థా లు తయారు చేసే నిర్వాహ కుల పై నిఘా ఉంచాలని మంత్రి అధికారాన్ని ఆదేశించారు.

## దానం, కడియంలపై అనర్హత పిటిషన్లపై విచారణ వాయిదా

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్లో చేరిన ఎమ్మెల్యేల అనర్హత వేటు వేయాలని కోర్టుకు వెళ్లిన బీఆర్ఎస్ కేసులో వాదనలు విన్న హైకోర్టు తదుపరి విచారణ గురువారానికి వాయిదా వేశారు. ఒక పార్టీ నుంచి గెలిచి మరో పార్టీలో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలంటూ దాఖలైన పిటిషన్ల విచారణను తెలంగాణ హైకోర్టు గురువారానికి వాయిదా వేసింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి గెలిచిన పలువురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్లో చేరారు. వారిపై చర్యలు తీసుకోవాలని హైకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు సహా ఆరడజను మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. దానం, కడియం, వెంకట్రావులపై అనర్హత వేటు వేయాలని కోరుతూ బీఆర్ఎస్ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ను కోరింది. అనంతరం ఆయన చర్యలు తీసుకోవడం లేదంటూ కోర్టుకు వెళ్లారు. స్పీకర్ చర్యలు తీసుకోవడం లేదంటూ పిటిషనర్ల తరపు న్యాయవాదులు కోర్టులో వాదనలు వినిపించారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై మూడు నెలల్లో అనర్హత వేటు వేయాలన్న సుప్రీంకోర్టు తీర్పులను స్పీకర్ అమలు చేయడం లేదని హైకోర్టుకు తెలిపారు. వారి వాదనలు విన్న హైకోర్టు తదుపరి విచారణను గురువారానికి వాయిదా వేసింది.

## డిఫాల్ట్ బెయిల్ పిటిషన్ దాఖలు చేసిన కవిత..

# ఇంతకీ ఏమిటీ డిఫాల్ట్ బెయిల్?

- సీబీఐ కేసులో రౌస్ అవెన్యూ కోర్టులో పిటిషన్
- దర్యాప్తు పూర్తిచేయడంలో విఫలమైందని ఆరోపణ
- విచారణకు స్వీకరించే అవకాశం ఉందంటున్న నిపుణులు



న్యూఢిల్లీ బ్యూరో ప్రతినిధి: ఢిల్లీ లిక్కర్ పాలసీ స్కాంలో జైలుపాలైన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత తాజాగా రౌస్ అవెన్యూ కోర్టులో డిఫాల్ట్ బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసులో ఇటీవల కవిత జ్యుడీషియల్ కస్టడీని రౌస్ అవెన్యూ కోర్టు పొడిగించిన విషయం తెలిసిందే. ఇప్పటికే పలుమార్లు బెయిల్ పిటిషన్ తిరస్కరించడం, తాత్కాలిక బెయిల్ కూడా మంజూరు చేయకపోవడంతో కవిత తరపున ఆమె లాయర్లు ఈ పిటిషన్ వేశారు. నిర్ణీత వ్యవధిలోగా సీబీఐ దర్యాప్తు పూర్తిచేయలేకపోయిందని వారు ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలోనే తమ క్లయింట్ కు డిఫాల్ట్ బెయిల్ ఇవ్వాలని కోర్టుకు విజ్ఞప్తి చేశారు.
డిఫాల్ట్ బెయిల్ అంటే...
నిర్ణీత వ్యవధిలోగా పోలీసులు, దర్యాప్తు సంస్థలు కేసు విచారణ పూర్తిచేయడంలో విఫలమైతే జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న వ్యక్తికి బెయిల్ పొందే హక్కును క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ (సీఆర్ పీసీ) కల్పిస్తోంది. సీఆర్ పీసీ సెక్షన్ 167(2) ప్రకారం.. నిర్దిష్ట గడువులోగా విచారణ పూర్తిచేసి చార్జిషీట్ దాఖలు చేయడంలో పోలీసులు విఫలమైతే బెయిల్ పొందే హక్కు నిందితులకు ఉంటుంది. అయితే, ఇది కేసు తీవ్రతను బట్టి దర్యాప్తు గడువు వేర్వేరుగా ఉంటుంది. సాధారణంగా నిందితులను అరెస్టు చేసిన తర్వాత 24 గంటల్లో విచారణ పూర్తిచేయడం సాధ్యం కాదని పోలీసులు భావిస్తే నిందితులని కోర్టులో ప్రవేశ పెట్టి కస్టడీకి కోరాల్సి ఉంటుంది. జడ్జి 15 రోజుల వరకు కస్టడీకి (పోలీస్ లేదా జ్యుడీషియల్) అప్పగిస్తారు.
ఆ గడువులోగా కూడా విచారణ పూర్తికాకుంటే కేసు తీవ్రతను బట్టి కస్టడీ గడువును జడ్జి పొడిగిస్తారు. మరణశిక్ష, యావజ్జీవ కారాగార శిక్ష లేదా కనీసం పదేళ్ల జైలు శిక్ష విధించే అవకాశం ఉన్న కేసుల్లో కస్టడీ గడువు గరిష్ఠంగా 90 రోజులు.. మిగతా కేసుల విషయంలో.. దర్యాప్తు అధికారి/ సంస్థ మరో అత్యవసర కేసును కూడా విచారిస్తుంటే గరిష్ఠంగా 60 రోజుల కస్టడీ విధించవచ్చు. ఈ గడువు పూర్తయినా కూడా కేసు విచారణ కంప్లీట్ కాని సందర్భంలో నిందితులు పొందే చట్టబద్ధమైన హక్కునే డిఫాల్ట్ బెయిల్ అంటారు. కవిత కేసుకు సంబంధించి ఈ గడువు పూర్తవడంతో ఆమె తరఫున లాయర్లు డిఫాల్ట్ బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ ను రౌస్ అవెన్యూ కోర్టు విచారణకు స్వీకరించే అవకాశం ఉందని న్యాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## నిరసనలు తెలిపేందుకు అవకాశం ఇవ్వండి

# పోలీస్ కాళ్లు మొక్కిన నిరుద్యోగి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: డీఎస్సీ రాత పరీక్షలను మూడు నెలల పాటు వాయిదా వేయాలని నిరుద్యోగులు డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఇవాళ డైరెక్టరేట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ముట్టడికి డీఎస్సీ అభ్యర్థులు పిలుపునిచ్చారు. దీంతో భారీ సంఖ్యలో డీఎస్సీ అభ్యర్థులు స్కూల్ ఎడ్యుకేషన్ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. నిరసన తెలుపుతున్న నిరుద్యోగులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా నిరుద్యోగి తన ఆవేదనను వ్యక్తం చేశాడు. నిరసనలు తెలిపేందుకు అవకాశం ఇవ్వండంటూ ఆ అభ్యర్థి పోలీసు ఆఫీసర్ కాళ్లు మొక్కి వేడుకున్నాడు. మేం శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్నాం.. ఎలాంటి అరాచకాలకు పాల్పడడం లేదు.. మా డిమాండ్లను ప్రభుత్వానికి విన్నవించుకుంటున్నామని పేర్కొన్నాడు. ఇప్పుడున్న కాంగ్రెస్ గవర్నమెంట్ కంటే బీఆర్ఎస్ గవర్నమెంటే బెటర్ అంటూ అతను తెలిపాడు. ఇక డైరెక్టరేట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ కార్యాలయం వద్ద చేరుకున్న ప్రతి అభ్యర్థిని పోలీసులు అరెస్టు చేసి వివిధ పోలీసు స్టేషన్లకు తరలించారు. దీంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పోలీసులు భారీగా మోహరించారు. 25 వేల పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటించాలని నిరుద్యగా యువత డిమాండ్ చేశారు.

## ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను ప్రారంభించిన మంత్రి సీతక్క



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: గ్రామీణ మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలనే ఉద్దేశంతో ప్రోత్సాహకాలు అందిస్తున్నామన్న మంత్రి రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో క్యాంటీన్లను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడి వివిధ రకాల ఆహార పదార్థాలతో క్యాంటీన్లను ఏర్పాటు చేస్తున్నామన్న మంత్రి ములుగు జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో మంత్రి సీతక్క మంగళవారం ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ను ప్రారంభించారు. క్యాంటీన్ను ప్రారంభించిన అనంతరం మంత్రి మాట్లాడుతూ గ్రామీణ మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలనే ఉద్దేశంతో వారికి కావాల్సిన ప్రోత్సాహకాలను ప్రభుత్వం అందిస్తోందన్నారు. స్థానికంగా మొత్తం నాలుగు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లను ఏర్పాటు చేస్తామని తెలిపారు. అందులో భాగంగా కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో మొదటి క్యాంటీన్ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ఈ క్యాంటీన్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. వివిధ రకాల ఆహార పదార్థాలతో క్యాంటీన్లను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.

# హరీశ్ రావు, కేటీఆర్‌లకు ఢిల్లీలో ఏం పని?

### కాంగ్రెస్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: బీఆర్ఎస్ నుంచి 25 మంది కాంగ్రెస్లో చేరుతారన్న బీర్ల ఐలయ్య త్వరలోనే బీఆర్ఎస్ఎల్పీ కాంగ్రెస్లో విలీనమవుతుందని జోస్యం రేవంత్ రెడ్డి పాలన నచ్చి కాంగ్రెస్లో చేరుతున్నారన్న ఎమ్మెల్యే గల్లీలో మొహం చెల్లక ఢిల్లీకి వెళ్లి మాట్లాడుతున్నారని విమర్శ రేవంత్ రెడ్డి పాలన నచ్చి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్నారని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ నుంచి 25 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లోకి వస్తారని జోస్యం చెప్పారు. త్వరలోనే బీఆర్ఎస్ఎల్పీ కాంగ్రెస్లో విలీనం అవుతుందన్నారు. ఎమ్మెల్యేలు పార్టీ మారడం బీఆర్ఎస్ చేస్తే సంసారం తాము చేస్తే వ్యభిచారమా? అని ప్రశ్నించారు. తాము ఫిరాయింపులకు పాల్పడటం లేదన్నారు. కాంగ్రెస్ పాలన నచ్చి వారు తమ పార్టీలో చేరుతున్నారన్నారు. తాము ప్రలోభాలు పెట్టి ఎమ్మెల్సీలను తీసుకోవడం లేదని పేర్కొన్నారు. గల్లీలో మొహం చెల్లని బీఆర్ఎస్ నేతలు ఢిల్లీకి వెళ్లి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. అసలు హరీశ్ రావు, కేటీఆర్లకు ఢిల్లీలో ఏం పని? అని నిలదీశారు. బీఆర్ఎస్ పార్టీకి ఢిల్లీలో ఏం పని ఉందో చెప్పాలన్నారు. బీఆర్ఎస్ను బీజేపీలో విలీనం చేసేందుకే కేటీఆర్, హరీశ్ రావులు ఢిల్లీకి వెళ్లారని ఆరోపించారు. చివరికి బీఆర్ఎస్ పార్టీలో మిగిలేది నలుగురేనని... మిగిలిన ఆ నలుగురు పాడె మోస్తారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ గురించి మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్ పార్టీకి లేదన్నారు. గడీల పాలన చేసినందువల్లే... ఆ గడీలను బద్దలుకొట్టి ప్రజాపాలన తెచ్చామన్నారు. మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్, సురేశ్ రెడ్డిలకు ఏమాత్రం బుద్ధి లేదని విమర్శించారు.

## మొయినాబాద్ ఫాం హౌస్‌లో ముజ్రా పార్టీ భగ్నం

### అదుపులోకి తీసుకున్న అమ్మాయిలను అబ్బాయిలను పోలీసులకు అప్పగింత



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ లోని నజీబ్ నగర్ గ్రామ రెవెన్యూ పరిధిలో గల సాగర్ రిట్రీట్ ఫామ్ హౌస్ లో గత రాత్ర ఎస్ఓటి పోలీసులు దాడి చేసి (సెమీ న్యూరిటీ డాన్స్)ముజ్రా పార్టీ నిర్వహిస్తున్న వారిని అదుపులోకి తీసుకోవడం జరిగింది. అందులో 6 మంది పురుషులు నలుగురు మహిళలు ఉన్నారు అందులో ఈ పార్టీని అరేంజ్ చేసిన ఈ నలుగురి విక్టిమ్స్ ను తీసుకవచ్చిన వ్యక్తి రేహా సిద్ధ చౌహన్. ఈ వ్యక్తి ఈ పార్టీని అరేంజ్ చేసినట్టు అతనితోపాటు తన ఐదుగురి స్నేహితులను తీసుకొచ్చినట్టు తెలుస్తుంది ఒక ప్రైవేట్ ఫామ్ హౌస్ లో పార్టీని ఏర్పాటు చేశారని మొయినాబాద్ సీఐ తెలిపారు. ముగ్గురు మహిళలు ఢిల్లీ ప్రాంతానికి చెందినవారుగా హైదరాబాద్ లో స్థిరపడి డాన్సర్స్ గా వృత్తిని నిర్వహిస్తున్నారు మీరు హైదరాబాదులో స్థిరపడినట్టు పోలీసులు తెలిపారు. ఒక మహిళ హైదరాబాద్ ప్రాంతానికి చెందినది సింగర్ గా పనిచేస్తుంది తెలుస్తుంది. ఆరుగురు పురుషులు టోలిచౌకి ప్రాంతానికి చెందిన ముస్లిం మధ్యతరగతి వ్యక్తులు వీరు వృఎత్తిపరంగా మటన్ షాపులు నిర్వహింస్తుంటారు వ్యక్తులు గా నిర్ధారించారు పోలీసులు. వీరు ఎలాంటి మాదకద్రవ్యాలు సేవించలేదని కేవలం మద్యం మాత్రమే సేవించారని వారి నుంచి 3 మధ్య సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసి ఆరుగురిని రిమాండ్ కు తరలించినట్లు నలుగురు మహిళలను రేస్క్యూ హోమ్ కు తరలించినట్లు సిఐ తెలిపారు. అలాగే ఇలాంటి ఇల్లీగల్ వ్యాపారం చేసే ఫామ్ హౌస్ లపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏమైనా పార్టీలు అరేంజ్ చేసినప్పుడు తప్పకుండా పోలీస్ వారి పరిమిషన్ తీసుకోవాలని ఆయన కోరారు.

# మహిళలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

- ఆరు గ్యారెంటీలలో మహిళలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి
- రాష్ట్ర బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: కల్లిబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సమస్యలు పరిష్కరించడం లేదని బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి ఆరోపించారు. హైదరాబాద్ ధర్నా చౌక్ లో బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి బంగారు శృఎతి తో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 214 రోజు పూర్తయినప్పటికీ మహిళలకు ఇంతవరకు మేలు జరిగింది లేదు కష్టాలతో బతుకుతున్నారు. కాంగ్రెస్ పాలనతో పెనం మీద నుంచి పొయ్యిలో పడినట్లు అయిందని, మహాలక్ష్మి స్కీమ్ కింద మహిళలకు ప్రతి నెలా రూ. 2,000 సాయం. రూ. 500కే వంట గ్యాస్ సిలిండర్., 18 సంవత్సరాలు నిండిన అమ్మాయికి ఉచితంగా స్కూటీ, విద్యార్థులకు రూ. 5 లక్షల విద్యా భరోసా కార్డు, నెలకు రూ. 4,000 చొప్పున పింఛను అంటూ అనేక హామీలు ఇచ్చారు. అమలు మాత్రం గాలికొదిలేశారు.కాంగ్రెస్ పార్టీకి ఫిరాయింపులపైనే ధ్యాస తప్పితే.. ప్రజా సమస్యల పరిష్కారంపై లేదు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పులకూర్పు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం హామీల కూర్పు పేరుస్తోందన్నారు. అధికారంలోకి రాకముందు అందరికీ అన్ని అధికారంలోకి వచ్చాక కొందరికి కొన్నే అనే ట్యాగ్ లైన్ పెట్టుకుందని, ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన అన్ని హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామని, మహిళలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో చేపట్టే నిరసన కార్యక్రమాలపై కార్యాచరణ చేపడుతాం అని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలో రోజుకో చోట అమ్మాయిలపై అత్యాచారాలు, అఘాయిత్యాలు జరుగుతుంటే.. రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని, మహిళా మంత్రులు రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై విచారణ జరిపించే ఆలోచన చేయడం లేదన్నారు. ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి మహిళలకు ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా కార్యదర్శి చెన్నమనేని స్రవంతి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో మహిళలకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. అందుకే కానరాని మహిళా గ్యారంటీలు – కదం తొక్కిన మహిళలు అనే నినాదంతో తెలంగాణ బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేపట్టిన కార్యక్రమానికి పెద్ద ఎత్తున మహిళలు తరలిరావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కార్యక్రమానికి తెలంగాణ లోని మహిళలు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మహిళా మోర్చా నాయకురాళ్లు లలిత, సైంధమ్మ, స్రవంతి మరియు జనరల్ సెక్రటరీస్ మమత, సంధ్య, వైస్ ప్రెసిడెంట్ రేణుక, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
features@suryaa.com
కలర్స్
LIFE IS A RAINBOW
సూర్య
హైదరాబాద్
బుధవారం
10 జూలై 2024





# ప్రపంచంలో నిప్పుల కొలిమి

- రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదవుతున్న వైనం
- అయినా చూసేందుకు డెత్ వ్యాలీకి భారీగా తరలి వస్తున్న పర్యాటకులు

భూప్రపంచం మునుపెన్నడూ చూడనంత భారీ ఉష్ణోగ్రతను అమెరికా నేల చవిచూసింది. కాలిఫోర్నియా తూర్పు ప్రాంతంలోని మొజావే ఎడారి పరిధిలోని డెత్ వ్యాలీలో ఆదివారం మధ్యాహ్నం 3 గంటల 41 నిమిషాలకు 54.4 డిగ్రీల సెల్సియస్ (130 డిగ్రీల ఫారన్ హీట్) గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. గతేడాది ఆగస్టులో నమోదైన భారీ ఉష్ణోగ్రతలతో పోలిస్తే ఇదే అత్యధికమని గుర్తించామంటూ అమెరికా వాతావరణ విభాగం ట్వీట్ చేసింది. నిజంగానే మనుష్యులలో వెర్రి వెయ్యి రకాలన్నట్లు.. మలమలా మాడ్చే ఎండ ఎలా ఉంటుందో చూద్దామనుకొని జనాలు ఆ ప్రదేశానికి బారులు తీరుతున్నారు. మనం ఎండ 40 డిగ్రీల సెల్సియస్ దాటితేనే కాలు బయటపెట్టకుండా ఇంట్లో ఏసీ వేసుకొని ఉంటాం. కానీ, కొందరు మాత్రం 50 డిగ్రీల సెల్సియస్ దాటితే వేడి ఎలా ఉంటుందో అనుభవించాలనుకొని కాలిఫోర్నియాలోని డెత్‌వ్యాలీకి బారులు తీరుతున్నారు. అక్కడి నేషనల్ పార్క్ యాజమాన్యం వద్దని చెబుతున్నా వినడం లేదు. తాజాగా ఓ బైక్ రైడర్ వేడి దెబ్బకు ప్రాణాలు కూడా కోల్పోయాడు. అయినా పర్యటకులు మాత్రం ఆగడం లేదు. అసలు ఈ డెత్ వ్యాలీ ఎందుకంత ప్రమాదకరం.. దానిలో ప్రత్యేకతలేమిటో తెలుసుకొందాం..

## ప్రపంచంలోనే అత్యధిక ఉష్ణోగ్రత..

అమెరికాలోని కాలిఫోర్నియాలో ఉన్న డెత్వ్యాలీ ప్రపంచవ్యాప్తంగా అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు చేసే ప్రాంతం. ఇక్కడ అసాధారణ ఉష్ణోగ్రతలకు భౌగోళిక పరిస్థితులు కూడా కారణమే. ఇక్కడ 1913లో జులై 10వ తేదీన అత్యధికంగా 134 డిగ్రీల ఫారెన్ హీట్ (56.66 డిగ్రీల సెల్సియస్) నమోదైంది. కాకపోతే ఇది సరికాదనే వివాదం కూడా ఉంది. కానీ, 2020 ఆగస్టు 16, 2021 జులై 9, 2023 జూన్ 16వ తేదీల్లో 130 డిగ్రీల ఫారెన్హీట్ నమోదైంది. ఇక్కడి ఫర్నేస్ క్రీక్లోని అత్యాధునిక సెన్సర్లు వీటిని గుర్తించాయి. 129 డిగ్రీలు ఆరుసార్లు నమోదైంది. ఈ స్థాయి ఉష్ణోగ్రత డెత్వ్యాలీ బయట కువైట్లో 2016 జులై 21న నమోదైంది. ఈ ఒక్క అంశమే మృాఎత్యులోయ ప్రత్యేకతను చెబుతోంది.

## రాబోయే హీట్‌వేవ్ ఎలా ఉంటుంది ?

ప్రస్తుతం రాబోతున్న హీట్వేవ్ అరిజోనాకు నైరుతి ప్రాంతంలో, వాషింగ్టన్ స్టేట్కు వాయువ్య దిశలో విస్తరించింది. వచ్చే సోమ, మంగళవారాలలో ఉష్ణోగ్రతలు తారస్థాయికి చేరవచ్చని, ఆ తర్వాత వారం నుంచి ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పడతాయని అధికారులు చెబుతున్నారు. అయితే ఈ వేడి తీవ్రత పది రోజులపాటు కొనసాగే అవకాశం ఉందని అంటున్నారు. కాలిఫోర్నియా ప్రాంతంలో ఉష్ణోగ్రతలు తీవ్రరూపం దాల్చడంతో లాసెన్ కౌంటీ సమీపంలో అగ్ని సుడిగుండం సంభవించింది. కాలిఫోర్నియాకు విద్యుత్ను అందించే సిసో సంస్థ మూడో నెంబర్ అత్యవసర పరిస్థితిని ప్రకటించింది. డిమాండ్ ఎక్కువగా ఉంటే విద్యుత్ సరఫరాను పెంచుతామని ప్రకటించింది. ఈ ప్రాంతంలో ఎక్కువమంది సోలార్ విద్యుత్ను వాడుతుంటారు. అయితే వేడి కారణంగా ఎయిర్ కండీషనర్ల వాడకం ఎక్కువైతే, అది గ్రిడ్ మీద ప్రభావం పడి, అది పూర్తిగా పని చేయకుండా పోయే ప్రమాదం ఉంది. అధిక డిమాండ్ సమయంలో విద్యుత్ వ్యవస్థ కుప్పకూలిపోకుండా అధికారులు అక్కడక్కడా పవర్కట్లు ప్రకటిస్తున్నారు.

## హీట్‌వేవ్ ప్రభావం ఎలా ఉంటుంది?

రెండు, మూడు రోజులపాటు ఈ అధిక వేడి పరిస్థితులు ఉంటాయని, 32డిగ్రీల సెంటీగ్రేడ్ నుంచి ఉష్ణోగ్రతలు నమోదవుతాయని అధికారులు చెబుతున్నారు. ఈ హీట్వేవ్ కారణంగా, మిగతా ప్రకృాఎతి వైపరిత్యాలకన్నా ఎక్కువ మరణాలు సంభవించే ప్రమాదం ఉందని



సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ ప్రివెన్షన్(సీడీసీ) ప్రకటించింది. డీహైడ్రేషన్, వేడిపొక్కులు, వడదెబ్బలాంటి సమస్యలు వస్తాయని అధికారులు హెచ్చరించారు. ఇప్పటికే ఆరోగ్య సమస్యలతో ఉన్నవారికి ఈ హీట్వేవ్ ప్రమాదకరంగా మారుతుందని, శ్వాస, గుండె, కిడ్నీ సంబంధ సమస్యలు పెరిగే అవకాశం ఉందని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. కరిగిపోయే రోడ్లు, విమానాల రాకపోకలకు అంతరాయాలు, విద్యుత్ గ్రిడ్లు కుప్పకూలి పోవడంలాంటి సమస్యలు ఏర్పడతాయని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. వ్యవసాయం మీద కూడా దీని ప్రభావం తీవ్రంగా ఉంటుందని, కూరగాయ పంటలు దెబ్బతింటాయని, మొక్కల్లో వ్యాధులు ప్రబలే ప్రమాదముందని చెబుతున్నారు.

## వరదలు కూడా

ఇటీవల సంభవించిన హరికేన్ కే అక్కడి డెత్ వ్యాలీ నేషనల్ పార్కులో ఆకస్మిక వరదలకు కారణమయ్యింది. ఈ తుపాను ధాటికి పార్కులోని రోడ్లు, భారీ వృాఎక్షాలు దెబ్బతినడంతోపాటు వన్యప్రాణులకు నష్టం కలిగింది. మరోవైపు భారీ వర్షం కారణంగా బురదతో కూడిన నీరు కొండప్రాంతం నుంచి దిగువకు ప్రవహిస్తోంది. ఆ ప్రాంతంలో అత్యంత అరుదుగా సంభవించే ఇటువంటి జలపాత దృాఎశ్యాలను పార్కు అధికారులు సోషల్ మీడియాలో షేర్ చేశారు. ప్రపంచంలోనే అత్యంత గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యే ప్రాంతం అమెరికాలోని డెత్ వ్యాలీ . అమెరికాలోనే అత్యంత పొడి ప్రదేశమిది. ఏడాది సగటు వర్షపాతం అక్కడ కేవలం 2.2 అంగుళాలు మాత్రమే. కానీ, అటువంటి ప్రాంతంలోనూ ఇటీవల రికార్డుస్థాయి వర్షపాతం నమోదవుతోంది. ఆగస్టులో కొన్ని గంటల్లోనే 1.46 అంగుళాల వర్షపాతం నమోదుకాగా ఈ నెలలోనూ అదే పరిస్థితి. ఇలా ఏకధాటిగా కురుస్తోన్న వర్షాలతో అత్యంత పొడి ప్రాంతంలోనూ ఆకస్మిక వరదలు సంభవిస్తున్నాయి. ఆగస్టు నెలలో ఈ ప్రాంతంలో వరద బీభత్సంతో రహదారులు కొట్టుకుపోవడంతోపాటు జాతీయ పార్కులో పనిచేసే సిబ్బంది, వేలాది మంది పర్యాటకులు అందులో చిక్కుకుపోయారు. భూమ్మీదనే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యే ప్రాంతంగా కాలిఫోర్నియాలోని డెత్ వ్యాలీ జాతీయ పార్కుకు గుర్తింపు ఉంది. అక్కడ గరిష్ఠంగా 128 డిగ్రీల ఫారన్హీట్ ఉష్ణోగ్రతలు రికార్డవుతుంటాయి. అంతర్జాతీయ వాతావరణ సంస్థల నివేదిక ప్రకారం, ఇటీవల అక్కడ 130డిగ్రీల ఫారెన్హీట్ (54.4డిగ్రీ సెల్సియస్)కుపైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.

## తండోపతండాలుగా ఐరోపా వాసులు..!

డెత్ వ్యాలీలో ఈ ఏడాది భారీగా ఉష్ణోగ్రతలు నమోదవుతుండటంతో ఐరోపా దేశాల నుంచి భారీగా పర్యటకులు వస్తున్నారు. ఇటీవల ఇక్కడ 128 డిగ్రీల ఫారెన్హీట్ నమోదైంది. తాజాగా బ్యాడ్ వాటర్ బైసన్ అనే ప్రాంతంలో ఓ బైకర్ వేడికి మృాఎతి చెందాడు. మరొకరు ఆస్పత్రి పాలయ్యారు. ఇక్కడి వేడి పర్యటకుల ఆరోగ్యంపై పెను ప్రభావం చూపుతుందని నేషనల్ పార్క్ సూపర్ వైజర్ మైక్ రేనాల్డ్స హెచ్చరించారు. ఈ ప్రాంతంలో త్వరలోనే ప్రపంచంలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు.







## నిజంగా ఇది భూలోక నరకం

డెత్ వ్యాలీ లోని నేషనల్ పార్కో ఉన్న ఫర్నేస్ క్రీక్ సముద్ర మట్టం కంటే 190 అడుగులు కింద ఉంటుంది. దీనిచుట్టూ నాలుగువైపులా పర్వతాలు ఉన్నాయి. సముద్రమట్టం కంటే కిందకు గాలి వచ్చేకొద్దీ వేడెక్కుతుంది. దీనికి చుట్టూ కొండలు ఉండటంతో చల్లటి గాలి ఈ లోయలోకి వచ్చే అవకాశం లేకపోగా.. ఉన్న గాలి మరింత తీవ్రంగా వేడెక్కుతుంది. ఇది బయటకు పోయే అవకాశం కూడా ఉండదు. ఇక్కడ కేవలం ఉష్ణోగ్రతలే కాదు.. ప్రమాదకరమైన మెరుపు వరదలు కూడా చాలా సహజం. ఇక్కడ 2022 ఆగస్టులో వచ్చిన వరదలు పార్కులో విధ్వంసం సృాఎష్టించాయి. 2015లో మెరుపు వరదలు ఇక్కడి రోడ్లను తుడిచిపెట్టేశాయి. కొన్ని అడుగుల బురదతో ఈ ప్రాంతం నిండిపోయింది. అత్యంత అరుదుగా హిమపాతం కూడా నమోదవుతుంది. 1949 జనవరి 10-11 తేదీల్లో 4 అంగుళాల మంచు కురిసింది. ఇదే సముద్ర మట్టం కంటే తక్కువలో నమోదైన అత్యధిక హిమపాతం.




## నిప్పులకొలిమే..



ఇక్కడ ఉష్ణోగ్రత గణాంకాలు చూస్తే ఎవరికైనా చెమటలు పట్టాల్సిందే. ఫర్నేస్ క్రీక్ అనే ప్రాంతంలో భీకరమైన వేడి ఉంటుంది. ఏడాదిలో 147 రోజులు సగటున 100 డిగ్రీల ఫారెన్ఫారెన్హీట్ నమోదవుతుంది. ఇది కూడా ఏప్రిల్ 14 నుంచి అక్టోబర్ 12లోపే. ఏటా 92 రోజులు అత్యల్ప సగటు ఉష్ణోగ్రత 80 డిగ్రీల ఫారెన్హీట్. ఏటా 23 రోజులు సగటున 120 డిగ్రీల వేడి ఉంటుంది. ఇక 32 రోజుల అత్యల్ప ఉష్ణోగ్రత 90 డిగ్రీల పైమాటే. 1972 జులై 5న ఇక్కడ నేలపై 201 డిగ్రీల ఫారెన్హీట్ వేడి నమోదైంది. ఇది నీరు మరిగే వేడి కన్నా కొన్ని డిగ్రీలే తక్కువ. అదేరోజు వాతావరణ ఉష్ణోగ్రత 128 డిగ్రీల ఫారన్హీట్. 1929, 1953 సంవత్సరాల్లో చుక్క వర్షం పడలేదు. 1931-34 మధ్యలో 40 నెలల్లో కేవలం అంగుళం వర్షపాతం కంటే తక్కువే నమోదైంది.



## టెస్టు క్రికెట్‌లో పోటీతత్వం పెరగాలంటే ఆ వ్యవస్థను తీసుకురావాలి : రవిశాస్త్రి

ప్రపంచవ్యాప్తంగా అనేక టీ20 లీగ్లు పుట్టుకొస్తుండటంతో టెస్టు మ్యాచ్లకు రానురాను ఆదరణ తగ్గిపోతోంది. సుదీర్ఘ ఫార్మాట్ పునర్వైభవం సాధించాలంటే టెస్ట్ క్రికెట్ను సమూలంగా పునర్నిర్మించాలని భారత మాజీ కోచ్ రవిశాస్త్రి సూచించాడు. టెస్టు క్రికెట్లో పోటీతత్వాన్ని కొనసాగించడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటే బాగుంటుందనే అంశంపై లార్డ్స్లో మేరిల్బోన్ క్రికెట్ క్లబ్ నిర్వహించిన వరల్డ్ క్రికెట్ కనెక్ట్స ఈవెంట్లో రవిశాస్త్రి మాట్లాడారు. ప్రమోషన్, బహిష్కరణ వ్యవస్థ ద్వారా టెస్టు మ్యాచ్లు ఆడే దేశాల సంఖ్యను ఆరు లేదా ఏడుకి తగ్గించాలని ప్రతిపాదించాడు. టెస్టు క్రికెట్లో నాణ్యత లేనప్పుడు రేటింగ్లు పడిపోతాయి. మ్యాచ్లు చూడటానికి ప్రేక్షకులు కూడా తక్కువగా వస్తారు. అప్పుడిది ఉపయోగం లేని క్రికెట్ అవుతుంది. ఆటకు ఇది మంచిది కాదు అని రవిశాస్త్రి పేర్కొన్నాడు. బలమైన జట్ల మధ్య టెస్ట్ క్రికెట్ను కేంద్రీకరించడం ద్వారా ఈ ఫార్మాట్ పోటీతత్వాన్ని సంతరించుకొని ఎక్కువమంది ప్రేక్షకులను, వీక్షకులను ఆకర్షిస్తుందన్నాడు. ప్రస్తుతం 12 దేశాలు టెస్టు మ్యాచ్లు ఆడుతున్నాయి. దానిని ఆరు లేదా ఏడుకి తగ్గించి ప్రమోషన్, బహిష్కరణ వ్యవస్థను తీసుకురావాలి. మనకు ఈ ఫార్మాట్లో రెండు రకాల జట్లు ఉన్నాయి. రవిశాస్త్రి సూచించిన ఈ విధానం కొత్తది కాదు. కానీ, ప్రస్తుతం టెస్టు క్రికెట్ ఎదుర్కొంటున్న సంక్షోభాన్ని అధిగమించాలంటే ఈ విధానాన్ని అమలుచేస్తే బాగుంటుందనే అభిప్రాయాన్ని చాలామంది తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. ప్రమోషన్, బహిష్కరణ విధానం అమల్లోకి వస్తే అత్యుత్తమంగా రాణించిన జట్లే టెస్టు క్రికెట్ ఆడతాయి. అప్పుడు ఆటలో నాణ్యత కూడా పెరుగుతుంది.

# శ్రీలంక వన్డేలకు ఆ ముగ్గురు దూరం



ప్రస్తుతం జింబాబ్వే టూర్లో ఉన్న భారత జట్టు.. అది ముగించుకున్న తర్వాత శ్రీలంకకు వెళ్లనుంది. ఈ టూర్లో భాగంగా ఆథిత్య జట్టుతో భారత్ ఆగస్టులో మూడు మ్యాచ్ల వన్డే, మూడు మ్యాచ్ల టీ20 సిరీస్లు..

శ్రీలంక టూర్కి ఆ ముగ్గురు దూరం.. కెప్టెన్సీ బాధ్యతలు ఎవరికంటే?

ప్రస్తుతం జింబాబ్వే టూర్లో ఉన్న భారత జట్టు.. అది ముగించుకున్న తర్వాత శ్రీలంకకు వెళ్లనుంది. ఈ టూర్లో భాగంగా ఆథిత్య జట్టుతో భారత్ ఆగస్టులో మూడు మ్యాచ్ల వన్డే, మూడు మ్యాచ్ల టీ20 సిరీస్లు ఆడనుంది. అయితే.. ఈ టూర్కి ముగ్గురు సీనియర్ ఆటగాళ్లు దూరం కానున్నారని వార్తలొస్తున్నాయి. వారే.. కెప్టెన్ రోహిత్ శర్మ , స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ , పేసర్ జస్ప్రీత్ బుమ్రా . రోహిత్, కోహ్లీ ఇప్పటికే టీ20లకు గుడ్బై చెప్పిన విషయం తెలిసిందే. అయితే.. శ్రీలంక వన్డే సిరీస్కి కూడా తమకు విశ్రాంతి కావాలని ఆ ఇద్దరితో పాటు బుమ్రా కోరడంతో.. బీసీసీఐ అందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని సమాచారం.

విశ్రాంతికి కారణం ఇదే!

ఈ విషయంపై ఓ బీసీసీఐ అధికారి మాట్లాడుతూ.. శ్రీలంకతో ఆగస్టులో జరగబోయే వన్డే సిరీస్కు రోహిత్, కోహ్లీ, బుమ్రాలకు విశ్రాంతి ఇవ్వాలని నిర్ణయించుకున్నాం. రాబోయే షెడ్యూల్ని దృష్టిలో పెట్టుకుని.. వారికి రెస్ట్ ఇవ్వడం జరిగింది. ఆ ముగ్గురు తిరిగి సెప్టెంబర్లో బంగ్లాదేశ్తో జరిగే టెస్టు మ్యాచ్లో తిరిగి చేరుతారు అని పేర్కొన్నారు. ముఖ్యంగా.. రోహిత్, కోహ్లీ టెస్టులకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తారని తెలిపారు. సెప్టెంబర్ నుంచి జనవరి వరకు మొత్తం 10 టెస్టు మ్యాచ్లో ఉండనున్నాయని.. ఆ పదింటిలోనూ వాళ్లిద్దరు ఉంటారని స్పష్టం చేశారు. ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు ఇంగ్లండ్తో మూడు మ్యాచ్ల వన్డే సిరీస్ ఉంటుందని.. వన్డే ప్రాక్టీస్కి ఆ మూడు మ్యాచ్లు ఆ ఇద్దరికి సరిపోతాయని వెల్లడించారు. కాగా.. కొంతకాలం నుంచి విరామం లేకుండా రెగ్యులర్గా మ్యాచ్లు ఆడుతుండటం వల్లే.. తమకు విశ్రాంతి కావాలని ఆ ముగ్గురు అడిగినట్లు తెలిసింది.

కెప్టెన్ ఎవరు?

ఇంతవరకూ బాగానే ఉంది కానీ.. శ్రీలంక టూర్కి వెళ్లే భారత జట్టుకి కెప్టెన్సీ బాధ్యతలు ఎవరికి ఇస్తారు? అనేది ఇక్కడ చర్చనీయాంశంగా మారింది. టీమిండియా ఆల్రౌండర్ హార్దిక్ పాండ్యా ఇప్పటికే కెప్టెన్సీ రేసులో ఉన్న విషయం తెలిసిందే. టీ20 వరల్డ్కప్ సమయంలో అతడినే వైస్ కెప్టెన్గా ప్రకటించారు. గతంలో రోహిత్ లేని టైంలోనూ భారత జట్టుని సమర్థవంతంగా నడిపించాడు. కాబట్టి.. హార్దిక్కే నాయకత్వ బాధ్యతలు అప్పగించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఒకవేళ అతను కాకపోతే.. కేఎల్ రాహుల్ కెప్టెన్గా వ్యవహరించే ఛాన్స్ ఉందని వార్తలు వస్తున్నాయి.

## నా లైఫ్‌లో ఇంపార్టెంట్ క్యాచ్ అదే..
## టీ20 ప్రపంచ కప్ ఫైనల్ క్యాచ్ కాదు



టీమ్ఇండియా స్టార్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్ 2024 టీ20 ప్రపంచ కప్లో రాణించాడు. 8 మ్యాచ్లో 135.37 స్ట్రైక్రేట్తో 199 పరుగులు చేశాడు. దక్షిణాఫ్రికాతో జరిగిన ఫైనల్ మ్యాచ్లో బ్యాటర్గా విఫలమైనా, ఫీల్డర్గా అదరగొట్టాడు. చివరి ఓవర్లో మొదటి బంతికి డేవిడ్ మిల్లర్ ఇచ్చిన క్యాచ్ని బౌండరీ లైన్ వద్ద తన శరీర బరువును నియంత్రించుకుంటూ అద్భుతంగా అందుకున్నాడు. దీంతో మ్యాచ్ భారత్ చేతిలోకి వచ్చేసింది. ఈ క్యాచ్ సూర్య కెరీర్లోనే కాకుండా భారత క్రికెట్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది. అయితే, సూర్యకుమార్ మాత్రం డేవిడ్ మిల్లర్ క్యాచ్ తన జీవితంలో ముఖ్యమైనది కాదంటున్నాడు. తన భార్య దేవిశా శెట్టిని వివాహం చేసుకోవడం లైఫ్లో ఇంపార్టెంట్ క్యాచ్ అని సోషల్ మీడియాలో పోస్టు పెట్టి అభిమానుల దృష్టిని ఆకర్షించాడు. ఇటీవల సూర్యకుమార్- దేవిశా శెట్టి దంపతుల ఎనిమిదో వివాహ వార్షికోత్సవం జరిగింది. ఈ జంట పెద్ద కేక్ను కట్ చేసి అందుకు సంబంధించిన చిత్రాలను సోషల్ మీడియాలో పంచుకుంది. సూర్య ఈ ఫొటోలను షేర్ చేస్తూ ఆ క్యాచ్ (వరల్డ్ కప్ ఫైనల్ మిల్లర్ క్యాచ్) పట్టి నిన్నటికి ఎనిమిది రోజులైంది. కానీ నా లైఫ్లో ముఖ్యమైన క్యాచ్ అందుకొని 8 సంవత్స రాలు అవుతోంది అనే క్యాప్షన్ను జోడించాడు. ఈ పోస్టుకు అభిమానుల నుంచి మంచి స్పందన వస్తోంది. మీరిద్దరూ కలకాలం ఇలానే కలిసుండాలని విషెస్ చెబుతున్నారు. సూర్యకుమార్-దేవిశాశెట్టిల వివాహం జులై 7, 2016లో జరిగింది. 2010లో ఓ కాలేజీ వేడుకలో వీరికి పరిచయం ఏర్పడింది. అదే పెళ్లికి దారితీసింది.

# అందుకే టీమ్ ఇండియా హెడ్ కోచ్ ప్రకటన ఆలస్యం

టీమ్ఇండియా కోచ్గా గౌతమ్ గంభీర్ పేరు దాదాపుగా ఖరారైంది. కానీ, ఇంకా అధికారిక ప్రకటన మాత్రం ఆలస్యమవుతోంది. టీమ్ఇండియా కోచ్గా రాహుల్ ద్రవిడ్ పదవీకాలం 2024 టీ20 ప్రపంచకప్తో ముగిసింది. త్వరలోనే కొత్త కోచ్ను నియమించనుంది బీసీసీఐ. ఈ నెలాఖరులో శ్రీలంకతో ప్రారంభమయ్యే టీ20, వన్డేల సిరీస్లకు కొత్త కోచ్ అందుబాటులో ఉంటాడని బీసీసీఐ కార్యదర్శి జై షా ప్రకటించాడు. మాజీ ఓపెనర్ గౌతమ్గంభీర్ ను త్వరలోనే కోచ్గా నియమిస్తారని వార్తలొస్తున్నాయి. ఇంటర్వ్యూ ప్రాసెస్ కూడా పూర్తయింది. సహాయక కోచ్ల ఎంపిక విషయంలో కూడా బీసీసీఐ గంభీర్కు పూర్తిస్వేచ్ఛ ఇచ్చిందట. జీతభత్యాల విషయంలో బీసీసీఐ, గంభీర్ల మధ్య ఇంకా చర్చలు జరుగుతున్నాయని తెలుస్తోంది. అందుకే అధికారిక ప్రకటన ఆలస్యమవుతోందని సమాచారం. ఈనెల 27 నుంచి శ్రీలంక, భారత్ మధ్య మూడు టీ20ల సిరీస్ ప్రారంభం కానుంది. ఆలోపు కొత్త కోచ్ ప్రకటన వెలువడే ఛాన్స్ ఉంది.

ద్రవిడ్కు యువ క్రికెటర్ల గార్డ్ ఆఫ్ ఆనర్

బెంగళూరులోని స్థానిక క్రికెట్ అకాడమీలో యువ క్రికెటర్లు, కోచింగ్ సిబ్బంది టీమ్ఇండియా మాజీ కోచ్ రాహుల్ ద్రవిడ్కు ఘన స్వాగతం పలికారు. ప్రపంచకప్ విన్నింగ్ కోచ్గా ఎంట్రీ ఇస్తున్న యువ క్రికెటర్లు చేతుల్లో పట్టుకొని ఉన్న బ్యాట్లను పైకి ఎత్తి గార్డ్ ఆఫ్ ఆనర్ ఇచ్చారు.

ద్రవిడ్ నవ్వుతూ యువ క్రికెటర్లతో కరచాలనం చేశాడు. భారత్ 2024 టీ20 ప్రపంచకప్ గెలవడంతో ద్రవిడ్ వరల్డ్ కప్ కల నెరవేరింది. ఆటగాడిగా ఒక్క ప్రపంచ కప్పు సాధించని ద్రవిడ్ టీమ్ఇండియా కోచ్గా ఆ వెలితిని తీర్చుకున్నాడు.



## రిటైర్మెంట్‌పై డేవిడ్ వార్నర్ యూ టర్న్..
## ఆ టోర్నీలో మాత్రమే ఆడతాడట



అంతర్జాతీయ క్రికెట్కు వీడ్కోలు పలికిన ఆస్ట్రేలియా స్టార్ క్రికెటర్ డేవిడ్ వార్నర్ రిటైర్మెంట్పై యూ టర్న్ తీసుకున్నాడు. 2023 వన్డే ప్రపంచ కప్ ఫైనల్లో భారత్పై ఆస్ట్రేలియా విజయం సాధించింది. ఈ మ్యాచ్లో వార్నర్ వన్డేలకు రిటైర్మెంట్ ప్రకటించాడు. ఈ ఏడాది జనవరిలో పాకిస్థాన్తో టెస్టు మ్యాచ్ ఆడి సుదీర్ఘ ఫార్మాట్కు వీడ్కోలు పలికాడు. 2024 టీ20 ప్రపంచకప్లో టీమ్ఇండియా, ఆస్ట్రేలియాల మధ్య జరిగిన మ్యాచ్తో వార్నర్ టీ20 కెరీర్కు ముగింపు పలికాడు. అయితే, తాజాగా వార్నర్ వన్డేల్లో రిటైర్మెంట్పై వెనక్కి తగ్గాడు. ఆసీస్ తరఫున మరోసారి ఆడాలని ఉందంటూ వార్నర్ సోమవారం ఇన్స్టాగ్రామ్లో ఓ పోస్టు పెట్టాడు. అధ్యాయం ముగిసింది అంటూనే సెలక్టర్లు ఎంపిక చేస్తే 2025 ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడతానంటూ తన మనసులోని మాటను బయటపెట్టాడు. అధ్యాయం ముగిసింది!! సుదీర్ఘకాలం అత్యున్నత క్రికెట్ ఆడటం నాకు ఓ గొప్ప అనుభూతి. ఆస్ట్రేలియా నా జట్టు. అంతర్జాతీయ స్థాయితోనే నా కెరీర్ ఎక్కువగా గడిచిపోయింది. ఇలా ఆడటం నాకు గర్వకారణం. అన్ని ఫార్మాట్లలో 100కుపైగా మ్యాచ్లు ఆడటం నా కెరీర్లోనే హైలైట్. ఈ జర్నీలో నాకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు. మన అనుభూతి, అనుభవాలు ఇతరులకు తెలియవు. క్రికెట్ అభిమానులందరినీ అలరించానని అనుకుంటున్నాను. ముఖ్యంగా టెస్టుల్లో! నేను ఇతరుల కంటే వేగంగా ఆడుతూ ఫ్యాన్స్ను ఆకట్టుకున్నాను. ఇంకొన్నాళ్లు ఫ్రాంఛైజీ క్రికెట్లో కొనసాగుతాను. ఒకవేళ సెలక్టర్లు ఎంపిక చేస్తే ఛాంపియన్స్ ట్రోఫీలో ఆస్ట్రేలియా తరఫున ఆడటానికి సిద్ధంగా ఉన్నాను అని డేవిడ్ వార్నర్ ఇన్స్టా పోస్టులో రాసుకొచ్చాడు.

## చెస్ ఫ్రాంచైజీ సహ యజమానిగా అశ్విన్..
## విశ్వనాథన్ ఆనంద్ హర్షం



క్రికెటర్ రవిచందన్ అశ్విన్ చెస్ ఫ్రాంఛైజీకీ సహా యజమాని అవ్వడం పట్ల చెస్ దిగ్గజం విశ్వనాథన్ ఆనంద్ హర్షం వ్యక్తంచేశాడు. టెక్ మహీంద్రా, ఇంటర్నేషనల్ చెస్ ఫెడరేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న గ్లోబల్ చెస్ లీగ్ రెండవ ఎడిషన్లో పాల్గొనే కొత్త జట్టైన అమెరికన్ గాంబిట్స్లో అశ్విన్ వాటాలను కొనుగోలు చేశాడు. చదరంగం ప్రపంచంలోకి ప్రవేశించిన మీ ఫ్రాంఛైజీకి స్వాగతం. క్రికెట్లో అద్భుతంగా బౌలింగ్ చేసిన మీరు అమెరికన్ చెస్ లీగ్లో అదే స్ఫూర్తిని నింపుతారని ఆశిస్తున్నాను అని విశ్వనాథ్ ఆనంద్ ఎక్స్ ఖాతాలో పంచుకున్నాడు.

అక్టోబరు 3 నుంచి 12 వరకూ జరగనున్న రెండో ఎడిషన్ కోసం ఆరు ఫ్రాంఛైజీలను సోమవారం ప్రకటించారు. ప్రముఖ వ్యాపారవేత్త ప్రచుర పీపీ వెంకట్ కె.నారాయణ, అశ్విన్ యాజమాన్యంలోని అమెరికన్ గాంబిట్స్ చింగారి టైటాన్స్ స్థానాన్ని భర్తీ చేస్తుంది. అమెరికన్ గాంబిట్స్ను చదరంగ ప్రపంచానికి పరిచయం చేస్తున్నందుకు సంతోషంగా ఉంది. అచంచలమైన సంకల్పంతో మా జట్టును పునర్నిర్మించాలని అనుకుంటున్నాం. దీనికి సహా యజమానిగా ఉన్నందుకు సంతోషిస్తున్నాను అని అశ్విన్ ఓ ప్రకటనలో పేర్కొన్నాడు.

## బుమ్రా, స్మృతి మంధానకు
# ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డు




భారత్ 2024 టీ20 ప్రపంచ కప్ సాధించడంలో జస్ప్రీత్ బుమ్రా కీలకపాత్ర పోషించిన సంగతి తెలిసిందే. పొదుపుగా బౌలింగ్ చేయడమే కాకుండా కీలక సమయాల్లో వికెట్లు పడగొట్టి ప్రత్యర్థి జట్టును దెబ్బతీశాడు. మొత్తం 15 వికెట్లు తీసి ప్లేయర్ ఆఫ్ ది సిరీస్గా నిలిచాడు. ప్రపంచ కప్లో అద్భుత ప్రదర్శన చేయడంతో అతడిని మరో అవార్డు వరించింది. బుమ్రా జూన్ నెలకుగాను ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డుకు ఎంపికయ్యాడు. ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్గా ఎంపికైనందుకు సంతోషిస్తున్నాను. యూఎస్, వెస్టిండీస్లో జరిగిన టీ20 ప్రపంచ కప్లో చిరస్మరణీయమైన ప్రదర్శన చేసిన తర్వాత దక్కిన ప్రత్యేక గౌరవమిది. మేము జట్టుగా సెలబ్రేట్ జరుపుకోవడానికి చాలా ఉన్నాయి. వ్యక్తిగతంగా ఈ అవార్డు నా ఖాతాలో చేరడంతో ఆనందంగా ఉంది అని బుమ్రా అన్నాడు.

మహిళల విభాగంలో మంధాన

మహిళల విభాగంలో కూడా భారత క్రికెటర్కే ఈ అవార్డు దక్కింది. భారత మహిళల జట్టు వైస్ కెప్టెన్ స్మృతి మంధాన ( ) కూడా జూన్ నెలకుగాను ఉమెన్స్ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డు అందుకుంది.

గత నెలలో దక్షిణాఫ్రికాతో జరిగిన వన్డే సిరీస్ను భారత్ను క్లీన్ స్వీప్ చేయడంలో మంధాన ప్రధాన పాత్ర పోషించింది. సఫారీలపై తొలి రెండు వన్డేల్లో సెంచరీలు బాదిన మంధాన మూడో వన్డేలో త్రుటిలో సెంచరీ మిస్ చేసుకుంది.

జూన్ నెలలో ఐసీసీ మహిళల ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డును గెలుచుకున్నందుకు, జట్టు ప్రదర్శన పట్ల చాలా సంతోషంగా ఉన్నాను. మేం మా ఫామ్ని కొనసాగిస్తామని ఆశిస్తున్నా. భారత్ మరిన్ని మ్యాచ్లో గెలవడానికి కృషి చేస్తాను అని స్మృతి మంధాన పేర్కొంది.

# పతాకధారి సింధు



భారత స్టార్ షట్లర్ పూసర్ల వెంకట సింధు మరోసారి ఒలింపిక్స్లో పతాకధారిగా వ్యవహరించనుంది. వరుసగా రెండు ఒలింపిక్స్లో పతకాలు (రియోలో రజతం, టోక్యోలో కాంస్యం) సాధించిన ఈ తెలుగమ్మాయి.. పారిస్ ఒలింపిక్స్లో త్రివర్ణ పతాకాన్ని చేబూని భారత బృందాన్ని నడిపించనుంది. పురుషుల తరఫున టేబుల్ టెన్నిస్ దిగ్గజం శరత్ కమల్ పతాకధారిగా వ్యవహరించనున్నాడు. హైదరాబాదీ మాజీ షూటర్, లండన్ ఒలింపిక్స్ కాంస్య విజేత గగన్ నారంగ్.. పారిస్ క్రీడల్లో భారత బృందానికి చెఫ్ డి మిషన్గా వ్యవహరించనున్నాడు. ముందు మేరీ కోమ్ ఈ పదవికి ఎంపికైనప్పటికీ.. ఆమె వ్యక్తిగత కారణాలతో తప్పుకోవడంతో ప్రత్యామ్నాయం చూడక తప్పలేదు. మేరీ స్థానంలో ఒలింపిక్ పతకం గెలిచిన యువ అథ్లెట్ కోసం నేను చూస్తుండగా.. మా సహచరులు గగన్ పేరు సూచించారు. అతను మేరీకి సరైన ప్రత్యామ్నాయం. ఒలింపిక్స్లో రెండు పతకాలు గెలిచిన ఏకైక మహిళా అథ్లెట్ అయిన సింధు, దిగ్గజ టీటీ ఆటగాడు శరత్ కమల్ పారిస్లో పతాకధారులుగా వ్యవహరిస్తారు అని భారత ఒలింపిక్ సంఘం అధ్యక్షురాలు పీటీ ఉష తెలిపింది. శరత్ను మార్చిలోనే పతాకధారిగా ప్రకటించగా.. మహిళల నుంచి పతాకధారిగా సింధును తాజాగా ఎంపిక చేశారు. ఒకప్పుడు జట్టు మొత్తానికి ఒకరే పతాకధారి ఉండేవారు. 2020లో అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ ఒక మహిళ, ఒక పురుషుడు పతాకధారులుగా వ్యవహరించేలా నిబంధనలు మార్చింది.

## మరో సంచలనం.. స్టార్ ప్లేయర్ ఔట్

వింబుల్డన్ గ్రాండ్స్లామ్ టెన్నిస్ టోర్నీలో సంచలనాలపై సంచలనాలు నమోదవుతున్నాయి . మహిళల సింగిల్స్లో మరో స్టార్ ప్లేయర్ టోర్నీ నుంచి నిష్క్రమించింది. ప్రపంచ రెండో ర్యాంకర్, రెండో సీడ్ కోకో గాఫ్ (అమెరికా) ప్రిక్వార్టర్స్లో ఓటిమిపాలైంది. అమెరికాకే చెందిన 23 ఏళ్ల ఎమ్మా నవారో చేతిలో 4-6, 3-6తో తేడాతో పరాజయాన్ని చవిచూసింది.

వింబుల్డన్ మహిళల సింగిల్స్ విభాగంలో ఆది నుంచే సంచనాలు నమోదవుతున్న విషయం తెలిసిందే. డిఫెండింగ్ చాంపియన్గా బరిలోకి దిగిన చెక్ రిపబ్లిక్ అమ్మాయి మర్కెట వొంద్రుసోవా తొలి రౌండ్లోనే ఇంటిముఖం పట్టింది. నిన్న ప్రపంచ నంబర్వన్, టాప్ సీడ్ స్వియాటెక్ (పోలాండ్) కూడా టోర్నీ నుంచి నిష్క్రమించింది. తాజాగా 20 ఏళ్ల కోకో గాఫ్ కూడా నాకౌటైంది.

74 నిమిషాలపాటు జరిగిన ప్రిక్వార్టర్ ఫైనల్లో కోకో గాఫ్ అనవసర తప్పిదాలతో వరుస సెట్లను కోల్పోయింది. మరోవైపు గొప్ప ప్రదర్శన చేసిన నవారో తొలిసారి ఓ గ్రాండ్స్లామ్ టోర్నీలో క్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించింది. కాగా, క్వాలిఫయర్ లులూ సన్ (న్యూజిలాండ్) కూడా క్వార్టర్స్కు అర్హత సాధించింది. బ్రిటన్ ప్లేయర్ రదుకాను లులూ 6-2, 5-7, 6-2తో ఓడించింది. 2010 తర్వాత ఓ క్వాలిఫయర్ వింబుల్డన్ గ్రాండ్స్లామ్లో క్వార్టర్స్ చేరడం ఇదే మొదటిసారి.మెన్స్ సింగిల్స్లో కూడా ఊహించని ఫలితం వచ్చింది. నాలుగో సీడ్ అలెగ్జాండర్ జ్వెరెవ్ (జర్మనీ) కూడా ఇంటిబాట పట్టాడు. ప్రిక్వార్టర్స్లో 13వ సీడ్ టేలర్ ఫ్రిట్జ్ చేతిలో 6-4, 7-6 (7-4), 4-6, 6-7 (3-7), 3-6తో ఓటమిపాలయ్యాడు. తొలి రెండు సెట్లలో గెలిచిన జ్వెరెవ్ చివరి మూడు సెట్లను కోల్పోయి టోర్నీ నుంచి నిష్క్రమించాడు. మరోవైపు ముసెటి (ఇటలీ), డిమెనార్ (ఆస్ట్రేలియా) కూడా క్వార్టర్స్ చేరారు.

## ధోనీ 15 ఏళ్ల క్రితం ఏం చెప్పాడో.. ఇప్పుడూ అదే సలహా ఇచ్చాడు




ఆటగాళ్ల మనస్తత్వాలు చదవడంలో మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ స్టైలే వేరు. అతడు 15 ఏళ్ల క్రితం ఇచ్చిన సలహా ఇప్పటికీ అమలు చేస్తున్నట్లు రవిచంద్రన్ అశ్విన్ చెప్పాడు. ధోనీ తనకు ఇటీవల అదే సలహా ఇచ్చాడని గుర్తు చేసుకొన్నాడు. ఓ స్పోర్ట్స్ ఛానెల్తో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశాడు. చెన్నై సూపర్కింగ్స్కు ఆడే తొలి ఏడాది ధోనీకి తాను ఎవరో కూడా తెలియకపోయి ఉండొచ్చని యాష్ పేర్కొన్నాడు.

నేను తొలిసారి సీఎస్కే జట్టులో ఉన్నప్పుడు ఏడాది పాటు ధోనీకి నా గురించి పెద్దగా తెలియదనుకొంటున్నాను. ఇప్పుడు దాదాపు 17 ఏళ్లుగా పరిచయం. అతడు 2008-09లో ఎలా జట్టును నడిపేవాడో.. 2024లో కూడా అంతే చేస్తున్నాడు. 2010 ఐపీఎల్ సీజన్లో కోల్కతాలోని ఈడెన్ గార్డెన్స్లో మ్యాచ్ సమయంలో షేన్ బాండ్ వేసిన బంతి ధోనీ చేతికి తాకింది. అతడు గాయంతో జట్టు బయటకు వెళ్లిపోయాడు. ఆ మ్యాచ్లో బాండ్ను నేను ఔటు చేశాను. సురేష్ రైనా జట్టుకు నాయకత్వం వహించాడు. నాకు పవర్ ప్లేలో బౌలింగ్ చేసే అవకాశం రాలేదు. ఎందుకంటే ముత్తయ్యా మురళీధరన్ కూడా జట్టులో ఉన్నాడు. నేను డెత్ ఓవర్లు వేసేవాడిని. ఈ క్రమంలో మూడు సార్లు జట్టును నిరాశ పర్చాను. ఆ తర్వాత ధోనీ వచ్చి తిరిగి నాయకత్వం చేపట్టాడు. నన్ను జట్టులోకి తీసుకొన్నాడు. కొత్త బంతితో పవర్ ప్లేలో బౌలింగ్ చేయించాడు. చెన్నైలో గిల్ క్రిస్ట్ను ఔట్ చేశాను. ఆ తర్వాత నుంచి నాచేత కొన్నేళ్లపాటు పవర్ప్లేలోనే బౌలింగ్ చేయించాడు. ఇక బ్యాటింగ్లో పవర్ప్లేలో దింపడం విశేషం. జాతీయ జట్టుకు ఆడినా అదే ఆర్డర్లో పంపేవాడు. అతడికి నాపై నమ్మకం ఉంది. ఏమైనా సలహా ఇవ్వాలనుకొన్నా చాలా సరళంగా చెప్పేవాడు.

నాకు ధోనీ ఎప్పుడూ ఒకే సలహా చెప్పేవాడు. కొత్త అంశాలను ప్రయత్నించడమే బలమన్నాడు. ఎప్పుడూ వైవిధ్యం కనబర్చు అని పేర్కొన్నాడు. కొన్నేళ్ల క్రితం సీఎస్కే, దిల్లీ మ్యాచ్ సందర్భంగా దుబాయ్లో ధోనీని కలిశాను. నేను బ్యాక్స్పిన్ డెవలప్ చేసుకొన్నట్లు ఎలా తెలుసు? అని అడిగాను. దానికి ధోనీ సమాధానమిస్తూ.. నువ్వు నేర్చుకొంటుంటావని తెలుసు. నీ బలం అదే. గుర్తుంచుకో.. వైవిధ్యం కనబర్చడం కొనసాగించు అని పేర్కొన్నాడు. అతడు ఎదుటి వారిలో ఆట ఒక్కటే చూడడు.. మానసిక బలాన్ని గమనిస్తాడు. తుషార్ దేశ్పాండే విషయంలో ఇలానే వ్యవహరించాడు. ఎవరు ఏ పాత్రకు సరిపోతారో గమనించి వారికి ఆ బాధ్యతలు అప్పగిస్తాడు అని అశ్విన్ పేర్కొన్నాడు.

# ఆకట్టుకునే సందేశాత్మక చిత్రం.. 'భారతీయుడు 2'



యూనివర్సల్ స్టార్ కమల్ హాసన్, సెన్సేషనల్ డైరెక్టర్ శంకర్ కాంబినేషన్‌లో అగ్ర నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ తో పాటు ప్రముఖ నిర్మాణ సంస్థ రెడ్ జెయింట్ బ్యానర్‌పై సుభాస్కరన్ నిర్మించిన భారీ బడ్జెట్ చిత్రం 'భారతీయుడు 2'. ప్రపంచ వ్యాప్తంగా తెలుగు, తమిళ, హిందీ భాషల్లో జులై 12న ఈ చిత్రం విడుదల కానుంది. ఈ మూవీ తెలుగు థియేట్రికల్ హక్కులను ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్మెంట్స్ ఎల్ఎల్‌పి, సీడెడ్ హక్కులను శ్రీలక్ష్మి మూవీస్ సంస్థలు దక్కించుకున్నాయి. ఇక ఈ మూవీ విశేషాలను పంచుకునేందుకు చిత్రయూనిట్ సోమవారం నాడు ప్రెస్ మీట్ నిర్వహించింది. ఈ మీడియా సమావేశంలో.. కమల్ హాసన్ మాట్లాడుతూ.. 'తెలుగు ప్రేక్షకులే నన్ను స్టార్‌ను చేశారు. తెలుగులోనే నాకు క్లాసిక్ హిట్స్ ఉన్నాయి. భారతీయుడు 2లో సేనాపతి చెప్పే డైలాగ్స్ అన్నీ కూడా సమాజంలోంచి వచ్చినట్టే ఉంటాయి. రెండు వేళ్లు మడత పెట్టడం అంటే.. ఒకటి ఓటు వేసేది.. రెండోది మన బాధ్యతది చెప్పేది. సాంగ్, ఫైట్స్ ఉన్నాయా? అని డిస్ట్రిబ్యూటర్లు అడుగుతుంటారు. అవన్నీ ఇందులో ఉంటాయి. కానీ డిఫరెంట్‌గా ఉంటాయి. నేను గురువు అని సిద్దార్థ్ ప్రతీ సారి చెబుతుంటాడు. అవే మాటలు నేను శివాజీ గణేశన్ గారికి చెబుతుండేవాడిని. సిద్దార్థ్, నేను ఒక ఏకలవ్య శిష్యులం. ఇంకా కమల్ హాసన్ లాంటి వారు రావాలి.. సిద్దార్థ్ లాంటి వారు వస్తూ ఉండాలి. ఇండస్ట్రీకి ఎంతో కొంత తిరిగి ఇవ్వాలి. భారతీయుడు 2 చిత్రాన్ని అందరూ వీక్షించండి. ఈ సినిమాలోని మెసెజ్ అందరికీ చేరాలి. అందుకోసం మీడియా మాకు సహకరించాలి. ఈ సినిమాను జనాల వరకు తీసుకెళ్లండి. జూలై 12న మా చిత్రాన్ని థియేటర్లో చూడండి' అని అన్నారు.

## "ఆదిపర్వం" సాంగ్ లాంచ్



మంచులక్ష్మి ప్రధాన పాత్రలో నటించిన సినిమా "ఆదిపర్వం". శివకంఠంనేని, ఆదిత్య ఓం, ఎస్తర్ నోరోనా, శ్రీజిత ఘోష్, వెంకట్ కిరణ్, సత్యప్రకాష్, సుహాసిని ఇతర ప్రధాన పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రాన్ని రావుల వెంకటేశ్వర రావు సమర్పణలో అన్వికా ఆర్ట్స్, ఏఐ ఎంటర్టైన్మెంట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. తెలుగుతో పాటు కన్నడ, హిందీ, తమిళ, మలయాళంలో పీరియాడిక్ డ్రామాగా "ఆదిపర్వం" సినిమాను రూపొందిస్తున్నారు దర్శకుడు సంజీవ్ మేగోటి. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న "ఆదిపర్వం" సినిమా త్వరలో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతోంది. ఈ సినిమా సాంగ్ లాంఛ్ కార్యక్రమాన్ని హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నటి మంచు లక్ష్మి మాట్లాడుతూ - "ఆదిపర్వం" లాంటి భారీ చిత్రాన్ని ఇంత త్వరగా సీజీ వర్క్ తో సహా కంప్లీట్ చేస్తారని నేను అనుకోలేదు. ఈ సినిమాకు ఒక భగీరథ ప్రయత్నం చేశారు మా దర్శకుడు సంజీవ్ గారు. ఆయన థ్యాంక్స్ చెబుతున్నా. టీమ్ అంతా ప్యాషన్‌తో కష్టపడి పనిచేశారు. నేను లాస్ట్ ఇయర్ మొత్తం గాలిలోనే రోప్స్ పై స్టంట్స్ చేస్తూ ఉన్నాను. అంత యాక్షన్ చేయించారు ఈ సినిమాకు. మూడు లొకేషన్స్‌లో వర్క్ చేశాను. "ఆదిప ర్వం" టీమ్ అందరికీ థ్యాంక్స్. ఇలాంటి సోషియో ఫాంటసీ కథల్ని ప్రేక్షకులకు చూపిస్తున్నాం అంటే అది మన నేల గొప్పదనం. ఈ శక్తవంతమైన గడ్డ మీద ఉన్నాం కాబట్టే ఇలాంటి నేపథ్యాలతో సిని మాలు చేయగలుగుతున్నాం. ఔట్ ఆఫ్ ది వరల్డ్ క్యారెక్టర్స్ కథలు అంటే నా దగ్గరకే వస్తున్నారు. రీసెంట్‌గా యక్షిణి వెబ్ సిరీస్ చేశాను. మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇప్పుడు "ఆదిపర్వం" చేశాను అన్నారు.

## డల్లాస్‌లో వీ ఎన్ ఆదిత్య రూపకల్పనలో ఆడిషన్స్



వీ ఎన్ ఆదిత్య.. తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేని దర్శకుడు. మనసంతా నువ్వే, శ్రీరామ్, నేనున్నాను వంటి సూపర్ హిట్ చిత్రాలతో తన ప్రత్యేకతను చాటుకున్నారు. ఆయన డైరెక్షన్‌లో సినిమా వస్తుందంటే.. మంచి ఫీల్ గుడ్ లవ్ స్టోరీ, లేదంటే కమర్షియల్ హంగులతో ఉన్న సందేశాత్మక చిత్రం అని ప్రేక్షకులు భావిస్తూ ఉంటారు. కుటుంబంతో కలిసి చూసే విధంగా సినిమాలు తెరకెక్కించే దర్శకుడిగా వీఎన్ ఆదిత్య గుర్తింపు తెచ్చుకున్నారు. ఎన్నో విజయవంతమైన సినిమాలను డైరెక్ట్ చేస్తూ వచ్చిన వీఎన్ ఆదిత్య.. గత కొంత కాలంగా వరుస ప్రాజెక్ట్స్‌తో బిజీగా ఉన్నారు. ఆయన డైరెక్ట్ చేసిన చిత్రాలు కొన్ని విడుదలకు సిద్ధంగా ఉన్నాయి. ఈ క్రమంలోనే వీఎన్ ఆదిత్య సినిమాలకు సంబంధించి మరో కొత్త అప్‌డేట్ వచ్చేసింది. త్వరలోనే వీఎన్ ఆదిత్య దర్శకత్వంలో మరో కొత్త సినిమా రాబోతుంది. ఓఎంజీ ప్రొడక్షన్ హౌస్ అనే కొత్త నిర్మాణ సంస్థలో.. డాక్టర్ మీనాక్షి అనిపిండి నిర్మాతగా.. వీఎన్ ఆదిత్య డైరెక్షన్‌లో కొత్త సినిమా రాబోతున్నట్లు..చిత్ర బృందం ప్రకటించారు. ఈ మేరకు జూలై 7, ఆదివారం నాడు..అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రంలోని డల్లాస్ నగరంలో లో లాకింట బంకెట్ హాల్‌లో నిర్మహించిన మీడియా సమావేశంలో కొత్త సినిమాపై ప్రకటన చేశారు. వీఎన్ ఆదిత్య దర్శకత్వంలో వచ్చే ఈ కొత్త మూవీ నిర్మాణం డల్లాస్‌లో జరగనుందని.. త్వరలోనే ఈ మూవీ సెట్స్ మీదకు వెళ్తుందని మేకర్స్ తెలిపారు.

## పేక మేడలు ట్రైలర్ లాంచ్

పేక మేడలు సినిమాతో తొలిసారిగా తెలుగులో హీరోగా పరిచయమవుతున్న వినోద్ కిషన్. గతంలో 'నా పేరు శివ', 'అంధగారం', 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' సినిమాల్లో నటించారు. అనూష కృష్ణ హీరోయిన్ గా నటిస్తున్నారు. ఎవరికి చెప్పొద్దు సినిమాతో క్రేజీ యాంట్స్ ప్రొడక్షన్స్ సంస్థను స్థాపించి విజయాన్ని అందుకొని ఇప్పుడు పేక మేడలు సినిమాతో ప్రేక్షకులు ముందుకు వస్తున్నారు.



గతంలో ఈ సినిమాకు సంబంధించిన టీజర్, ఫస్ట్ సాంగ్, సెకండ్ సాంగ్ కు అనూహ్య స్పందన లభించింది. రీసెంట్ గా హీరో వినోద్ కిషన్ చేసిన వినూత్న ప్రమోషనల్ వీడియో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈరోజు ఈ సినిమాకి సంబంధించిన ట్రైలర్ లాంచ్ ఈవెంట్ ఘనంగా జరిగింది. వినూత్న రీతిలో ప్రమోషన్స్ చేస్తూ సినిమా పైన అంచనాలను పెంచేస్తున్నారు. ఈ నెల 19న పేక మెడలు సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ సందర్భంగా డైరెక్టర్ నీలగిరి మామిళ్ల మాట్లాడుతూ : మీడియా ప్రముఖుల ద్వారా ఈ సినిమా ట్రైలర్ లాంచ్ అవడం చాలా ఆనందంగా ఉంది. ప్రతి ఒక్కరి జీవితంలో జరిగే సంఘటనలకి దగ్గరగా ఈ సినిమాను చూపిస్తున్నాం. ఫ్యామిలీలో ఉండే ఎమోషన్స్ తో పాటు ఎంటర్టైన్మెంట్ ని కూడా ప్రేక్షకులు ఎంజాయ్ చేస్తారు. ఈ నెల 19న ఈ సినిమా రిలీజ్ చేస్తున్నాం. మీడియా మరియు ప్రేక్షకుల సపోర్ట్ మా సినిమా పై ఉండాలని సినిమా మంచి సక్సెస్ అవ్వాలని కోరుకుంటున్నాను అన్నారు.

## 'కళింగ' ఫస్ట్ లుక్

ప్రస్తుతం ఆడియెన్స్ టేస్ట్ మారిపోయింది. రొటీన్ మాస్ మసాలా కమర్షియల్స్ కంటే కంటెంట్, కాన్సెప్ట్ సినిమాలను చూసేందుకు ఎక్కువగా ఇష్టపడుతున్నారు. ఈ క్రమంలో సూపర్ హిట్ 'కిరోసిన్' ఫేమ్ ధృవ వాయు మరో కొత్త కాన్సెప్ట్ బేస్డ్ సినిమాతో రాబోతున్నారు. ధృవ వాయు ఈ 'కళింగ' చిత్రంలో ప్రధాన పాత్రలో నటించడమే కాకుండా దర్శకత్వం వహిస్తున్నారు. బిగ్ హిట్ ప్రొడక్షన్స్ బ్యానర్ మీద దీప్తి కొండవీటి, పృథ్వీ యాదవ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన టైటిల్, ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. లెజెండరీ రైటర్ వి విజయేంద్ర ప్రసాద్ ఈ సినిమా టైటిల్ మరియు ఫస్ట్ లుక్‌ని విడుదల చేసి టీంకు ఆల్ ది బెస్ట్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ పాల్గొన్నారు.



## "తంగలాన్" ట్రైలర్

చియాన్ విక్రమ్ నటిస్తున్న పీరియాడిక్ యాక్షన్ మూవీ "తంగలాన్". ఈ చిత్రాన్ని దర్శకుడు పా రంజిత్ రూపొందిస్తున్నారు. స్టూడియో గ్రీన్ ఫిలింస్ బ్యానర్ పై ప్రముఖ నిర్మాత కేఈ జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. "తంగలాన్" సినిమాలో పార్వతీ తిరువోతు,



మాళవిక మోహనన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ నేపథ్యంలో యదార్థ ఘటనల ఆధారంగా ఈ సినిమా రూపొందింది. "తంగలాన్" సినిమా త్వరలోనే వరల్డ్ వైడ్ గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. "తంగలాన్" సినిమా ట్రైలర్ రిలీజ్ అనౌన్స్ మెంట్ చేశారు. ఈ నెల 10వ తేదీన "తంగలాన్" ట్రైలర్ రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ సినిమా నుంచి ఇప్పటికే రిలీజ్ చేసిన టీజర్‌కు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. "తంగలాన్" సినిమా కోసం విక్రమ్ మారిపోయిన తీరు ప్రతి ఒక్కరినీ ఆశ్చర్యపరిచింది. "తంగలాన్" ట్రైలర్ పై కూడా మంచి ఎక్స్ పెక్టేషన్స్ ఏర్పడుతున్నాయి.

## జూలై 26న 'కేస్ నం. 15'

అజయ్, రవిప్రకాశ్, హర్షిణి, మాండవియా సెజల్, చమ్మక్ చంద్ర, చిత్రం శ్రీను ముఖ్య తారలుగా రూపొందిన చిత్రం 'కేస్ నం. 15'. బీజీ వెంచర్స్ పతాకంపై స్వీయదర్శకత్వంలో తడకల వంకర్ రాజేశ్ రూపొందించిన ఈ చిత్రం ఈ నెల 26న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సందర్భంగా తడకల వంకర్ రాజేశ్ మాట్లాడుతూ " సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్‌గా రూపొందించిన చిత్రం ఇది. బలమైన కథాశంతో తెరకెక్కించిన ఈ చిత్రంలోని సన్నివేశాలు ప్రేక్షకులను ఉత్కంఠకు గురి చేస్తాయి. అజయ్‌కి మంచి పేరు వస్తుంది. రవిక్రాశ్ ఓ డిఫరెంట్ పోలీసాఫీసర్ పాత్ర చేశారు. ఈ చిత్రానికి జాన్ మంచి సంగీతం ఇచ్చారు. సినిమాలో ఉన్న ఒకే



ఒక్క పాటకు మంచి స్పందన లభించింది. ఆనం వెంకట్‌గారు అద్భుతమైన సినిమాటోగ్రఫీ ఇచ్చారు. ఎక్కడా రాజీపడకుండా నిర్మించిన ఈ చిత్రం ప్రేక్షకులకు మంచి అనుభూతిని ఇచ్చే విధంగా ఉంటుంది. నా అభివృద్ధికి అండగా నిలబడిన సి. కల్యాణ్‌గారికి ధన్యవాదాలు" అన్నారు.

## "డార్లింగ్" ట్రైలర్‌తో ఇంప్రెస్ చేస్తున్న నభా

గ్లామర్‌తో పాటు పర్ ఫార్మెన్స్‌తో మెప్పించగల హీరోయిన్ నభా నటేష్. ఆమె తన మొదటి సినిమా నుంచే అన్ని వర్గాల ఆడియెన్స్‌ను ఆకట్టుకుంటోంది. ఇండస్ట్రీలోనూ నభా అట్రాక్టివ్ లుక్స్ తో పాటు మంచి పర్ ఫార్మర్ అనే పేరు తెచ్చుకుంది. ఆమె లేటేస్ట్ మూవీ డార్లింగ్ ట్రైలర్ రీసెంట్‌గా రిలీజైంది. ఈ ట్రైలర్‌లో స్ప్లిట్ పర్సనాలిటీ డిజార్డర్ ఉన్న అమ్మాయిగా నభా నటేష్ చూపిన నటన అందరి ప్రశంసలు అందుకుంటోంది. ట్రైలర్ రిలీజ్ ఈవెంట్‌లో గెస్ట్‌గా వచ్చిన హీరో విశ్వక్ సేన్, డైరెక్టర్ అశ్విన్ రామ్ డార్లింగ్ సినిమా పట్ల నభా చూపించిన డెడికేషన్ ను అప్రిషియేట్ చేశారు. రెండేళ్ల కిందట యాక్సిడెంట్‌కు గురైన నభా ఆ ప్రమాదం నుంచి తేరుకుని మళ్లీ స్క్రీన్ మీద అంతే ఎనర్జిటిక్‌గా కనిపించడం అరుదైన విషయంగా చెప్పుకోవచ్చు. నభా నటేష్ మాట్లాడుతూ - ప్రమాదం జరిగిన తర్వాత ఎలాంటి మూవీ చేయాలని ఆలోచిస్తున్న టైమ్‌లో డార్లింగ్ ఆఫర్ నా దగ్గరకు వచ్చింది. ఇలాంటి పాత్రలో నటించాలనేది నా డ్రీమ్. అని చెప్పింది. ప్రియదర్శితో కలిసి నభా నటేష్ లీడ్ రోల్‌లో నటించిన డార్లింగ్ చిత్రానికి అశ్విన్ రామ్ దర్శకత్వం వహించారు. రొమాంటిక్ కామెడీగా ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై కె నిరంజన్ రెడ్డి, శ్రీమతి చైతన్య నిర్మించారు. డార్లింగ్ సినిమా ఈ నెల 19న విడుదల కానుంది.



## 'బృంద' క్రైమ్ థ్రిల్లర్ సీరీస్ టీజర్

అంతా ముగిసిపోయిందనుకున్న సమయంలో, వెలుగు రేఖలా కనిపించింది ఆమె ఉనికి. అదెలా సాధ్యమైందో తెలుసుకోవాలంటే, చెడు మీద మంచి సాధిం చిన విజయాన్ని ఆస్వాదించాలంటే మీరు సిద్ధం కావా ల్సిందే. సోనీ లివ్‌లో ఆగస్టు 2న బృంద వెబ్‌సీరీస్ విడుదల కానుంది. తెలుగు, తమిళ్, కన్నడ, మలయాళం, మరాఠీ, బెంగాలీ, హిందీలో ఈ సీరీస్ విడుదల కానుంది. సీరీస్ రచయిత, దర్శకుడు సూర్య మనోజ్ వంగాల మాట్లాడుతూ 'సోనీ లివ్' ద్వారా ప్యాన్ ఇండియా ఆడియన్స్‌ని బృంద సీరీ స్‌తో పలకరించడా నికి నాకు థ్రిల్‌గా ఉంది. బృంద ఆద్యంతం సస్పెన్స్‌తో సాగుతుంది. అనూహ్య మైన మలుపులు ఉత్కంఠ రేకెత్తిస్తాయి. బృంద సీరీస్ చూస్తున్నంత సేపు ఆసక్తిగా, ఉత్కంఠ రేకెత్తించేలా ఉండటమే కాదు, తాము అప్పటిదాకా నమ్ముతున్న నమ్మకాల మీద కూడా ఫోకస్ పెరుగుతుంది. అత్యద్భుతమైన, శక్తిమంత మైన, ఫీమేల్ లీడ్ నెరేటివ్ స్టోరీతో తెరకెక్కింది బృంద. ఈ సీరీస్‌ని డైరక్ట్ చేయడం ఆనందదాయ కం. కథానుగుణంగా బృంద పాత్రలో అత్యద్భుత మైన లేయర్స్‌ని జనాలు విట్ నెస్ చేస్తారు. త్రిషగా రితో పనిచేయడం చాలా ఆనందంగా అనిపించింది. ఇప్పటి దాకా ఈ జోనర్‌లో వచ్చిన సినిమాలకు సరికొత్త నిర్వచనం చెప్పేలా ఉంటుంది" అని అన్నారు. సూర్య మనోజ్ వంగాలా గ్రిప్పింగ్‌గా రాసి, అద్భుతంగా డైరక్ట్ చేసిన సీరీస్ బృంద. టాలెంటెడ్ సౌత్ క్వీన్ త్రిష కృష్ణన్ ఈ సీరీస్‌తోనే ఓటీటీ ఎంట్రీ ఇస్తున్నారు.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044